శ్రీ దుర్గా కళామందిరము

బెజవాడ.

14-7-40 ఆదివారం మొ॥

ఆర్. కే. ఓ. రేడియో ఫిల్ము

విక్టోరియా రాణి

VICTORIA the GREAT

మన్టర్. ఆంటను వాల్బ్రూకు,

మిస్ అన్నా నీగిల్ నటించిరి.

EDUCATIONAL

సెకండరీ ట్రైనింగు సెక్షన్

పెండరీ ట్రైనింగు సెక్షనులో (in the Noble High School చేరదలచినవారు వెంటనే దరఖాస్తులు పంపుకొనవలయును.

హెడ్ మాష్టరు, సెకండరీ ట్రైనింగు సెక్షను, నోబిల్ హైస్కూల్, మచిలీపట్టణము

కావలెను

హైయ్యర్ ఎలిమెంటరీ ట్రైనింగు పొందిన మాస్టర్లు, మిస్ట్రెసులద్దనుండి 1940-41 సం॥లో రానున్న సంక్రాంతి ఖాళీలకు (3 ఆడపిల్లల బడులలోను, 9 మెగపిల్లలబడులలోను, దరఖాస్తులు కోరబడుచున్నవి దరఖాస్తుల పంపదలచుకొనువారు తమతమ దరఖాస్తులను 1940 సం॥ జూలై 31.వ తేదీ లోగా పంపవలెను. దరఖాస్తు ఫీజు క్రింద ప్రతి దరఖాస్తుదారును మునిసిపల్ ఆఫీసులో వాలుగు అణాలు చెల్లించవలెను.

మునిసిపల్ ఆఫీసు, పెద్దాపురము. 8-7-1940 } కె. సుబ్బరావు, కమిషనరు, పెద్దాపురం మునిసిపాలిటి

శక్తి క్రమేణ క్షీణించుట

మలేరియా జ్వరపీడితులు నిర్బలులగుటచే ఏ ఆహారమును తినజాలరు

జ్వరము మిమ్ముల నెందుకు నిశ్శక్తులుగా చేయును? జ్వరపు విషమూర్కములోకలిసి, నరస్నాయువులలో ప్రవేశించి మీ పక్షవాయువులను బలహీనముగా చేయునని డాక్టర్లు చెప్పుదురు.

దీనివలన ఈ బాధను తప్పించుకొనజాలదు. జీర్ణశక్తి క్షీణించుటనేత కడుపునకు శ్రమ. మలేరియా జ్వరపీడితులు నిశ్శక్తులగుటచే, ఏ ఆహారమును తినజాలరు.

ఆలసిన దేహమునకు ఆహారము అవసరము. హర్షిస్ట్ కలుగుచున్న ఆహారము. ఇది జీర్ణశక్తికి ఏలాటి హానికలుగజేయక, సులభముగా జీర్ణమై, అలసిన నరస్నాయువులకు పటుత్వమునిచ్చి, రోగమును పూర్తిగా నిర్మూలించును.

477-C

1940-వ సంవత్సరపు ట్రేడ్ మార్కుల ఆక్టు

1940-వ సంవత్సరపు ట్రేడు మార్కుల ఆక్టు అవలు లోనికి వచ్చుటవల్ల ట్రేడు మార్కులు గలవా రందరును తమ ట్రేడు మార్కులను ప్రభుత్వమువారికడ డిపాజిట్టు చేయవలసియున్నది. స్థిపన లో ఏ చట్టమునుక్రింద రిజిష్టరు చేయించిన మార్కులైనప్పటికిని అవన్నియు చెల్లనేరవు. తిరిగి క్రొత్త ఆక్టు ప్రకారము రిజిష్టరు చేయించవలెను. త్వరగా రిజిష్టరు చేయించినచో ముందుగా పొందు (Priority) హక్కు ఉండును. మీ మార్కులను మరి యొకరు రిజిష్టరు చేయించుకుండేందుకు అవకాశము యివ్వకుండుటకు వెంటనే వివరములకు వ్రాయండి:

ది గ్లోబ్ ట్రేడింగ్ కంపెనీ,

పేటెంటు అండ్ ట్రేడ్ మార్కుల ఏజంట్లు,

బెజవాడ.

AWAY THOSE Germs.

నిరంతరము

వాడవలసినది

కేరళ

COAL TAR SOAP

CARBOLIC

KERALA SOAP INSTITUTE, CALICUT.

కేరళ కోల్‌టార్ సోప్

వ్యాధి క్రిములను సంహరించును

REGISTERED No. 1118

దినపత్రిక అణా

ఆంధ్రపత్రిక

Founder K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor AMBHU PRASAD

Vol. 27 } మద్రాసు 15-7-40 సోమవారము MADRAS, MONDAY JULY 15, 1940 { No. 100

అమృతాంజనము వారి

తామరతైలము

తామర, లీట, ఏనుగుగజ్జ, శోష, పాడలు మొదలగు వానిని రెండే పూతలతో నిర్మూలము చేసి చర్మమును శుభ్రపరచును.

ఫ్రీ డబ్బా

దంత చూర్ణము

పండ్ల పోటును బాగొట్టి నోటి దుర్గంధమును పారదోలి పండ్లను తోముటకు బాగుగా నుండును.

డబ్బి 1 కి 0-2-0.

రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా

సెంట్రల్ ఆఫీసు

కలకత్తా, జులై 9 వ తేది 1940

ప్రకటన

పై బ్యాంకుయొక్క ఆరవ వార్షిక సాధారణ సమావేశం 1940 సం॥ ఆగస్టు 5 వ తేది సోమవారం సాయంత్రం 3 గం॥ (స్టాండర్డు టైము)లకు బొంబాయి మింటోరోడ్డులోని రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియాలో జరుగునని ఇందుమూలముగా ప్రకటించడమైనది. ఈ దినవ్యవహారము నిర్వర్తింపబడును.

(ఎ) 1940 సం॥ జూన్ 30 వ తేదీన ఉన్న బ్యాంక్ బ్యాలెన్సు షీటును, ఆ అర్థసంవత్సరమునకు బ్యాంకుయొక్క లాభనష్టముల అకౌంటును, ఆడిటరు నివేదిక యును చదివి, సమాలోచింపబడును.

(బి) ఆడిటర్లను ఎన్నుకొని, వారిచేర్పు ప్రతిఫలము నిర్ణయింపబడును.

ఈ సందర్భంలో, ఎకౌంట్సు రెగ్యులేషన్ 2) A (1) నసరించి ఆ సమావేశంలో దినవ కనుపరచిన తీర్మానము ప్రవేశపెట్టబడునని నోటీసు అందినట్లుకూడా ప్రకటింపబడుచున్నది.

"1940-41 సం॥నకు కలకత్తా, మిషన్ రో ఎక్స్‌టెన్షన్, విండ్సర్ హౌస్‌లోని మెస్సర్స్ సుప్తడి ఘోష్, చార్టర్డ్ అకౌంటెంట్సు అండ్ రిజిస్టర్డు అకౌంటెంట్సును బ్యాంక్ ఆడిటరుగా నియమింపవలెను."

జె. బి. టేలర్,

గవర్నరు.

సర్వోత్కృష్టమైన పవిత్రమైన శాస్త్రములలోని రోగుల పాలిటి వరప్రసాదము — లాభము

చమత్కారి నవగ్రహ యంత్రము

దేవతల ఆశీర్వాదము

గొప్ప జ్యోతిష్కులు, సుప్రసిద్ధ పండితులు, పూర్వకాలపు ఋషులు 88,000 మందికి పైగా నవగ్రహ యంత్రమును కొనియాడియుండిరి. వివిధ కార్యములు సఫలమగుటకు ఇది ఉపయోగపడినవనుటకు పురాణములు, శాస్త్రములందు నిదర్శనములు గలవు. వెంటనే అద్భుతమైన ఫలితము కలుగుననుటకు వేలకొలది యోగ్యతాపత్రములు గలవు. ఈ బహుమతి శాస్త్రములకు చెందినది. అందుచే నమ్మక పోవుటకు అవకాశములేదు. శాస్త్రములందు నమ్మకము లేనివారు జీవితమున సుఖపడజాలరని కృష్ణ భగవానుడు భగవద్గీతలో చెప్పియుండిరి. (భగవద్గీతలో 16-23 చూడుడు) తపస్సు, ఆధ్యాత్మిక శక్తి దివ్యదృష్టి సాధన, ఈశ్వరోపాసన మున్నగు వాటికి భారతదేశము ప్రఖ్యాతి వహించినది. నవగ్రహ యంత్రము వీటిలో కెల్ల సర్వోత్కృష్టమైనది.



నవగ్రహ యంత్రమును శాస్త్రోక్తముగా, మత నియమములననుసరించి తగినజపతపములు చేసి తయారు చేయుదురు. దీనికి దుర్దశను తొలగించు అద్భుత శక్తి ఉండును.

వ్యాపారమున లాటరీలో లాభము, దావాలో, పరీక్షలో జయము, ఆరోగ్యము, సౌభాగ్యము మున్నగునవి ఈ నవగ్రహ యంత్రము ద్వారా లభించును.

ప్రణయములందు వశీకరణము, దుష్టగ్రహములను, శత్రువులనురూపుమాపుట, గొప్ప ఇంటిగౌరవము, పేరుప్రతిష్ఠలు సంపాదించుట భార్య అనుకూలముగా నుండుట మొదలగు ఫలితములు కల్గును.

ఖరీదు: 1) స్త్రీలకు అనుకూలించు రెండు ఎర్ర పగడములు లేక (2) మగవారికి అనుకూలించు నీలమణులతో సహా నవగ్రహ యంత్రము ఒక్కొక్కటి రు 2/-లు. 3 నవగ్రహ యంత్రములు రూ 5-8-0 పెండి నవగ్రహ యంత్రము రూ 3/- బంగారు నవగ్రహ యంత్రము రూ 9-9-3 లు. 4 కోర్కెలు సఫలమగుటకు స్పెషల్ యంత్రము నెం॥ 2 కోరుడు. దీని ఖరీదు రూ 5-11-3 లు 5 కోర్కెలకు పైగా సఫలమగుటకు స్పెషల్ యంత్రము నెం. 1 కోరుడు దీని ఖరీదు రూ 9-11-3 పోస్టేజి 8 అణాలు అదనము.

రిధి సిద్ధి కవచ

ధనాపేక్ష గలవారు "రిధి సిద్ధి కవచము" తెప్పించుకొనవలెను. ఇంటిలోను, రొక్కము పెట్టెలోను లేక ఆఫీసులోను దీని నుంచుకొనిన కావలసినంత ధనము లభించును. దీని ద్వారా ఆర్థిక స్థితి 6 రెట్లు అధికమగును. ఫలితము లేదని ఋజువుచేసిన డబ్బు వాపసు చేయబడును. వ్రాతమూలమున గ్యారంటీ కోరువారు ఆర్డరుతో పాటు అణా స్టాంపు పంపవలెను ఖరీదు రూ 2/-, పెంపిది రూ 3/-, బంగారపుది రూ 9-9-3 పోస్టేజి 8 అణాలు.

రూ. 500 రొక్కము బహుమతి.

శాస్త్రములను ఆధారము చేసుకొని ఈ యంత్రము పనికిమాలినదనియు, నిష్ప్రయోజనమనియు ఋజువుచేసిన ఖరీదు వాపసు చేయబడును. అణాబిళ్ల పంపిన యంత్రముతో పాటు వ్రాతమూలమున గ్యారంటీ గూడ పంపబడును

PT. B.R. BHAVISHAVAKTA, (A. P.) BOMBAY 4.

వృద్ధాప్యంలో తనకు గాని లేక తన అనంతరం తనమీద ఆధారపడియున్న వారికిగాని డబ్బు చిక్కు లేకుండా తగినంత మొత్తమును చిన్నచిన్న వాయిదాలు కట్టి సమకూర్చుకునే విధానం జీవిత భీమా ఒక్కటే.

అందుచేతనే ప్రతి సంవత్సరము వేనవేలు వివేచనపరులు ముసలితనములో తమయొక్కయు లేక, తమ అనంతరము తమపై ఆధారపడినవారియొక్కయు పోషణకొరకై తమ జీవితములను

"ఓరియంటల్"

లో భీమా చేయుచున్నారు. ఓరియంటల్ మిక్కిలి దృఢమైన అత్యంత ప్రజాభిమానం పొందినట్టి భారతీయ జీవిత భీమా కంపెనీ.

ఆలసించకండి

నేడే ఒక "ఓరియంటల్" పాలిసీని తీయండి

ఓరియంటల్

గవర్నమెంటు సెక్యూరిటి లైఫ్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్.

స్థాపితము. 1874. హెడ్ ఆఫీసు:—బొంబాయి.

వివరములకు ఈ దినవ విలాసములకు వ్రాయుడు :—

బ్రాంచి సెక్రటరీ, ఓరియంటల్ లైఫ్ ఆఫీసు, గోడెవారివీధి, విశాఖపట్టణము.

బ్రాంచి సెక్రటరీ, ఓరియంటల్ లైఫ్ ఆఫీసు, ఆర్మీనియన్ వీధి, మద్రాసు.

ఇండియా రక్షణకు

నిల్వ చేయండి

డిఫెన్సు లోన్సు కొనండి



ఆంధ్ర దినపత్రిక చందా

6 నెలలకు ... రు. 12-0-0

12 నెలలకు ... రు. 24-0-0

ఆంధ్ర వారపత్రిక

సం॥ చందా రూ. 4-0-0

సంవత్సరమునకు తక్కువచందాకు పంపబడదు

ఆంధ్రపత్రికా కార్యాలయము, నెం. 7, తంబుచెట్టివీధి, మద్రాసు

మద్రాసు కార్పొరేషను

1919 సం॥ మద్రాసు సిటీ మునిసిపల్ ఆక్టులోని సెక్షన్ 281 (1) (బి) ప్రకారం నోటీసు

ఈ క్రింద నుదహరించిన వీధులలో సినిమా ఫోటోగ్రాఫ్ కొరకుగాని నిర్దేశింపబడిన భవనములకు స్టాండింగ్ కమిటీవారి ప్రత్యేక అనుమతి బడసినవే తప్ప అట్లు వినియోగింపబడనీయకుండుటకు తాము ఉద్దేశించుచున్నట్లు మద్రాసు కార్పొరేషన్ కౌన్సిలువారు ఇందుమూలముగా ప్రకటించుచున్నారు.

అట్టి ప్రకటన పైన అభ్యంతరము లున్నచో యీ ప్రకటన జరిగిన మూడు నెలలవరకు అని అందుకొనబడును. ఆపైన ఎట్టి అభ్యంతరములను అందుకొనబడవు.

వీధుల పట్టీ

1. బ్రాడ్వే సాంతముగా
2. వైనాబజార్ రోడ్డు సాంతముగా.
3. హార్డు బీచిరోడ్డు - సాంతముగా
4. మెకీనారోడ్డు.
5. తిరువత్తుయదారు హైరోడ్డు (ధర్మరాజ కోవెల వీధి చౌరస్తాదగ్గరనుండి టోలుగేటు వరకు మినహా.)
6. ఎస్ప్లనేడు.
7. ట్రిప్లికేను హైరోడ్డు,
8. బార్బర్స్ బ్రిడ్జిరోడ్డు.
9. పైక్రాఫ్ట్స్ రోడ్డు.
10. జెనరల్ పాటర్స్ రోడ్డు.
11. కచ్చేరీరోడ్డు.
12. ఐస్‌హౌస్ రోడ్డు.
13. పీబర్స్ రోడ్డు.
14. నుంగంబాకం హైరోడ్డు.
15. ఎగ్మూరు హైరోడ్డు.
16. పాంథియన్ రోడ్డు.
17. హారిస్ రోడ్డు.
18. జెరిమయ్యరోడ్డు.
19. తాతా ముత్యిప్పన్ వీధి.
20. పెంటో క్లేవియర్ వీధి.
21. మింటువీధి.
22. గోవిందప్పనాయకవీధి.
23. తంబుచెట్టివీధి.
24. లింగిచెట్టివీధి.
25. మూర్ వీధి.
26. అంగప్పనాయక్ వీధి.
27. సెకండ్ లైన్ బీచి.
28. గాంధి-ఇర్విన్ రోడ్డు.
29. పోలీస్ కమిషనర్ ఆఫీసు రోడ్డు.
30. లాంగ్స్ గార్డెన్ రోడ్డు.
31. మాబ్రీస్ రోడ్డు.
32. ఎల్డామ్స్ రోడ్డు.
33. పరుసువాకం హైరోడ్డు
34. కందప్పముదలి హైరోడ్డు.
35. గంగాధరీశ్వర కోవెలవీధి.
36. శాస్త్రీరోడ్డు హైరోడ్డు.
37. మనేశార్ ఫ్లయింగ్ రోడ్డు
38. గొల్లవారి అగ్రహారం వీధి.
39. రాయపురం ఛర్చికి వాల్టువైపలమట్టు వాలు మాడా ఛర్చి రోడ్డు.
40. మైలాపూరు, ట్రిప్లికేనులలోని, రోడ్డు చౌకులలోని వాల్టువైపుల వీధులు.
41. సూర్యనారాయణచెట్టివీధి. (కప్పం వీధి నుండి ఆపీధి ఉత్తరపు చివరవరకు).
42. అయ్యాముదలివీధి.
43. స్వామినాయక్ వీధి.
44. అష్టదిగ్బంధరోడ్డు.
45. అవధానం పాపయ్యర్ రోడ్డు.
46. ఇబ్రహీంతీ సాహెబు రోడ్డు.
47. నారాయణప్ప నాయకన్ వీధి.
48. జాఫర్ సెరాంగ్ వీధి.
49. ఆండర్సన్ వీధి.
50. అమ్ఫర్సన్ వీధి.
51. ఎంబాలు చెట్టివీధి.
52. మూకర్ నల్లముత్తువీధి.
53. ఆచారప్పన్ వీధి.
54. పోర్టుగేటు ఛర్చి వీధి.
55. పారిస్ వెంకటాచలయ్యర్ వీధి.
56. లాయడ్సు రోడ్డు.
57. ఎడ్వర్డు ఇలియట్సు రోడ్డు.
58. రాయపేట హైరోడ్డు.
59. రాయపేట బజారు రోడ్డు.
60. బ్రాడీస్ రోడ్డు.
61. లజ్ చర్చి రోడ్డు.
62. అరుణాచల నాయక వీధి.
63. మార్షల్స్ రోడ్డు.
64. సింగన్న చెట్టి వీధి.
65. స్ట్రాహన్స్ రోడ్డు.
66. ఫరియూన్ తోప్ రోడ్డు.
67. సిమెంటోప్ రోడ్డు.
68. అంగాలమ్మన్ కోవెల వీధి.
69. మున్నార్ స్వామి వీధి.

రిప్పన్ బిల్డింగ్సు, మద్రాసు. 10-7-1940. } ఓ. పుల్లారెడ్డి, కమిషనర్

విజయసారము

స్త్రీల పాన్సరియా వ్యాధిని, తెల్లబట్టనడము, స్త్రీలకు సంబంధవ్యాధులను తప్పక నాశనమొనర్చుటకు మంచిబలమునుకలుగజేయును

శిక్షణ ఆయుర్వేదఫార్మసీ, లూరు

"ఈ స్వదేశీసబ్బును వాడుటలో నాకు చాలా ఆనందకరము"

మద్రాసు రాజధాని, పశ్చిమగోదావరిజిల్లా వాస్తవ్యులగు శ్రీమతి అత్యాగి సత్యవతీ దేవిగారు ఇట్లు వ్రాయుచున్నారు.

శ్రద్ధ వహించండి

"తాతావారి 501 'స్పెషల్' సబ్బును వాడుచుండుటవలన నా ఇంటిలో దోమలు, బొక్కాలు, చిరలు, బిడ్డల దుస్తులు క్రొత్తనిగానే కానబడుచున్నవి. ఈ సబ్బు చాలా నిర్మలమైనది. అందువల్లనే అతి సున్నితమైన వస్త్రముల కుపయోగించినను ఏమాత్రము హాని కరము గాదు. చాలాకాలము చొక్కగా నుపయోగింపవచ్చును. నా అనుభవమును బట్టి 501 'స్పెషల్'తో చాలా ఉత్తమమైన వస్త్రములను ఇంటియందే ఉతుకుట మిక్కిలి చౌక యని దృఢముగా చెప్పగలను."

అత్యాగి సత్యవతి

501

'స్పెషల్' సబ్బు

తెల్లవస్త్రములను తెల్లగానే యుంచును.

సంపూర్ణముగా స్వదేశీయము ఏ మంచి సంబంధమైన క్రొవ్వులేదు.

A TATA PRODUCT

టాంకోసేల్స్ డిపార్టుమెంటు 19-A, వానియర్ వీధి, మదరాసు.

ది తాతాఆయిల్ మిల్స్ కంపెనీ, లిమిటెడ్ వారికి
బాంబే హౌసు - బొంబాయి,
మీ ఉచితమైన మాదిరి సబ్బులను దయచేసి పంపుడు.
ఒక అణా బిళ్లను ఇందు జతపరచినాను.
పేరు.....
విలాసము.....No. A. N. 1
(దయచేసి విశదముగా వ్రాయుడు) (నె. 905)

ఆరోగ్యమున ఇంద్రజాలము

విటమినులలో మీకు, మీ బిడ్డలకును

క్రూక్సు హాలిబట్ ఆయిల్‌లోని ప్రతియొక్క చుక్కలోను శ్రేష్టమైన కాడ్‌లివర్ ఆయిల్ కన్న ఏ విటమిన్ 80 రెట్లును, 30 రెట్లు ఎక్కువగ ప్రకాశింపచేయుడి విటమిన్‌లు చేరియున్నవి.



విటమిన్ - దారుఢ్యము - సూత్నజీవితము - అంటుజాడ్యములనుండి కాపాడదగిన గుణములు

క్రూక్సు హాలిబట్ నూనెలలో గలవు

విటమినులన్నీ సరిగా లేకపోతే ఆరోగ్యము చేకూరుట అసంభవము. అంటువ్యాధులను ఏ విటమినుతో పోరాడి - డి విటమిన్ తిరుగ సజీవత్వమును నిర్మించుకొనును. సామాన్య ఆహారము చాలదు. ఈ విటమినుల సంపాదించుటకు అమూల్యమార్గము క్రూక్సు హాలిబట్ నూనె. దీనిలో శ్రేష్టమైన కాడ్‌లివర్ ఆయిల్ కన్న 80 రెట్లు ఎక్కువగ ఏ విటమిన్, 30 రెట్లు హెచ్చుగ డి విటమినులు చేరియున్నవి. క్రూక్సు విటమినుల ఆరోగ్య ఇంద్రజాలమును, మీ జీవశక్తుల బలమును నిలుపుటకును, అంటువ్యాధులనుండి కాపాడ శక్తిగలిగియున్నది.

సూర్యరశ్మిమాత్రమే అవసరమైన విటమినుల సప్లయి చేయజాలదు

విటమిన్ డి ని శరీరములో బాగుగ పనిచేయించగల శక్తి సాధారణ సూర్యరశ్మికి లేదని శాస్త్ర పరిశోధకులు నిరూపించియున్నారు. గనుక యీలాటి ఉష్ణప్రదేశములలో నివసించు ప్రజల ఆహారము ద్వారా యీ విటమినును సప్లయి చేయుట చాల అవసరము. క్రూక్సు హాలిబట్ ఆయిల్ యీ ముఖ్యమైన విటమిన్ డి ని సమృద్ధిగ సప్లయిచేయుటే గాక, అనారోగ్యము అంటువ్యాధుల నుండి కాపాడగల ఏ విటమినును గూడ నొసంగును.

ఏమాత్రం ఆలసించక మీకు, మీ బిడ్డలకు ఒక సీసా క్రూక్సు హాలిబట్ ఆయిల్ కొనండి. 25 కాపన్యూల్సు గల సీసాలలో పూర్తి మోతాదు ద్రవరూపముగ నుండును. నూనెగ త్రాగలేనివారికి చాకలెట్ పూతగల బిళ్లలుగ గలవు. బిడ్డలు పీటి కెక్కువగ క్రేమింతురు. విటమినుల పుష్టికి నిర్మితము గలిగి పూచీ యొసంగబడును. సంవత్సరాల తరబడి ఆరోగ్యముగ నుండుటకు ప్రతినిత్యము సేవింపుడు.

CROOKES'
PURE HALIBUT
'COLLOSOL' OIL BRAND (Regd.)

ఇంకను క్రూక్సు హాలిబట్ వారి మరి నాలుగు ఉత్పత్తులు గలవు: హాలి మాల్టు, హాలి సిట్రాల్, హాలి కాల్సిన్, హాలి డెక్సాల్. క్రూక్సు హాలిబట్ వారి ఉత్పత్తులన్నియు గూడ వినియోగించు వారినడ్డకు వచ్చులోపల ఎవరిచేతులతోను తాకబడదు

ది క్రూక్సు లేబొరేటరీస్ (బిటిష్ కొలాయిడ్సు లిమిటెడ్) పార్కు రాయల్ లండన్, ఇంగ్లాండు
బొంబాయి: 10, గ్రహాం రోడ్, బెల్లార్డు ఎస్టేటు. 1. A. 6.

ఆంధ్రదేశ వార్తలు

గూడూరు

పంచాయతీ బోర్డులో కాళిపడిన 4 వ వార్డు కై ఎలెక్షన్ చాలా తీవ్రంగా జరిగింది. శ్రీ బొమ్మిరెడ్డి సుందరరామిరెడ్డిగారు కృష్ణారెడ్డి గారు పోటీచేశారు. కృష్ణారెడ్డిగారు 37 ఓట్లతో ఓడిపోయారు. శ్రీ సుందరరామిరెడ్డిగారు (105) గెలుపొందినారు. (స్వ. వి.)

హైదరాబాదు

జూలై 10 — ఆనరబుల్ రెసిడెంటు గారును రైటానరబుల్ సర్ అక్బరు హైదరీగారును హైదరాబాదు సారికేనుసిధికి చందాలు యివ్వవలసినదిగా ప్రజలకు ఒకవిజ్ఞప్తి జేసియుండిరి జూలై 8, 9, 10 తేదీలలో హరికేన్ నిధికి రూ 11,5,4-4-0 చందాలు వేయబడెను. (స్వ. వి.)

కంచకచర్ల

జూలై 10:—కంచకచర్లలో ది 9-7-40 వ తేదీ యుదయం నలభైయిండ్లు తగులబడిపోయినవి. నష్టము సుమారు రు 5000/-ల వరకు, అంచనా వేయబడినది. సబ్‌కలెక్టరుగారు వచ్చి స్వయముగా చూచి వెళ్లిరి. నిప్పు అంటుకొనుటకు కారణములు విచిత్రముగా నున్నవి. ఆమ్మవారు అని కొందరు, మంత్రశక్తియని కొందరు చెప్పుకొనుచున్నారు. సామాన్యరైతులకు చాలా నష్టము కలిగినది.

నందిగామ తాలూకా కాంగ్రెసు వర్కరులందరు సమావేశమై కాంగ్రెసు వాలంటీరులదళము నొకదానిని ఏర్పాటు చేయుటకును, నిర్మాణ కార్యక్రమమును సరించియు సంభాషణలు జరిపిరి. (స్వ. వి.)

రాజమహేంద్రవరము

జూలయి 10:—తూర్పుగోదావరిజిల్లా పోలీసు సూపరింటెండెంటుగారగు యం. సి. రాజుద్దీనుగారు 8 వ తేదీని మూపట్టణయువిచ్చేసి సివిక్ గార్డుల ఏర్పాటునుగురించి పలువురతో ముచ్చటించిరి. డాక్టరు కరంచంద్ రోడ్డేగారిని, శ్రీ భాగవతుల సాంబశివరావు, కోడూరి రాజారావు బి. సాగరుగార్లను సివిక్‌గార్డు ఆఫీసరులుగా నియమించిరి. 35 మందిని సివిక్‌గార్డులో జేర్చుకొనిరి. (స్వ. వి.)

భీమునిపట్టణము

పురపాలకసంఘ కమీషనరుగారు 9 వ తేదీ రాత్రి 7-40 గంటలకు మునిసిపల్ పార్కులో నొక బహిరంగసభ ఏర్పాటుచేసిరి. ఈ సభకు డిప్యూటీతహశీలుదారు జనాబ్ జక్రయాసాహెబుగారు అధ్యక్షతవహించిరి. పురపాలకోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ యం. కె. ఆర్. దీక్షితులుగారు ప్రస్తుత యుద్ధపరిస్థితులను గూర్చి ఉపన్యసించుచూ యుద్ధాభివృద్ధికి చందాలను ప్రజలు విరివిగా ఇవ్వవలెనని ప్రోత్సహించిరి. కమీషనరు జనాబ్ హైదరాలీఖాన్ సాహెబుగారు సివిక్ గార్డుల యొక్క విధులను గూర్చి విపులముగా ముచ్చటించిరి. వెంటనే సుమారు 40 మంది రక్షకభటవర్గములో చేరుటకు తమ సమ్మతిని తెల్పుచూ తమ పేరులను పోలీసుసబ్ ఇన్‌స్పెక్టరుగారికి తెలియజేసిరి. (స్వ. వి.)

మారాకపురం

జూలై 12:—స్థానికపోలీసు వర్కిలు యిన్‌స్పెక్టరు శ్రీ సి. హెచ్. భద్రయ్యగారు సబ్బిన్‌స్పెక్టరు వి. రామకోటి రెడ్డిగారు ఈ గ్రామమున 40 మంది సివిక్ గార్డులను సెలెక్టుచేసిరి. శ్రీ యీరుల నరసిరెడ్డి (అడ్వొకేటు) గారిని శ్రీ కోన సత్యనారాయణరావు బి. ఏ. బి. ఎల్. గారిని స్థానికగ్రామ మునసబు శ్రీ జి. వెంకటరెడ్డిగారిని జనాబ్ గఫార్ బేగ్ సాహెబుగారిని ఆఫీసర్లుగా నియమించిరి. సివిక్ గార్డులు పోలీసు స్టేషనునందు శిక్షణ పొందుచున్నారు.

మొన్న సాయంకాలము స్థానిక సిరస్తదార్ మేజస్ట్రేటు శ్రీ ఆర్. సుందరమయ్యర్ గారు బెజవాడలో విద్యాధరపురమువాస్తవ్యుడు వడ్డెగోసుల బిబ్బాలు అను నతడు కర్నూలు గ్రామమున పనిచేయుచు యీ నెల 8 వ తేదిన షేక్ ఖాసింసాహెబుగారి సైకిలుపాపునందు యెవరు లేని సమయమం దొక క్రొత్త హెర్క్యులీసు సైకిలును దొంగిలించి ఈ గ్రామమునకు వచ్చి ఆ సైకిలును అమ్ముచుండెనని నేరము రుజువై క్రి. ప్రా. కోడ్ 379 వ సెక్షన్ క్రింద 8 నెలలు శిక్ష విధింపబడెను. (స్వ. వి.)

భీమవరం

జూలై 11:— భీమవరం యుద్ధ సంరక్షణదళమునకు శ్రీ యం. ఎరీఫ్, బి. యస్. ప్రకాశరావు, కె వి. రామరాజు, యం. అమిగుద్దీన్, యం. మోయిన్‌గార్లను దళాధిపతులుగాను మరి 50 మంది యువకులతోను గల సంరక్షణదళమును ఏర్పాటుచేసినారు. అవసరమైన డ్రిల్లు వగైరా శిక్షణములు వారికి యిచ్చుచున్నారు. (స్వ.వి.)

* * * *

భీమవరం పంచాయితీబోర్డువలన ప్రజలకు తగినంత సౌకర్యములు సమకూరటంలేదని ముఖ్యంగా రహదారులు వీధులు, మంచినీటి సౌకర్యములు చాలా హీనస్థితిలో ఉన్నదనీ, చాలా ఇబ్బందిపడుతున్నామని, రేటుపేయర్లు 150 మంది జిల్లాకలెక్టరుగారికి ఇచ్చుకొన్న పిటీషనును జిల్లాకలెక్టరువారు, భీమవరం తహశీలుదారువారికి, ఆ పిటిషనును విచారణచేసి, రిపోర్టుచేయవలసినదిగా పంపినమీదట నిన్నటిదినం భీమవరంతాలూకా తహశీల్‌దారు శ్రీ కె. వి. నరసింహారావుగారు, ఆపిటిషనులో సంతకములు చేసినవారిలో కొందరువ్యక్తులను పిటిషను యొక్క నిజానిజములు ఎంక్వయరీచేసిరి. ఆ రిపోర్టును వెంటనే జిల్లాకలెక్టరువారికి వారు పంపుదురని తలంచబడుచున్నది. [స్వ. వి.]

నంద్యాల

ప్రకాశంగారి రాక

జూలై 13:— ఆంధ్రరాష్ట్రపు కాంగ్రెసు సంఘాధ్యక్షులగు శ్రీయుత టంగుటూరి ప్రకాశం పంతులుగారు కర్నూలునుండి చిత్తూరు వెడలుచు, మార్గమధ్యమున నిన్నటి సాయంత్రమిచటికి కరుదెంచిరి. ప్రస్తుత రాజకీయ పరిస్థితులనుగూర్చియు, కాంగ్రెసు నిర్మాణకార్యక్రమనిర్వహణమునుగూర్చియు,స్థానిక కాంగ్రెసు ప్రముఖులతో సంప్రదించిరి.

కాంగ్రెసు కార్యవర్గమునాడు ఢిల్లీయందు గావించిన తీర్మానము మిక్కిలి సమ్మతమైనదనీ, దేశమందలి రాజకీయ నిస్తబ్ధతను పరిష్కరించవలసినదిగాను యుండెననియు, అయితే బ్రిటిషు ప్రభుత్వమువారు అడ్డాని గ్రహించి, ప్రవర్తించు వివేకవంతు లనుకొనుటకు ఆధారములు గన్పించుట లేదనియు, పూనాయందు జరుగనున్న అఖిలభారత కాంగ్రెసుసంఘ సమావేశమునకు పూర్వమే, ఆ విషయమై బ్రిటిషు ప్రభుత్వమువారు తమ నిర్ణయమును ప్రకటించునరని నమ్ముచుంటమనియు, ఆ సమావేశమున పరిస్థితులన్నియును సాకల్యముగా చర్చించి, దేశీయులకు హితకరమగు విధమున నిర్ణయములు గావింపబడగలవనియు చెలియుబర్చిరి.

నేటి సాయంత్రమే యిచ్చటినుండి చిత్తూరుకు మోటారుకారులో వెడలిరి. (స్వ. వి.)

* * *

జూలై 9:— ఈ పాధ్యక్షులగు శ్రీరాజా పెద్ద సుబ్బాయుడుగారి అధ్యక్షతను నంద్యాల పురపాలక సంఘసమావేశము నిన్నటి సాయంత్రము జరుపబడి కంభంబోర్డు హైస్కూలునందు నాలుగవ ఫారంనుండి పాఠములన్నియును ఆంధ్రమున నేర్పుట కేర్పాట్లు గావించియుండుటచే ఉర్దు శాఖకు చెందిన విద్యార్థుల విద్యాభివృద్ధికి ఇబ్బంది వాటిల్లుచున్నదని అభిప్రాయపడుచు, విద్యార్థులయెడ సానుభూతిని దెల్పిరి. ఉర్దు విద్యార్థుల కుపయుక్తమగునట్లుగా వెంటనే ఒక ఉర్దు యల్. టి. పుపాధ్యాయుని హైస్కూలునందు నియమించవలసినదనియు, లేకున్న పాఠములు ఆంగ్లమునసే గఅపుట కేర్పాటు గావించవలసినదనియు, జిల్లాబోర్డు అధ్యక్షులవారిని, రాష్ట్ర విద్యాశాఖాధికారిగారిని కోరుచు తీర్మానించిరి.

యీ పురమున యింకివరకును స్టేషనరి సబ్ మేజస్ట్రేటుగా నుండిన శ్రీ టి. కృష్ణస్వామి నాయుడుగారిని ఎర్రగొండపాలెం డిప్యూటి తహసీల్‌దారుగా నియమించియుండుటచే, ఇచ్చటి స్థానమునకు శ్రీ బి. వెంకటరమణయ్యగారు నియమింపబడి, నిన్నటిదినము చార్జి దీసుకొనిరి. (స్వ. వి.)

కడప

జూలై 18:—కడపజిల్లా సెషన్సుజడ్జిగారైన శ్రీ ఆర్. బాలసుబ్రహ్మణ్యం అయ్యరుగారు కడపజిల్లా బద్వేలు వాస్తవ్యురాలైన చాకల గంగమ్మ అను స్త్రీని శిరుహత్యనేరమునుండి విడుదల చేయుచూ ఉత్తరువుచేసిరి. ఈ స్త్రీ తన్ను ఉంపుడుకత్తెగా పెట్టుకొనినవాని న్యాయబద్ధమైన భార్యకు కలిగిన శిశువును గత ఏప్రిలు 19 తేది గొంతుపిసికి చంపెనని ఈమెపై ఛార్జీ పెట్టబడెను.

అసెసర్లు ఎల్లరు ఈమె నిర్దోషి యని ఏకగ్రీవముగా చెప్పిరి. జడ్జిగారు ప్రాసిక్యూషన్ వారు ఈ స్త్రీ దోషి యని ఋజువు చేయలేదని అసెసర్ల అభిప్రాయముతో ఏకీభవించుచూ వెంటనే విడుదలచేయ ఉత్తరువుచేసిరి.

* * *

పబ్లిక్ ప్రాసిక్యూటర్ గారైన మిస్టర్ హబిబుల్లాసాహెబుగారు ప్రాసిక్యూషన్ జరిపిరి. శ్రీ. టి. యస్. కృష్ణస్వామిగారు ముద్దాయి పక్షము వాదించిరి.

కడప స్టేషనరి సబ్ మేజస్ట్రేటుగారైన శ్రీ. వి. శామరావు, బి ఏ గారు కామలాపురం సబ్ తాలూకాకు చేరిన తిప్పరాజుపల్లె గ్రామవాస్తవ్యుడగు గొల్ల చిన్నవీరయ్యఅనునతనిని విచారించి సెషన్సుకోర్టుకు కమిట్ చేసిరి. గత ఏప్రిలు 16 తేది టి గంగిరెడ్డి అనునతను మార్గమధ్యములో అడ్డగించి హత్యచేయబడెనని అనుమానింపబడెను. హత్యగావింపబడిన వ్యక్తి భార్యకును, ముద్దాయికని అక్రమసంబంధమున్న హేతువే ఈహత్యకు కారణమనికూడ అనుమానింపబడుచున్నది. ఈ హత్యకు సంబంధించిన వివరములు "ఆంధ్రపత్రికలో" ఇంతకుముందే ప్రకటింపబడినవి. (స్వ వి.)

తాడేపల్లిగూడెం

జూలై 12:— కొడ్డికీమ గ్రామాల్లో పశ్చిమగోదావరిజిల్లాలో చాల తాటిచెట్లకు వ్యాధి తగిలి క్రమక్రమంగా నశించిపోవుచున్నవి. ప్రభుత్వము ఇచ్చట తయారయే తాటిచెల్లము కొనుబడిదార్లయిన దక్కను అబ్కారీ సుగరుకంపెనీవారు నివారణోపాయాలు చేశారు. తక్షణం తగు నిరోధకచికిత్సచేయకుంటే వేలకొలది కల్లు గీతగాండ్రలో నిరుద్యోగము ప్రబలుటయేగాక పరిశ్రమకు నష్టము వచ్చునని కొనుచున్నారు. గవర్నమెంటు మైకోలజిస్టు థామస్ గారు వ్యాధి తగిలిన చెట్టున్న కొన్నిగ్రామములు వెళ్లిచూచారు.

నల్లజర్ల వాస్తవ్యుడు ఘటనా రాయుడుపై ఆయుధచట్టముక్రింద తేబడిన ఛార్జీలో సబ్ డివిజనల్ మేజస్ట్రేటు బి. జోగప్పగారు వెంటపాడు మకాములో జూలై 10 తేదీని రు 10 లు జరిమానా విధించిరి. (స్వ. వి.)

బెజవాడ

జూలై 12:—గాంధి పార్కు సి. హెచ్. వెంకట్రామయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగెను. అందు ఆంధ్రరాష్ట్ర ఫార్వర్డుబ్లాకు కార్యదర్శి పేట బాయ్యగారు రాపర్ల వెంకట నరసింహారావుగారు తటవర్తి వెంకటేశ్వర్లుగారు సుంటుపల్లి రాజగోపాలంగారు గర్రె సత్యనారాయణగారు సుభాషుచంద్రబోసుగారిని అరెస్టు చేయుటను నిరసించుచూ మాట్లాడిరి. శ్రీ సుభాషుచంద్రబోసుగారు భారతదేశ స్వతంత్రసంపాదనార్థం చేయుకృషికి ఆమోదమును తెలుపుచూ ప్రజలయొక్క ఆమోదమునుపొంది రెండుసార్లు కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నుకొనబడిన సుప్రసిద్ధ నాయకుడగు బోసుగారిని దేశరక్షణ చట్టముక్రింద అరెస్టుచేసి విచారణలేకుండా జైలులో వుంచినందులకు బెంగాలు ప్రభుత్వమువారి చర్యను నిరసించుచూ తీర్మానమును చేసిరి: (స్వ. వి.)

మదనపల్లి

జూలై 12:—మదనపల్లి కాటేజీరియము యొక్క రజతోత్సవమును ఈనెల 19 వ తేది మద్రాసు గవర్నరు ముఖ్యఫలహారాదు అయిన శ్రీ జి. టి. బోగ్ గారి అధ్యక్షతను జరుపబడును. రు 30,000లకు పైగ ఖర్చుపెట్టబడి నిర్మించబడిన ఒకహాలును బోగ్ గారు బహిరంగపఱతురు.

అఖిల భారతక్షయరోగసంఘమునకు వైద్యులహాదా కైన డాక్టరు మల్లర్ గారు ఉపన్యసింతురు. మద్రాసు ప్రభుత్వపు పర్జన్ జెనరల్ గారగు మేజర్ జెనరల్ విల్సన్ గారు కూడ యీసందర్భమున ఉపన్యసింతురని తెలియుచున్నది.

పలమనేరుతాలూకా కాంగ్రెసుసంఘమునకు పోటీలేకుండా ఈ క్రింద తెలిపినవారు ఎన్నుకొనబడిరి.

కె. శ్రీనివాసులుశెట్టిగారు, బి రామేగౌడుగారు, యం. పి. వి. దేవళిఖామణిఆచారిగారు, రేవనూరి చెంగప్పగారు. అధ్యక్షుడు, కార్యదర్శి యెన్నికలు యీనెల 15 వ తేదిని జరుపబడును

మదనపల్లి డివిజను సబ్‌కలెక్టరుగారైన శ్రీ వి. వి. సుబ్రహ్మణ్యం ఐ. సి. యస్. గారు వాయల్‌పాడు గ్రామంలో శిశుపోషణాలయపు కట్టడమునకు శంకుస్థాపనము గావించిరి. ఈ సందర్భమున పౌరసభ్యులొకటి యేర్పాటు చేయబడియుండెను.

కాటేజీరియం సూపరింటెండెంటు గారగు పి. వి. బెంజామిన్ గారధ్యక్షతవహించిరి సబ్ కలెక్టరుగారు ప్రసంగయుద్ధమును గూర్చి మాటలాడిరి. శ్రీనివాసులు శెట్టిగారు శిశుపోషణాలయపు రిపోర్టును చదివిరి.

మిడిల్ స్కూల్ హెడ్‌మాస్టరుగారగు శ్రీ వై. రామయోగిగారు అభివందనములను సమర్పించిరి

మదనపల్లి మహమ్మదీయ ప్రముఖులు చాలమంది కలిసి యీనెల 15 తేదీ నుంచి 17 తేదీ వరకు హజరత్ ఖాదర్‌వల్లీ ఉరుసు ఉత్సవములను జరుపనున్నారు. అనేకమంది ముస్లిములు యీ సందర్భమున యిచట సమావేశమవుదురు. (స్వ. వి.)

నెల్లూరు

జూలై 13:—నిన్న సాయంకాలము నెల్లూరులో కొత్తకాలువ వొడ్డున నూతనముగా యిండ్లను కట్టించి నెల్లూరు వుడ్‌హౌసు దొరసానిగారి యాదాదిసంఘమువారికి ఉచితముగ యిచ్చునట్లు కలెక్టరుగారు ఉత్తరువు చేసిరి. దీనికి నెల్లూరుజిల్లాజడ్జిగారి భార్య మ్యాక్ దొరసానిగారు ప్రారంభోత్సవం చేసిరి. శ్రీ. రావు సాహెబు విశ్వనాథరావుగారు అధ్యక్షత వహించిరి. ప్రారంభోపన్యాసమున యీ వాడులను గూర్చి పూర్వచరిత్ర అంతయు చెప్పి వీరిని క్రిమినల్ ట్రయిబ్సునుండి తొలగించవలయుననియు, దొంగతనములు చేయకూడదనియు చెప్పిరి.

మ్యాక్ దొరసానిగారు తమకీ అవకాశమును కలుగజేసినందులకు సంతోషించుచు కొప్పు ఉపన్యాసము చేసిరి. దీనిని శ్రీ విస్సా రాజగోపాలరావుగారు ఆంగ్రమునకు తర్జుమాచేసిరి.

శ్రీ. చెన్నెలగంటి రాఘవయ్యగారు యానాదుల కష్టనిష్ఠురములను గూర్చి చెప్పిరి వందన సమర్పణతో సభ ముగిసెను. (స్వ వి.)

చురుకుగానున్న పెద్దమనిషి



అతడు ఎల్లప్పుడు చురుకుగా నుండును. ఆటలలో "ఎక్కువ చురుకైనవాడు" అని వారు ఈతని పిలుచు చుందురు. పటుత్వముతో కూడిన ఆరోగ్యము, ఎక్కువ ఉల్సాహమే వీని పటుకుబడికి కారణము. వాటర్‌బరీస్ కాంపౌండు వీనికి తోడ్పడుచున్నది.

శరీర పోషణకు అనుకూలించు లివర్‌మాట్టుసారము, లోహము, తామ్రము వాటర్ బరీస్ కాంపౌండులో ఎక్కువగా నున్నవి. అదనపు శక్తిని, అదనపు బలమును, ఉల్సాహముతో కూడిన సజీవత్వమును ఇది యొసంగును. మీకుమారునకు క్రమముగా వాటర్ బరీస్ కాంపౌండు యొసంగి, దేహదార్ఢ్యము సంపూర్ణారోగ్యసుఖము బడయుటకు తోడ్పడుడు. రెండు సైజులు — 8 ఔన్సులు మరియు 16 ఔన్సుల సీసాలు.

శరీర పటుత్వమును కాపాడుటకు

వాటర్ బరీస్ కాంపౌండు

NW 3

బొంబయిప్రభుత్వం - మద్యనిషేధం

మరొకప్రకటన చేయరు

బొంబాయి హైకోర్టువారి తీర్పువై పాలనకష్టములు

జేబువాళీ కల్లు సారాయిలమీద ఎక్సైజు పన్ను

బొంబయి ప్రభుత్వమువారు క్రిందివిధంగా ఒక ప్రకటన జేసిరి:—

బొంబాయి, జూలై 14: — బొంబాయి నగరంలోను బొంబాయి రాజధానిలో కొన్ని స్థలాలలోను మద్యపానమును నిషేధించు చట్టం అమలులో పెట్టబడింది. దానిని అమలులో పెట్టడానికి బొంబాయి గవర్నమెంటుకు అధికారం లేదని బొంబాయి హైకోర్టువారు తీర్పు చెప్పారు. అందువలన మనకు ఆ చట్టమును స్థిరపరుస్తూ గవర్నరు ప్రభుత్వంవారు వేరొక చట్టమును చేశారు. దీనిని చేయడానికి కూడా దొరతనంవారికి అధికారం లేదని హైకోర్టువారు మళ్లీ తీర్పు చెప్పారు.

1878 బొంబాయి ఆబ్కారీచట్టం 14 బి. 2 సెక్షను ప్రకారం 17-7-1939 వ తేదీని బొంబాయి గవర్నమెంటువారు బొంబాయి నగరంలో ఎవరూ తమవద్ద నిషాచేసే వస్తువులను వుంచుకోగూడదని వక నోటిఫికేషను చేశారు. 1940 సంవత్సరం క్రిమినల్ రిఫరెన్సు మీద "బొంబాయి గవర్నరు చేసిన 1940 శాసనచట్టం వల్ల 17-7-39 వ తేదీ గల నోటిఫికేషనుకు అర్థతే కలగలేదు. గనుక అది చెల్లదు. కష్టమైన సరిహద్దులనుండా ఎగుమతి దిగుమతులను చేయడానికి ప్రజలకు గల హక్కు తొలగిపోయేలాగు ఎవరికిద్దా నిషాద్రవ్యాలు వుండకూడదని వక చట్టమును చేయడానికి రాష్ట్రానికు శాసనసభలకు అధికారం లేదు" అని బొంబాయి హైకోర్టువారు 1-7-1940 వ తేదీని తీర్పు చెప్పారు.

మద్యపానపు నిర్మూలన పద్ధతిలో కొన్ని మార్పులు చేయవలెనని వుద్దేశించి హైకోర్టువారు 1-7-1940 వ తేదీని తీర్పు చెప్పడానికే ముందే బొంబాయి గవర్నమెంటువారికి వుంది. ఈచట్టం అమలులోకి వచ్చినప్పటినుంచీ దొరతనంవారికి కలిగిన అనుభవమువలన మద్యపాననిరోధమును దేశమంతా తీసుకురావడమన్నది కల్లుకున్న మాత్రమే వర్తించేలాగు చేయవలెనని దొరతనంవారాలోచిస్తూవున్నారు. విదేశీ సారాలను తాగడానికి అలవాటు పడినవారు అంగీకరించడానికి వీలయ్యేలాగు వాటికి సంబంధించిన నిబంధనలను మార్చవలెనని కూడా దొరతనంవారాలోచిస్తూవున్నారు. ఇప్పుడు దీనిని గురించి యీ రీతిగా హైకోర్టువారు తీర్పు చెప్పారు గనుక వీలైనంతవరకు న్యాయశాస్త్రానికి విరుద్ధంకాకుండా వుండేలాగు తాగినవరకు చేయవలసిన మార్పులను దొరతనంవారు రిప్పుడు గమనించవలసిన అవసరం కలిగింది.

ఫెడరలు కోర్టుకు అపీలు

బొంబాయి హైకోర్టువారి తీర్పు మీద ఫెడరలుకోర్టుకు అపీలు చేయడానికి అనుమతిని (సర్టిఫికేటు) యివ్వవలెనని దొరతనంవారు హైకోర్టువారిని కోరుతారు. ఫెడరలు కోర్టువారు హైకోర్టువారి తీర్పును రద్దుచేయడంగాని మార్చడంగాని జరగక పోయినట్టయితే హైకోర్టువారి తీర్పుప్రకారమే దొరతనంవారు పనిచేయవలసి వుంటుంది.

ఎగుమతి దిగుమతులు

బొంబాయి ఆబ్కారీ 14-బి 2 సెక్షనుక్రింద నిషావస్తువులను దగ్గిరవుంచుకోకూడదని మళ్లీ వక నోటిఫికేషనును చేసేయడల ఆ నిషావస్తువులను వక కట్టమ్ము సరిహద్దుమీదుగా దిగుమతిచేసిన తరువాతను ఆ సందర్భంలోను, ఆ నిషావస్తువులను ఎగుమతిచేయడానికి ముందుగాని ఆ సందర్భంలోను వాటిని దగ్గిరవుంచకూడదనే నిబంధన యీ నోటిఫికేషనులో వుండకూడదు. బ్రిటిషు ఇండియాకు వెలుపలనున్న వక కట్టమ్ములోపలే దాపరంగాని కట్టమురోడ్డు ద్వారాగాని యెవరైనా సారాను దిగుమతి చేయగోరినయడల అతడు అలాగు చేయకుండా చేయడానికి బొంబాయి అధికారులకు అధికారంవుండదు. అలాగు దిగుమతిచేసినవాడు ఆ సారాను యితరులకు అమ్మకుండా చేయడానికి దొరతనంవారికి మరికొన్ని నిబంధనల ప్రకారం అధికారం వుంది గాని అతడు దానిని తాగకుండా చేయడానికి అధికారం లేదు. కాబట్టి బ్రిటిషు యిండియాకు వెలుపలన్న వక కట్టమ్ములోపలే వుండకూడదు. ఇండియాకు వెలుపలున్న వక కట్టమ్ములోపలే దాపరంగాని కట్టమురోడ్డు ద్వారాగాని యెవరైనా సారాను దిగుమతి చేయగోరినయడల అతడు అలాగు చేయకుండా చేయడానికి బొంబాయి అధికారులకు అధికారంవుండదు. అలాగు దిగుమతిచేసినవాడు ఆ సారాను యితరులకు అమ్మకుండా చేయడానికి దొరతనంవారికి మరికొన్ని నిబంధనల ప్రకారం అధికారం వుంది గాని అతడు దానిని తాగకుండా చేయడానికి అధికారం లేదు. కాబట్టి బ్రిటిషు యిండియాకు వెలుపలన్న యేస్థలమునుంచైనా తనకు కావలసిన సారాను తెప్పించుకొనగోరేవాడు వాటిని తెప్పించుకోవడానికి యేవిధమైన అభ్యంతరమూ వుండదు.

ఎగుమతి సంబంధంలో చిక్కులు యింకా చాలా హెచ్చుగా కూడా వున్నాయి.

నేను యీ సారాను కొన్నిరోజులు తరువాత ఒక కట్టమ్ము పరిహద్దుద్వారా ఎగుమతి చేస్తాను. అని ఒకడు చేప్పేయెడల అతడు సారాను ఎంత విస్తారంగా నైనా మద్యపాననిషేధం అమలులోవున్న ప్రాంతములోకి తీసుకొని రావడానికి కేవిధమైన అభ్యంతరము వుండదు. దాని నతడు తన వద్ద వుంచుకోకుండా చేయడానికి కూడా వుద్యోగులకు అధికారం లేదు. ఈ రీతిగా సర్వత్రా మద్యపాన నిరోధం అమలులోవున్న స్థలములోకి తీసుకొనిరాబడిన సారాలో దాని ఎగుమతి కోసం తెప్పించినా దిగుమతి చేయించినా దానిలో కొంతభాగమును వారు తాగకుండా చేయడానికి ఉద్యోగులకేమీ అధికారంలేదు.

ప్రస్తుతం మళ్లీ నోటిఫికేషను చేయబడదు

మద్యపాననిషేధం అమలులోవున్న ప్రాంతంలోకి యీ రీతిగా సారాను అపరిమితంగా తీసుకొనిరావడానికి కొందరికి వాక్కు వున్నప్పుడు మద్యపానమును పూర్తిగా నిషేధించడాని కెంతమాత్రం వీల్లేదు. కాబట్టి హైకోర్టువారి తీర్పు అమలులో వున్నంతకాలమూ మద్యపానమును నిషేధిస్తూ దొరతనంవారు మళ్లీ బొంబాయి ఆబ్కారీచట్టం 14-బి 2 సెక్షనుక్రింద నోటిఫికేషనుచేయరు. మళ్లీ నోటిఫికేషనుచేస్తే దానికి కూడా యీగతే పడుతుంది.

కొత్తచట్టమును చేయవలసిన ఆవశ్యకత

మద్యపాన నిర్మూలనమును అమలులో పెట్టేనిమిత్తము ఆబ్కారీచట్టంలోని నిబంధనలపైని ఆధారపడుతూ వున్నంతకాలమూ ఆ వుద్దేశములపైని న్యాయస్థానాలలో అపీలు చేస్తూనే వుంటారు అని వెనుటి అనుభవంవల్ల దొరతనంవారు తెలుసుకున్నారు దొరతనంవారి న్యాయవాదులు కూడా యీలాగే సలహా చెప్పారు. ఒక్కొక్క అపీలులోను దొరతనంవారికి ప్రతికూలంగా తీర్పులు చెప్పబడుతూవున్నకొద్దీ మద్యపాననిర్మూలనానికి బలం తగ్గిపోతూ వుంటుంది. దానిని అమలులో పెట్టడంలో ఉద్యోగులకు కష్టాలు చాలా అధికమవుతాయి. ఫెడరలు కోర్టువారు బొంబాయి హైకోర్టువారి తీర్పును రద్దుచేసినప్పటికీ యిప్పుడున్న ఆబ్కారీ చట్టానికి బదులుగా నిర్ధారణగాను నిపులంగాను వుండేవక కొత్తచట్టమును చేస్తేనే మద్యపాన నిషావస్తువులనిరోధం సమగ్రంగా జరగదని దొరతనంవారు బాగా ఆలోచించిన మీదటనే నిశ్చయించారు. అటువంటి చట్టం పరిపూర్ణమైనదిగా వుండాలి. దానిని గురించి అభిప్రాయభేదాలు కలగకమానవు. ఆ చట్టం వక శాసనసభలో ఆమోదించబడితేగాని ప్రజలందరూ దాని నామోదించరు. కాబట్టి ఒక శాసన సభవారే యిటువంటి చట్టమును చేయవలెనని దొరతనంవారు నిశ్చయించారు.

కల్లూ, దేశవాళీసారా ప్రస్తుతం అవలంబించదలచిన పద్ధతి

హైకోర్టువారి తీర్పుకు విరుద్ధం కాకుండా ఆబ్కారీచట్టం ప్రకారం మద్యపాన నిరోధం అమలులోవున్న ప్రాంతాలలో కల్లూ దేశవాళీ సారా వీటివాడుకను పూర్తిగా తగ్గించి వేయడానికి వీలైనంతవరకు దొరతనం వారు శక్తివంచన లేకుండా ప్రయత్నించేస్తారు. విదేశీసారాను గురించిన నిబంధనలను అమలు జరపడం చాలావరకు తగ్గించేస్తారు.

(1) మద్యపాన నిరోధం అమలులోవున్న ప్రాంతాలలో కల్లును మతసంబంధమైన కార్యక్రమాలకు తప్ప మరెందునిమిత్తమూ కల్లును దేశవాళీ సారాను యెవరూ అమ్మగూడదు.

ఎక్సయిజుపన్నును చాలా హెచ్చుచేయుట

(2) నిషేధం అమలులోవున్న ప్రాంతాలలో కల్లును దేశవాళీ సారాను కేవలమాత్రం తీసుకురావడానికి ప్రస్తుతం వీల్లేగాని నిషేధం అమలులోలేని ప్రదేశాలలోనుంచి నిషేధం అమలులోవున్న ప్రదేశాలలోకి తీసుకుని రాబడే కల్లుమీదను దేశవాళీ సారామీదను ఎక్సయిజుపన్నులు మిక్కిలి హెచ్చుగా విధించడానికి అవకాశంవుంది. గనక యీ పన్నును పెంచినట్లు రసీదును మోపితేగాని ఉద్యోగులు కల్లును దేశవాళీసారాను నిషేధం అమలులోవున్న ప్రాంతాలలోకి తీసుకొనిరానీయరు. ఈ విధంగా వీటి దిగుమతిని చాలావరకు తగ్గించడానికి దొరతనంవారు గట్టి ప్రయత్నం చేస్తారు ఈలాగు ఎక్సయిజు పన్నును మిక్కిలి హెచ్చుగా వేయడం వేయడంవల్ల వీటిఖరీదును కూడా హెచ్చించడం తప్పనిసరి అవుతుంది దేశవాళీ సారా ఖరీదు దానితో సమానమైన ఆల్కహాలును కలిపివున్న విదేశీసారా ఖరీదుతో సమానమవుతుంది. కల్లుఖరీదు ఫులిసి పొంగేలాగు (ఫెర్మెంటేడు) చేయబడిన విదేశీసారా ఖరీదులో సమానమవుతుంది. ఆలాగు జరగడానికి తగినంతవరకు ఎక్సయిజు పన్నును హెచ్చిస్తారు.

3. కల్లమందును గంజాయిని అమ్మడం విషయంలోను, వాటిని దగ్గిర వుంచుకోవడం విషయంలోను, అపాయకరమైన మందుదినుసులచట్టం ప్రకారం వీటి ఎగుమతి దిగుమతులను నిరోధించడానికి దొరతనంవారికి అధికారం వుంది గనుక యిదివరకున్న యేర్పాటులే యిటుపైకూడా వుంటాయి.

4. విదేశీ సారాలను ప్రజలకు విక్రయించడానికి దొరతనంవారు రద్దుచేస్తారు. ఇప్పుడు వీటి తయారు హెచ్చుధరల ప్రకారమే వీటిని చిల్లరగా అమ్మడానికి కొద్ది మొత్తమే లైసెన్సులు యివ్వబడును. కాని యీ సారాలను తీసుకొని రావడానికి చాలా అవకాశాలున్నాయి గనుక వీటి ధరలు యిటుపైని తగ్గిపోవని చెప్పడానికి మాత్రం వీల్లేదు.

5. పొగాకులు, బొగ్గులు మొదలైనవాటి కిదివరకియ్యబడిన లైసెన్సులగడువు ముగిసినతరువాత యిటువంటివాటికి దొరతనంవారు మళ్లీ లైసెన్సుల నియ్యరుగాని విదేశీ సారాలను తాగడానికి అలవాటుపడినవారు తగిన పరిస్థితిలో వీటిని తాగడానికి దొరతనంవారు న్యాయమైన అవకాశాలను కలుగజేస్తారు. విదేశీ సారాలను విక్రయించేహక్కు కొన్నివరకులలో చాలా కల్బుల కున్న ప్రసిద్ధిగల హోటెళ్లకున్ను రిస్టవరెంట్లకున్ను దొరతనంవారిస్తారు.

ఆదాయవ్యయాలు

ఈమార్పులవల్ల అనివార్యంగా యేమైనా ఆదాయంవచ్చేయడల పాత్రులకన్నా క్రింద వేయబడిన పన్నులనియ్యవలసినదానికి దీనిలోనుంచిదహోయం చేస్తారు. కాని యీ సహాయం హెచ్చుగా వుంటుందని యెవరూ ఆశపడగూడదు. ఈ యేర్పాటులవల్ల దొరతనంవారు యెల్లకాలమూ కల్లుమీదను దేశవాళీసారామీదను యిదివరకు తీసుకున్నదానికి తగినంతవరకు ఆదాయం వచ్చేయడానికి వీలుకలదు. కాబట్టి దొరతనంవారు తమకు కలిగిన నష్టమును పూర్తిగా తగ్గించి వేయడానికి వీలైనంతవరకు దొరతనం వారు శక్తివంచన లేకుండా ప్రయత్నించేస్తారు. విదేశీసారాను గురించిన నిబంధనలను అమలు జరపడం చాలావరకు తగ్గించేస్తారు.

(1) మద్యపాన నిరోధం అమలులోవున్న ప్రాంతాలలో కల్లును మతసంబంధమైన కార్యక్రమాలకు తప్ప మరెందునిమిత్తమూ కల్లును దేశవాళీ సారాను యెవరూ అమ్మగూడదు.

ఎక్సయిజుపన్నును చాలా హెచ్చుచేయుట

(2) నిషేధం అమలులోవున్న ప్రాంతాలలో కల్లును దేశవాళీ సారాను కేవలమాత్రం తీసుకురావడానికి ప్రస్తుతం వీల్లేగాని నిషేధం అమలులోలేని ప్రదేశాలలోనుంచి నిషేధం అమలులోవున్న ప్రదేశాలలోకి తీసుకుని రాబడే కల్లుమీదను దేశవాళీ సారామీదను ఎక్సయిజుపన్నులు మిక్కిలి హెచ్చుగా విధించడానికి అవకాశంవుంది. గనక యీ పన్నును పెంచినట్లు రసీదును మోపితేగాని ఉద్యోగులు కల్లును దేశవాళీసారాను నిషేధం అమలులోవున్న ప్రాంతాలలోకి తీసుకొనిరానీయరు. ఈ విధంగా వీటి దిగుమతిని చాలావరకు తగ్గించడానికి దొరతనంవారు గట్టి ప్రయత్నం చేస్తారు ఈలాగు ఎక్సయిజు పన్నును మిక్కిలి హెచ్చుగా వేయడం వేయడంవల్ల వీటిఖరీదును కూడా హెచ్చించడం తప్పనిసరి అవుతుంది దేశవాళీ సారా ఖరీదు దానితో సమానమైన ఆల్కహాలును కలిపివున్న విదేశీసారా ఖరీదుతో సమానమవుతుంది. కల్లుఖరీదు ఫులిసి పొంగేలాగు (ఫెర్మెంటేడు) చేయబడిన విదేశీసారా ఖరీదులో సమానమవుతుంది. ఆలాగు జరగడానికి తగినంతవరకు ఎక్సయిజు పన్నును హెచ్చిస్తారు.

3. కల్లమందును గంజాయిని అమ్మడం విషయంలోను, వాటిని దగ్గిర వుంచుకోవడం విషయంలోను, అపాయకరమైన మందుదినుసులచట్టం ప్రకారం వీటి ఎగుమతి దిగుమతులను నిరోధించడానికి దొరతనంవారికి అధికారం వుంది గనుక యిదివరకున్న యేర్పాటులే యిటుపైకూడా వుంటాయి.

4. విదేశీ సారాలను ప్రజలకు విక్రయించడానికి దొరతనంవారు రద్దుచేస్తారు. ఇప్పుడు వీటి తయారు హెచ్చుధరల ప్రకారమే వీటిని చిల్లరగా అమ్మడానికి కొద్ది మొత్తమే లైసెన్సులు యివ్వబడును. కాని యీ సారాలను తీసుకొని రావడానికి చాలా అవకాశాలున్నాయి గనుక వీటి ధరలు యిటుపైని తగ్గిపోవని చెప్పడానికి మాత్రం వీల్లేదు.

5. పొగాకులు, బొగ్గులు మొదలైనవాటి కిదివరకియ్యబడిన లైసెన్సులగడువు ముగిసినతరువాత యిటువంటివాటికి దొరతనంవారు మళ్లీ లైసెన్సుల నియ్యరుగాని విదేశీ సారాలను తాగడానికి అలవాటుపడినవారు తగిన పరిస్థితిలో వీటిని తాగడానికి దొరతనంవారు న్యాయమైన అవకాశాలను కలుగజేస్తారు. విదేశీ సారాలను విక్రయించేహక్కు కొన్నివరకులలో చాలా కల్బులకున్ను ప్రసిద్ధిగల హోటెళ్లకున్ను రిస్టవరెంట్లకున్ను దొరతనంవారిస్తారు.

ఆదాయవ్యయాలు

ఈమార్పులవల్ల అనివార్యంగా యేమైనా ఆదాయంవచ్చేయడల పాత్రులకన్నా క్రింద వేయబడిన పన్నులనియ్యవలసినదానికి దీనిలోనుంచిదహోయం చేస్తారు. కాని యీ సహాయం హెచ్చుగా వుంటుందని యెవరూ ఆశపడగూడదు. ఈ యేర్పాటులవల్ల దొరతనంవారు యెల్లకాలమూ కల్లుమీదను దేశవాళీసారామీదను యిదివరకు తీసుకున్నదానికి తగినంతవరకు ఆదాయం వచ్చేయడానికి వీలుకలదు. కాబట్టి దొరతనంవారు తమకు కలిగిన నష్టమును పూర్తిగా తగ్గించి వేయడానికి వీలైనంతవరకు దొరతనం వారు శక్తివంచన లేకుండా ప్రయత్నించేస్తారు. విదేశీసారాను గురించిన నిబంధనలను అమలు జరపడం చాలావరకు తగ్గించేస్తారు.

(1) మద్యపాన నిరోధం అమలులోవున్న ప్రాంతాలలో కల్లును మతసంబంధమైన కార్యక్రమాలకు తప్ప మరెందునిమిత్తమూ కల్లును దేశవాళీ సారాను యెవరూ అమ్మగూడదు.

ఎక్సయిజుపన్నును చాలా హెచ్చుచేయుట

(2) నిషేధం అమలులోవున్న ప్రాంతాలలో కల్లును దేశవాళీ సారాను కేవలమాత్రం తీసుకురావడానికి ప్రస్తుతం వీల్లేగాని నిషేధం అమలులోలేని ప్రదేశాలలోనుంచి నిషేధం అమలులోవున్న ప్రదేశాలలోకి తీసుకుని రాబడే కల్లుమీదను దేశవాళీ సారామీదను ఎక్సయిజుపన్నులు మిక్కిలి హెచ్చుగా విధించడానికి అవకాశంవుంది. గనక యీ పన్నును పెంచినట్లు రసీదును మోపితేగాని ఉద్యోగులు కల్లును దేశవాళీసారాను నిషేధం అమలులోవున్న ప్రాంతాలలోకి తీసుకొనిరానీయరు. ఈ విధంగా వీటి దిగుమతిని చాలావరకు తగ్గించడానికి దొరతనంవారు గట్టి ప్రయత్నం చేస్తారు ఈలాగు ఎక్సయిజు పన్నును మిక్కిలి హెచ్చుగా వేయడం వేయడంవల్ల వీటిఖరీదును కూడా హెచ్చించడం తప్పనిసరి అవుతుంది దేశవాళీ సారా ఖరీదు దానితో సమానమైన ఆల్కహాలును కలిపివున్న విదేశీసారా ఖరీదుతో సమానమవుతుంది. కల్లుఖరీదు ఫులిసి పొంగేలాగు (ఫెర్మెంటేడు) చేయబడిన విదేశీసారా ఖరీదులో సమానమవుతుంది. ఆలాగు జరగడానికి తగినంతవరకు ఎక్సయిజు పన్నును హెచ్చిస్తారు.

3. కల్లమందును గంజాయిని అమ్మడం విషయంలోను, వాటిని దగ్గిర వుంచుకోవడం విషయంలోను, అపాయకరమైన మందుదినుసులచట్టం ప్రకారం వీటి ఎగుమతి దిగుమతులను నిరోధించడానికి దొరతనంవారికి అధికారం వుంది గనుక యిదివరకున్న యేర్పాటులే యిటుపైకూడా వుంటాయి.

4. విదేశీ సారాలను ప్రజలకు విక్రయించడానికి దొరతనంవారు రద్దుచేస్తారు. ఇప్పుడు వీటి తయారు హెచ్చుధరల ప్రకారమే వీటిని చిల్లరగా అమ్మడానికి కొద్ది మొత్తమే లైసెన్సులు యివ్వబడును. కాని యీ సారాలను తీసుకొని రావడానికి చాలా అవకాశాలున్నాయి గనుక వీటి ధరలు యిటుపైని తగ్గిపోవని చెప్పడానికి మాత్రం వీల్లేదు.

5. పొగాకులు, బొగ్గులు మొదలైనవాటి కిదివరకియ్యబడిన లైసెన్సులగడువు ముగిసినతరువాత యిటువంటివాటికి దొరతనంవారు మళ్లీ లైసెన్సుల నియ్యరుగాని విదేశీ సారాలను తాగడానికి అలవాటుపడినవారు తగిన పరిస్థితిలో వీటిని తాగడానికి దొరతనంవారు న్యాయమైన అవకాశాలను కలుగజేస్తారు. విదేశీ సారాలను విక్రయించేహక్కు కొన్నివరకులలో చాలా కల్బులకున్ను ప్రసిద్ధిగల హోటెళ్లకున్ను రిస్టవరెంట్లకున్ను దొరతనంవారిస్తారు.

ఫ్రాంసు స్వాతంత్ర్యం

ఫ్రెంచివిప్లవస్మారకదినము:

చర్చిలుగారి సందేశము

లండను, జూలై 14:—

రాచరికమును తొలగించి ప్రజాప్రతినిధి ప్రభుత్వ మేర్పరచుటకై ఫ్రాంసులో శతాబ్దముల క్రింద జరిగిన విప్లవముయొక్క విజయమును ఫ్రెంచివారెల్లరు స్మరించుదినమగు నేడు, ఇంగ్లండులోనున్న ఫ్రెంచిసేనాధిపతి డి గాల్ గారు మార్షల్ ఫ్రాంచ్ విగ్రహమువద్దను, ఫ్రెంచి గోరీల మీదను పుష్పహారములుంచిరి. ఫ్రెంచి నావికాదళ సహాయసేనాని వ్యూసెలియర్ గారును, నార్వే డచ్ కిర్కు కతేరేవులనుండి సంరక్షింపబడి యింగ్లండును కొనిగాబడిన ఫ్రెంచి సైనిక నివహమును ఈ జాతీయోత్సవమునకు హాజరైరి. గాయము లింకను మానని ఫ్రెంచి సైనికులీ ఉత్సవమును చూచుటకు లాబేలో వచ్చిరి.

చర్చిలుగారు పంపినసందేశ మిట్లున్నది:—

"ఫ్రెంచివారికి సంబంధించి ఇదురవస్థకు ఫ్రెంచి చరిత్రలో అపూర్వమగు యీ దినమున, హృదయపూర్వకమగు సానుభూతి వెల్లడించుచున్నాను. పోరుసాగించుటకు కృతనిశ్చయులైన ఫ్రెంచివారికి నా కృతజ్ఞత తెలుపుచున్నాను. ఫ్రాన్సు స్వాతంత్ర్యము తిరిగి సంపాదించి వేడుకలు జరుపుకొను జూలై 14 తేదీ అచిరకాలములో సంప్రాప్తము కాగలదు." (రూటరు)

కలకత్తా, జూలై 14:—

బెంగాలు లేడీకల్ కాంగ్రెసు వారులు హుమాయును కబీరుగారి అధ్యక్షతను ఫ్రెంచి విప్లవ స్మారక దినమును జరిపిరి. స్వాతంత్ర్యము, సమత్వము సోదరత్వము అనునవి దేశములు ప్రపంచములో పరిపాలకులలోనైన వారికందరికి అమృతప్రాయములు గలుగ, ఆయా దేశములకు అంకురమగు ఫ్రెంచి విప్లవము స్మరణయోగ్యమని కబీరుగారు వ్యాఖ్యానించిరి.

చంద్రనాగూరు, జూలై 14:—

ఇండియాలో ఫ్రెంచి పట్టణములలో ముఖ్యమైనదగు చంద్రనాగూరు పరిపాలకులగు బారు మాగారు డూప్లేవిగ్రహపాదములవద్ద పుష్పములుంచునట్లు ఇల్లు చెప్పిరి:—

"జర్మనీ అధికారమునకు లోనుగాక దూరదేశములలోనున్న ఫ్రెంచివారందరు బ్రిటిషువారితో కలిసి ఫ్రెంచి స్వాతంత్ర్యయుద్ధానకు విజయము లభించువరకు పోరుసలుపవలెనని యుద్ధనీతులైన ఫ్రెంచి సైనికులు మనలను హెచ్చరించుచున్నారు."

జనరల్ హెడ్క్వార్టరుగారు బ్రిటిషువారి పక్షపాతులు చెప్పుచు ఫ్రెంచివారితో కలిసి దృఢమైన శక్తితో ఎన్నేళ్లయినను యుద్ధము చేయుటకు సిద్ధముగా నున్నారనిరి. (అ. ప్రె)

చంద్రనాగూరులో ఉత్సవం మార్పు

చంద్రనాగూరు, జూలై 13:—

ఫ్రెంచి విప్లవదినమైన జూలై 14 నాడు మామూలుగా జరుగు ఉత్సవములబదులు ఈసారి జాతీయపతాకవందనము, ఈయుద్ధములో హతక్షతుల స్మారకార్థము బీదలకు బియ్యం పంచుట జరుగును. ఫ్రెంచి పరిపాలకుని మందిరంలో విందు జరుగును. మార్పుప్రాముఖ్యము ఆయన తెలుపును. (అ. ప్రె.)

సరిహద్దుజాతుల అరెస్టులు

పెషావరు, జూలై 14:—

బన్నూజిల్లాలోనున్న సరిహద్దుజాతులవారు 12 మంది అరెస్టయిరి.

బన్నూకు 15 మైళ్ల దూరమునుండి ఒకవారుని సరిహద్దుజాతులవా రపహరించుకొని పోయిరి.

వజీరుస్థాన్ రెసిడెంటు క్షేమం

వజీరుస్థాన్ రెసిడెంటు క్యాంబెల్ గారు సురక్షితముగా నున్నారు ఎడెముభుజములోనికి ఎడిచేతి మణికట్టులోనికి చొచ్చుకొనిపోయిన తుపాకిగుండ్లను ఆపరేషనుచేసి బయటకు లాగివేసిరి. (అ. ప్రె.)

యుద్ధఋణముల ప్రోత్సాహమునకు క్రొత్తపద్ధతి

భరత్ పూర్, జూలై 13:—

ఇండియా ప్రభుత్వంవారి యుద్ధఋణపత్రములను కొనుటకై తమ ఉద్యోగులకు భరత్ పూర్ సంస్థాన ప్రభుత్వంవారు అప్పిచ్చుచున్నారు. ఈ అప్పు చెల్లెగా అనేకవాయిదాలమీద తీర్చుకొనుటకు వీలుండును. (అ. ప్రె.)

తిమురువస్తూవున్న అత్యధికమైన ఆదాయము వంతా వదలుకోవలసే వుంటుంది.

బొంబాయి నగరములోను పేటలలోను దొరతనంవారి బాలురుకిపోలులోను తిప్పు మరెక్కడ కూడా యెవ్వరివల్లనూ కల్లున్ను దేశవాళీ సారాయున్ను యిటుపైని అమ్మబడవు. అలాగు యెవరైనా వీటిని అమ్మితే వారిని శిక్షిస్తారు.

ఒకడు ముందుగా ఒక ఎక్సయిజు ఆఫీసరు ప్రత్యేకపు ఎక్సయిజుపన్నును చెల్లించి అతిని వద్దనుంచి రసీదును పుచ్చుకొంటే అతడు బొంబాయి నగరంలోకిన్ని పాలపెట్టేలోకిన్ని కల్లూ దేశవాళీసారాను తీసుకొని రావచ్చును. ఈలాగు ఎక్సయిజు పన్నును చెల్లించి పానును పొందకుండా యెవరైనా కల్లునూ దేశవాళీ సారానూ తీసుకొనివచ్చినట్టయితే వారి మీద కేసుచేయబడును. ఈలాగు పన్నుచెల్లించి నాటిని తీసుకొనివచ్చినవారు వాటిని తమవద్ద వుంచుకోవచ్చును. నారు వాటిని తాగవచ్చును. అంతేగాని వారువారు వాటిని యితరులకు అమ్మగూడదు. అలాగు అమ్మితే వారిని శిక్షిస్తారు.

ఎక్సయిజు డ్యూటీ కొత్తరేట్లను దొరతనంవారు త్వరలో నే ప్రకటిస్తారు. బొంబాయి నగరంలో కల్లును తీసుకొనిరాగోరేవారు 40"0" యు. పి. క్వార్టుబాటిలు వకరూపాయచొప్పుననున్నా దేశవాళీ సారా క్వార్టుబాటిలుకు ఆరురూపాయల చొప్పుననున్నా పన్ను చెల్లించవలసివుంటుంది.

విదేశీసారాను కొనడానికిన్ని దగ్గిర వుంచడానికిన్ని ఎవరికిన్ని యేవిధమైన అభ్యంతరమూ లేదుగాని లైసెన్సులేకుండా విదేశీసారాను విక్రయిస్తేమాత్రం శిక్షింపబడుతారు" అని బొంబాయి దొరతనంవారు ప్రకటించారు. (అ. ప్రె.)

దీర్ఘాయురస్తు



ప్రతిసంవత్సర టీ సమావేశమునకు

ఒకకప్పు తేనీరుతోనిచ్చిన బాగుగనుండును. శిశు జీవితములో పుట్టినరోజు పండుగ ఆనందమైనరోజు. శిశువును నాశీర్వదించు స్నేహితులకు, బంధువులకు, చక్కని తేనీరిచ్చిన, పుట్టిన రోజుపండుగ జయప్రదముగానుండును. అందువల్ల శిశువుయొక్క తల్లికికూడ తేనీరుయొక్క ముఖ్యగుణములు తెలియనగును.

హిందూదేశపు టీ

తపుక త్రాగవలెను

టీ చేయు క్రమము:—శుద్ధమైన వేడినీరు. కొంచము వేడి చేసిన శుద్ధమైనపాత్ర. ఒకస్పూన్ టీ యొక్కొక్కరికిన్ని మొత్తముగా నొక స్పూన్ యధికముగాను పాత్రలోవేసి, బాగుగా మరుగుచున్న నీటిని పోయవలెను. 5 నిముషములు తాళి గిన్నెలలోపోసి పాలు చక్కెర చేర్చవలెను.

ఇండియన్ టి మార్కెట్ ఎక్స్పాన్సన్ బోర్డువారిచే ప్రకటింపబడినది LK 116

హిందూదేశపు తేయాకులలో కెల్ల అత్యుత్తమమైనది

LIPTON'S

లిప్టన్సు వైట్ లేబిల్, టీ గరల్, జాకూజా తేయాకులు

LTK 21 B.

పెన్నటోమునిగిన విద్యార్థులు

శవములు కనుపించినవి

నెల్లూరు, జూలయి 14:—

నెల్లూరు పెన్నానదిలో నిన్న (13-7-40) మునిగిపోయిన దుర్గాప్రసాదులాకతుడు, బాలకవి శంకరయ్యగార్లకళేబరములు నేడుదయమున తీయబడినవి. ఆశవములు రొంగుయిసకలలో పూడుకొని పోయెను. సంఘటనతీ జరిగినది. ప్రమాదవశమున బాలురు పడినట్లు తీర్మానించి శవములను కామందులకు యిచ్చివేసిరి. (స్వ. వి)

మహాత్మునికి గ్రామదానము

పాట్నా, జూలై 13:—

కొన్నాళ్ల క్రిందట ఉత్తర బీహారువందలి బిహ్వా గ్రామమును తామవశ్యం రాజాగారు గాంధిమహాత్మునికి దానముచేయదలంచిరి. నీలి తోటలయజమానులపై మహాత్ముడు భారతదేశంలో ప్రప్రథమపు సత్యాగ్రహము ప్రారంభించిన చాంపారన్ జిల్లాలో నీ గ్రామమున్నది. గ్రామము పొడవు పొలము 600 యాకరాయలు వచ్చును. నిస్సహాయులు గాంధిమహాత్ముని గౌరవించుటకు ఆయన సత్య, అహింసా తత్వములపట్ల గౌరవము జూపుటకును రాజాగారు ఈ దానము చేసిరని చెప్పబడుచున్నది.

ఈ గ్రామములో గాంధిమహాత్ముని శిలా విగ్రహము, పెన్ను మొగడ చేయు కర్మాగారము, గ్రామ పత్రికలశాల వేర్పాటుచేయుటకు రాజాగారు సంకల్పించి యున్నారు.

ఈ సంకల్పములను కార్యరూపమునకు నుంచుటకు 5 మంది గూడిన ఒక సంఘ మేర్పరుపబడినది. దానిలో డా॥ రాజేంద్రప్రసాదుగారు, రామ్ గనురాజాగారు నుందురు.

బజాజ్ కొమార్తె వివాహము

గాంధిమహాత్ముడు పెళ్లుట

వార్ధా, జూలై 13:—

సేఠ్ జమ్నాలాల్ బజాజ్‌గారి కొమార్తె వివాహము యిచ్చట అత్యంత వైభవముగా జరిగెను గాంధి, సర్దారువల్లభాయి పటేలు నీ వివాహమును నిర్వహించగా వారు వివాహమునకు వెళ్లి వధూవరులను వారిర్వదించిరి. (అ. ప్రె.)

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసు సంవత్సర ఆషాఢ శుద్ధ ద్వాదశి

జూలై 16 మంగళవారం

మం॥ ద్వా॥ సా॥ 4 44 జ్యే॥ బ॥ 3-28 ఉ॥ 3-34 మొ॥ 10-8 కు సూర్యుడు మిథునరాశిలో ఉ॥ 5-44 ప్రవేశము మొదలు దక్షిణాయన పుణ్యకాలము.

త్రయోదశి జూలై 17 బుధవారం

యి॥ త్ర॥ 3-34 మూ॥ రా॥ 2-15 వ॥ రా॥ 12-40 మొ॥ 2-15 కు త్రయోదశితిథి.

ఆంధ్రపత్రిక

1940-వ సం॥ జూలై నెల 15-వ తేదీ

సోమవారము

చైనా-జపాను

చైనా - జపానులకు సంధిప్రయత్నములు జరుగుచున్నవని సింగపూరు గవర్నరు గావించిన ప్రకటన ఆసియా ఖండవాసులందరకును గూడ సంతసమును గలిగించును. ప్రాచ్య దేశముల స్వాతంత్ర్యమునకు కృషిసల్పి, పాశ్చాత్య పారతంత్ర్యమునుండి తప్పించుటకు బూనుకొనవలసిన చైనా-జపాను దేశములు రెండును, మూడు వత్సరములుగా, వినాశకరమగు మహాయుద్ధమున దగుల్కొని పరస్పరము హాతమార్చుకొనుచున్నవి. ఆత్మవినాశకమగు నీ సంగ్రామమువలన, జపాను లాభకరమగు మైత్రిమునుగోల్పోయెను. లక్షలకొలది చైనా ప్రజలు రణరంగమున తమప్రాణములు లర్పించిరి. చైనాయందనల్పమగు ప్రాంతమునందు పగ్రామములన్నియు శిథిలమయ్యెను. ఈ సంగ్రామము ఇటులనే సాగునెడల తుదకు ఉభయ దేశములును గూడ, ధర్మాత్మై, విజయు పరాజయముల ఫలిత మొక్కటిగనే యుండుస్థితి సంభవించును. అందుచే నీసమయమున గౌరవప్రదమగు సంధిని గావించుకొని, పోరాటమును విరమించుకొనుట చైనా జపాను దేశములు రెంటికినిగూడ అత్యావశ్యకము అవసరము.

ఉభయ జాతులును సంగ్రామము యొక్క నిష్ప్రయోజకతను గుర్తించి తమంతదాముగ సంధి యొనర్చు నయత్నించినచో, ఉభయులకును గౌరవప్రదమగు సమాధానము కుదరుననుట నిశ్చయము. అట్టి సంధియే స్థిరమగు శాంతిని స్థాపింపగలదు. కాని ప్రస్తుత పరిస్థితులగుర్తించినచో, చైనాహృదయము పూర్వముగ తనంతదాను సంధిచేసుకొననుత్సహించుచున్నదని విశ్వసించుట కష్టము. జపానీయులు పూర్తిగ చైనాను భూశీ చేయుదాకును, చైనీయులు పోరాటమును సాగించుచుండునదే చాంగ్ కైషేక్ ప్రకటించి ఎన్నియోరోజులు గాలేదు. ఇపుడు గావించుకొనబోవు సంధివలన నది సాధ్యమగు ననుట కేమాత్రమును ఆధారము గనుపింపదు. అట్టిచో ఇంతత్వరలో చాంగ్ కైషేకు గారి సంకల్పము మారుటకు, కొన్ని విదేశీయ ప్రభుత్వముల నూతన వైఖరియే కారణమని భావింపవలసియున్నది. అమెరికా సంయుక్త రాష్ట్ర ప్రభుత్వ్యక్షుడగు రూజువెల్టుగారు తన కార్యదర్శిద్వారా గావించిన ప్రకటనయందు, ఆసియా ఖండమునకు మన్రో సిద్ధాంతము నంగీకరించుట — ఆసియా ఖండమున జపాను గావించుదు రాక్రమణల నిరోధించుటకు సంయుక్తరాష్ట్ర ప్రభుత్వ మేమాత్రము జోక్యము గల్గించుకొనదని, పైసియులలో నిరాశను వ్యాపింపజేసి యుండవలెను. ఇంతేగాక చైనాయందలి పరిస్థితి

(రూటరు)

అధికారులు జపానుకు దోసిలొగ్గి సమసరిహద్దుల మీదుగ చైనాకు వచ్చు ఆయుధములు సప్లైలను నిషేధించుటయు, అంతటితో నూరుకొనక, చైనా పోరాటమును జపానుకు జయప్రదముగ ముగిలుచుటకు తోడ్పడుటకు పూర్వమొనర్చుటయు, చైనీయులకు పెద్ద దెబ్బగ నుండవలెను. వాని పిమ్మట నిపుడు జపాను అధికారులు బర్మా మార్గమునగూడ చంకింగు ప్రభుత్వమునకు రవాణాను నిలిపివేయవలె నని బ్రిటనును గూడ ఒత్తిడిచేయజొచ్చిరి. సింగపూరు గవర్నరు నుడివినట్లు, బ్రిటను ప్రస్తుతము తన శక్తివంతను ఐరోపాయందు జర్మనీని ప్రతిఘటించి శిథిలపరచు కార్యమున కేంద్రీకరించుచున్నది. ఇట్టి స్థితిలో బ్రిటిషు ప్రభుత్వము, ఇతర ప్రాంతములయందు బలవంతులతో సంఘర్షణల పెట్టుకొనజాలదు. అందుచే, బ్రిటిషు ప్రభుత్వము గూడ బర్మా మార్గమును మూసివేయునని చైనీయులు భావించుట సహజము. ఈ విధముగ, అన్ని మార్గములును మూసివేయబడిన పిదప, ఒక్క రష్యా పైనా ధారపడి, చైనా, జపానుతో పోరాటము సాగింపవలెను. నిశ్చత్సాహకరమగు నీ స్థితియందు చాంగ్ కైషేక్ తనవిశ్వాసమును మార్చుకొని సంధి నిగోయుండవలెను.

నేడు చైనీయ్యవహారము మరియొక న్యూనిక్ యుద్ధతముగ పరిణమించకుండ జూచుట, బ్రిటిషు, సంయుక్త రాష్ట్రములకర్తవ్యము. బ్రిటను ప్రస్తుతము జర్మనీ కల్పించిన చిక్కులలో పడియున్న విషయము నిజమే. ఇట్టిసమయమున జపానుతో దూరప్రాచ్యము వివాదము పెట్టుకొనుట అవివేకము గన్పింపవచ్చును. కాని, చైనా నిష్ఫలమవదలివేసినంత మాత్రమున జపాను ఆశ అంతటితో తీరునని భావించుట పొరపాటు. జపాను జర్మనీతో చేరవలెనని "నిచినిచి సింబన్" వంటి కొన్ని పత్రికలు గావించుచున్న ప్రచారమును గాంచి కలవరపడగూడదు. చైనాకు విజయము సాధించుటకు పూనుకొనుటయే దానికి సరియగు ప్రత్యుత్తర మగును గాని, దాసిని విడనాడుట యుచితము గాదు.

చైనాప్రభుత్వము సూచించినట్లు సంధి పరతులు నామోదించి, జపాను చైనా స్వాతంత్ర్యమును గౌరవించుట అవసరము. అంతవరకును ఉభయజాతులకును స్థిరమగు శాంతి, స్నేహములు సాధ్యముగావు. అందుకు భిన్నమగు షరతులకు జపాను — ప్రస్తుత ప్రపంచ పరిస్థితులలో — చైనా చే ఆమోదింపజేసినచో — చైనా జాతీయులలో పరాభవాగ్ని రగులుచునే యుండును. నలువదికోట్లజనస ఖ్యగల పొరుగు జాతి యందు — అట్టి రోషాగ్నిశములు చుండుట — అల్పసంఖ్యాకమగు జపానుకు ఎన్నటికిని క్షేమకరము గాదు. అందుచే — బ్రిటిషు ప్రభుత్వమువా రిపుడు వహించిన మధ్యవర్తిత్వము నుపయోగించుకొని చైనా జాతీయస్వాతంత్ర్యమునకు భంగకరమగాని శాంతిని నమ కూర్చి ప్రాచ్యదేశములందును, ప్రపంచమునందును, జపాను తన ప్రతిష్ఠ నినుమడింప జేసుకొనునని ఆశించదగును.

శ్రీనుతికమలాదేవి నిర్యాణము

శ్రీమతి వేదాంతం కమలాదేవి నిర్యాణముతో ఆంధ్రదేశ మొక వీరమాతను గోల్పోయినదని విచారించుచున్నాము. ఆంధ్రదేశమున కాంగ్రెసు ఉద్యమమును మహాత్మ్యమని ఆదేశాభిమానము నడుపుటలో స్త్రీలకేగాక పురుషులకును ఆమె అగ్రగామినిగా నుండి ప్రతిష్ఠను గాంచెను. 1923 లో కాకినాడలో కాంగ్రెసు జరిగినపుడు స్త్రీ స్వచ్ఛందసేవకురాండ్ర అధిపురాలుగ నుండెను. 1930 లో 1932 లో కాన నోల్లంఘనము నందు పాల్గొని కారాగారశిక్ష ననుభవించెను. 1937 లో మద్రాసు అసెంబ్లీ యెన్నికల సమయమున బొబ్బిలిలో ప్రచారము చేసి కాంగ్రెసు విజయమునకు తోడ్పడెను. ఆంధ్రదేశమున కాంగ్రెసు ప్రచారమునకు ఆమె తోడ్పడి చేసిన సేవ అపారమైనది. కాకినాడ న్యూనిసిపలు కౌన్సిలరుగా తొమ్మిదేండ్లనుండియు పనిచేయుచు, స్త్రీ యుద్యమమునందు పాల్గొనుచు, కాంగ్రెసుసేవ జేయుచు ఆమె ధన్యజీవితమును గడపినది. తుదకు పక్షవాతముతో బాధపడి 43 వ యేట నిన్న సాయంత్రం 5 గంటలకు భర్త డా॥ నేలాంతం వెంకటకృష్ణయ్య గారిని, నల్గురు కుమారులను, యిద్దరు కుమార్తెలను, యెంతో బంధుకోటిని మిత్రులను విచారసాగరమున ముంచి దివి కేగెను. వీరందరికును మా సాంత్వనవచనముల దెల్పుచు ఆయమకు భగవంతుడు శాశ్వతశాంతి నొసంగుగాకయని ప్రార్థించెదము.

వ్యాఖ్యలు — విమర్శలు

ఆలిండియా రేడియోలో ఢిల్లీనుంచి వార్తలను చెప్పుటం కావటంతోనే రాత్రి 9 30 గంటలకు యిటీమీద, బి. బి. సి లండను నుంచి వార్తలను వింటారని చెప్పటం, అనిమిషంలోనే 'ఇది లండన్నగరము' అని ప్రారంభించి వార్తలు చెప్పటం జరుగుతుంది ఇదియెట్లా జరుగుతుందో శాస్త్రజ్ఞులకు బెలిసినా అందరికీ తెలియదు. ఎట్లా జరగతేనేమి మనకు కావలసింది వినబడటమే గదా అని అనుకోనేవారు ఉంటారు. అట్లా కాదని ఆలిండియా రేడియోవారు యీ విధంగా వివరించారు.

* * *

ఢిల్లీస్టేషను నుంచి వార్తలను చెప్పే ఆయన అష్టావధానం చేస్తాడట. నోటితో వార్తలు చెపుతుంటాడు, చెవులకు యంత్రాలు పెట్టుకొని బి. బి. సి, ప్రోగ్రాము యెంతలో యెట్లా జరుగుతుందో వింటుంటాడు. తాను చెప్పే దిగడియారం చూచుకుంటూ పాపు చ్చుకుంటాడు మనస్సు, కన్ను, చెవులు బహు మెళుకువతో పనిచేస్తుంటయి టక్కని 9½ కొట్టేటప్పటికి, వార్తలు చెప్పవలసింది బంబాయి ఆకాశవాణి ప్రతినిధితో కానో అప్పుడే "ఎస్ యిజ్ లండను కాలి" అని చిలకపలుకుతుంది "తక్కువ ప్పడవుతుందా అని లండను ఆయన కనిపెట్టుకుంటాడేమో?"

* * *

సర్దారు వల్లభాయిపటేలు వార్ధాలో పక్షేరియా జిల్లా కళాశాలను ప్రారంభిస్తూ వ్యాపారంలో వాణిజ్యంలో నీతి న్యాయం ఉండాలని చెప్పారు. ఇంకా యేమన్నారంటే రాజకీయరంగంలో కాంగ్రెసుకు మహాత్ముడు నాయకుడుగా ఉన్నట్లే, వాణిజ్యరంగములో నీతి, న్యాయం ఉన్నవాళ్లే నాయకులుగా ఉండాలన్నారు. రాజకీయ రంగంలోగూడా యిప్పటికి గాంధిమహాత్ముడు పనికిరాలేదు. ఆయన చెప్పే అహింస సమయానుకూలంగా ఆచరిస్తేనే. అట్లాగే వ్యాపారవిషయాలలో గూడా నీతి, న్యాయం కావచ్చు.

* * *

అయినా న్యాయంగా యీ వస్తువు వాకింతకు వచ్చింది, యిదుగో యీ లాభం తీసుకొంటున్నాను అంటే నమ్మితీసుకొనేవాళ్లు లేకపోనే ఉంటుంది. ఆలాభానికి మితం నిర్ణయం చేసేదెట్లా? సంసారపక్షంగా తీసుకుంటే కోట్లు సంపాదించటం మెట్లా? నీతి, న్యాయం అనేవి మాటల్లో పరిపోతున్నది గాని ఆచరణలోకి రావటమంటే కష్టం. అవన్నీ ఆశించవలసినవి కాదూ?

* * *

స్థానికస్వయంపాలన న్యూనిసిపాలిటీలు కొన్ని రేడియోస్టేషను పెట్టి ప్రజలు యెప్పటివార్తలనన్నదు విశేషాలు, సంగీతం యితర కార్యక్రమాలని ఆనందించేటట్లు యేర్పాటు చేసినయి వాటపోషణ ఖర్చు ఆ సంస్థలే భరించాలి. లైసెన్సు పట్టాలి. దీనికితోడు రాయితీర్సువారిచ్చే వార్తలకు గాను డబ్బిస్తేగాని యీపథకం పెట్టి, రేడియోద్వారా వినరాదనే ఉత్తరువువచ్చినట. బల్గారికలెత్తరు అవిధంగా ఉత్తరువు చేస్తే ఆ మ్యునిసిపాలిటీవారు అసమ్మతి మీద తమ భాగాన్ని యిచ్చేటట్లు తీర్మానించారు.

* * *

ప్రభుత్వంవారు యీవిధంగా యీసంస్థలను కోరటమెందుకో తెలియటంలేదు పెట్టున్నారంటే యెక్కువగ వినమనులు వింటానని ప్రయత్నిస్తారు వారికి అవకాశం అందచేయటం రేడియోవారి ధర్మం స్థానికసంస్థలు, మ్యునిసిపాలిటీలు ప్రజలవినోదంకోసం, ఉత్సాహంకోసం రేడియో సెటులు పెట్టుకున్నప్పటు యిటువంటి ఆదనపుఖర్చులు లేకుండాచేస్తే బాగుంటుంది. రాష్ట్రీయ ప్రభుత్వాలనుంచి యింకుసుకొంత విరాళంపొందితే బాగుంటుంది. గ్రామాలకు పనికివచ్చే కార్యక్రమాన్ని యేర్పాటుచేయటంలోగూడా రాష్ట్రీయ ప్రభుత్వాల తోడ్పాటుంటే యింకా యెక్కువగా పని జరుగుతుంది.

చైనా జపాను

సంధికి బ్రిటను యత్నము

మలయా గవర్నరు ప్రకటన

బ్రిటను ఫలితమేమైనను గట్టి కృషిచేయును

హిట్లరు నోడించుట ప్రధానలక్ష్యం

సింగపూరు, జూలై 15:—

చైనా జపాను దేశములకు సంధి కుదుర్చుటకు బ్రిటిషు ప్రయత్నములగూర్చి సేటిరాత్రి బ్రాడ్ కాస్టుద్వారా మలయా గవర్నరు సర్ డఫ్లు కూపర్‌గారు ప్రకటించిరి —

వారు గావించిన కొన్ని ప్రతిపాదనలను బ్రిటిష్‌వారు జపానున కందజేసి రాయబారముల గావించుచున్నారు. చైనా-జపాను దేశములు రెండింటికి గౌరవప్రదమగు సంధి ఏర్పడునట్లు చేయుటకు, ప్రాచ్యదేశములందు యుద్ధము నంతమొందుటకు ఇట్టివారి బ్రిటిషువారికి ఒకస్వకు అవకాశము గలదు చైనా, జపాను దేశములు ఒండొకరు కొట్లాడుకొనుటకు చాలా విచారించుచూ ఇంత పరిక్షోభసమయముగ తలంచుచున్నది. ఈ రెండు దేశములకు తిరిగి సుహృద్భావము నెలకొనునటులు బ్రిటను తీవ్రయత్నములు గావించగలదు ఈ సంధి యత్నములలో ఫలితమేమైనా ప్రపంచచరిత్రలకు వాటి జర్మనీని ఓడించుటకు యెంతమాత్రము పుపేక్షింపరాదు. బ్రిటనకు యిరిగుగ యెట్టి ప్రియమైన కోర్కెలున్నా జర్మనీని పట్టుబెట్టుటకు గాను కొంతకొలదు వాటినన్నిటిని వదులుకుట శ్రేయస్కరము. (రూటరు

త్వరలో మనము చిక్కులపాలయ్యెదము

ఐరిషు రక్షణ మంత్రి ప్రకటన

లండను, జూలై 14:—

త్వరలో మనము చిక్కులపాలు గా కలము. గాని ఇప్పుడు మనము భీతిచెందరు. భగవత్సేవయందు మన మన్నప్రజల శౌర్య ధైర్యసాహసములచే దరిశేరగలము అని పెడబ్లిన్‌లో జరిగిన టింగ్ మీటింగులో ఐరిషు క్షణమంత్రి ఆలికిన్‌గారు మాట్లాడుచు చెప్పిరి. ప్రతిపాదుడు తన ప్రాంతిలు ఏనిమిషము దైవ పోరాటమునకు సిద్ధమగా గలదని ఎంచి, మన సైన్యములకు ప్రతిబంధక కార్యములు చేయుట గాని శత్రువులకు తోడ్పడుట గాని చేయరాదు. రేడియోద్వారా మాట్లాడు ఐరిష్ ప్రముఖుల గొంతుకలతో ప్రజలు పరిచయము గలిగి యుండవలెను శత్రుప్రచారమును గమనించి వివేకక్షణ గలిగి మోసపోకుండ నుండవలెను.

(రూటరు)

అమెరికాలోని యూరోపియన్ రాజ్యములు

అమెరికా రాజ్యముల సమష్టి రక్షణ

న్యూయార్కు, జూలై 14:—

యూరోపు ఖండములోని జర్మనీచే జయింపబడిన ఫ్రాన్సు హాలండు మున్నగు దేశములకు అమెరికా ఖండములో కొన్ని రాజ్యభాగములు గలవు. ఈ యూరోపియన్ రాజ్యములు అమెరికా ఖండములోని స్వతంత్రరాజ్యములచే రక్షింపబడి, పరిపాలింపబడవలెననియు, అమెరికా ఖండములోని 21 స్వతంత్ర రాజ్యములు కలసి ఈ రక్షణ బాధ్యత వహించవలెననియు, న్యూజాత్రిక్యువారు ఒక సలహా సూచించిరి. అమెరికా సంయుక్త రాష్ట్రప్రభుత్వము గూడ సుముఖులై యున్నారని తెలియుచున్నది. ఈ విషయమై జూలై 20వ తేదీ హవానాలో సభ జరుగును అసభకు అమెరికా సంయుక్త రాష్ట్రప్రభుత్వ విదేశాంగమంత్రియగు కార్డెల్‌హల్ గారు పోవుచున్నారు. (రూటరు)

ప్రభుత్వ ఆహారపదార్థ నిలువ

కొట్టులకు నిప్పుటించుట

ఐరిష్ స్వతంత్రవాదుల చర్యలమూలంగా అపారనష్టము

బెల్ఫాస్ట్, జూలై 14:—

ఐరిష్ విప్లవవాదులకి సంబంధించిన ఉద్యమ పాలకులవారు ప్రభుత్వ ఆహారపదార్థ నిలవ కొట్టులకు నిప్పుపుట్టించిరి దీనివలన అపారనష్టము సంభవించినదని తెలియుచున్నారు. (రూటరు)

జర్మనీ, ఇటలీ, జపాను సైనిక ఒడంబడిక

బ్రిటనువైజర్మను దెబ్బతీసే సమయం దీనికి ముహూర్తం

నిచినిచీ సింబన్ అను జపాను పత్రిక సూచన

టోక్యో, జూలై 14:—

'జర్మనీ, ఇటలీ, జపాను దేశములు కలసి, సైనిక ఒడంబడిక గావించుకొనుట జపానుకు ఉత్తమ రాజనీతిలక్షణము' అని నిచినిచీ సింబన్ అను జపాను పత్రిక తెలుపుచున్నది. ఇంకను ఇటుల తెలుపుచున్నది:— దక్షిణ ప్రాంతములలో జపాను నిర్ణయించుకొన్న స్వతంత్ర పద్ధతి నవలంబించుటకు కూర్పు ఆయుధాలలో అర్థికసామ్యము చేకూర్చుకొనుటకు ఈ ఒడంబడిక తోడ్పడగలదు. జర్మనీ సోవియటు రాజ్యముల ఒత్తిడికి ఇంకా వాడి పడకుండ ఒడంబడిక చేసుకొన్నట్టుల సోవియటుతో మనము యుద్ధములో జపాను మంచి మాట చేసుకొనవలెను. జర్మనీ బ్రిటనుపై బాగా దాడితీయ మొదలుపెట్టినప్పుడే సైనిక ఒడంబడిక చేసుకొనుటకు తగిన సుముహూర్తము. దక్షిణ ప్రాంతముల తమ వ్యవహారపద్ధతిని జపాను ఎట్టి పరిస్థితులలోనైనా నిశ్చయముగా సాగించుటకు అవసరమైనచో జోక్యమునకు గడంకవలెను. ఈ సందర్భమున అమెరికా సంయుక్త రాష్ట్రములతో జపానుకు గల సంబంధములు మరి తెచెడినా జంకరాదు. (రూటరు)

స్వతంత్ర దేశముల ఐక్యము

క్లారెన్స్ స్ట్రీట్ గారి ప్రకటన

న్యూయార్కు, జూలై 15:—

'వ్యామిష్టము' అనుపుస్తకము అధిపతియగు క్లారెన్స్ స్ట్రీటుగారు తమ ప్రతిపాదను విపులపరచుచూ అ. సం. రాష్ట్రములు, బ్రిటిషుదీవులు ఐర్లండు, ఆస్ట్రేలియా, న్యూజిలాండు దక్షిణ ఆఫ్రికా రాజ్యములు ఒకదానినొకటి ఆధారపడి స్వతంత్ర దేశముల ఐక్యమండలి స్థాపి చవలసిన అవసరమును న్యూయార్కు టైమ్సుపత్రికలో ఒక పూర్తిపేజి ప్రకటన గావించిరి. అ. సం. రాష్ట్రములకు, బ్రిటిషు సామ్రాజ్యమునకు గల సంబంధమును శాశ్వతమొనర్చుటకై ఈ యుద్యమము ప్రారంభింపబడినదని ఆయన తెలుపుచున్నాడు (రూటరు)

ఇంగ్లండు ఆగ్నేయ, నైరృతి ప్రాంతములపై శత్రుదాడులు

1 మనిషి కొద్దిగా గాయపడినట

లండను, జూలై 15:—

బ్రిటిషువిమానశాఖవారు కీర్తింది ప్రకటన గావించుచున్నారు. ఇంగ్లండు ఆగ్నేయనైరృతి ప్రాంతములలో రాత్రి శత్రువిమానములు తీరమునగాలివచ్చి, విడిపిడి ప్రదేశములపై బాంబులు వేసెను ఒక్కమనిషి మాత్రము గాయపడెను హెచ్చు ప్రమేయములేదు. (రూటరు)

అమెరికా విమర్శ

న్యూయార్కు, జూలై 15:

"బ్రిటిషుశక్తి పలుకుచున్నది" అను శీర్షికతో న్యూయార్కు టైమ్సుపత్రిక చర్చిలు ఉపన్యాసముపై యిట్లు వ్రాసెను:—

"మన్మ చర్చిలు గావించిన ఉపన్యాసం బ్రిటిషుప్రజలు యిదివరకు కలయుంటారు. స్వాతంత్ర్యప్రజలు స్వతంత్రంగా నుండుటకు ఎట్టి కష్టాలయినా పడుటకుగల స్థిరసంకల్పము అందగపడుచున్నది."

హెరాల్డుట్రిబ్యూను యిట్లు వ్రాసెను:— దీనిపోతామనే భయం ఎన్నడు లేదు. ధైర్యసన్నగిల్లినవారు యీ ఉపన్యాసంతో ధైర్యతెచ్చుకొనగలరు. ఇంతవరకు యుద్ధదెబ్బ ఎగసిన ప్రదేశములోనుండి ఎగతాళిచేయువారికిది ఇంపు కంపుగ నుండును" (రూటరు)

శత్రుదాడి నెదుర్కొనుటకు ఐర్లండు సర్వాయత్తము

ఐరిషు ప్రజల వుత్సాహము

లండన్, జూలై 14:—

డబ్లిన్: ఐరోపా యుద్ధఫలితములు ఐర్లండు శాంతముతో పరికించుచున్నదిగ కాని శత్రువు సముద్రమునై వండివచ్చినగాను, ఆకాశమునైనను దిగివచ్చినగాను, ఎటువండివచ్చినగాను సర్వాయత్తము చేసినది. విమానముల నుండి పైన్యములు దింపి ఎదుర్కొనగతగిన సన్నాహములు చేసెను. శత్రువిమానములు నేలపై దిగుటకు చాల ప్రదేశములు గలవు శత్రు సైన్యము ఏదేశమునదిగ్గినా ఐర్లండు నాకాశ్రయముల దెబ్బతినిచే చేరదు. అన్ని ముఖ్యకేంద్రములందును స్థిరగుణ సిద్ధముగ నుంచబడినవి. ఇ జనీను సైనికశాఖలో అదనముగ చేర్చిరి. స్వాధీనే శత్రుదాడి నెదుర్కొనుటకు ఐర్లండు కొప్పుసైన్యమును తయారు చేసుకొనగలదు. రక్షణకు తాలస్థ్యమునకు ప్రజలెల్లవేళల ఉత్సాహమును గనుపరచుచున్నారు. (రూటరు)

పంజాబు శాసనసభా రహస్యసమావేశము

ప్రజాశాంతి విద్రోహులను పట్టుకోవలెను

లాహోరు, జులయి 15:—

నేడుదయము పంజాబు అసెంబ్లీశాసనసభ సమావేశమైనది. నేటి శాసనసభా వ్యవహారములు రహస్యముగా జరుగవలెను తీర్మానమును ప్రధాన మంత్రి సర్ సికందరుహయ్యాతు ఖాను గారు ప్రతిపాదించిరి తీర్మానమునకు 91 మంది అనుకూలురు, 48 మంది ప్రతికూలురు అగుటవల్ల తీర్మానము ఆమోదింపబడెను భారతదేశంలోని శాసనసభ లేవియు నిదివరకు రహస్యసమావేశములను జరిపియుండలేదు. యిది మొదటి సారియు.

ఈ రహస్యసమావేశములో ఈ క్రిందితీర్మానము మంత్రివర్గము వారి చే అధికారపక్ష తీర్మానంగా ప్రతిపాదింపబడును.

భారతదేశంలో పంజాబురాష్ట్రం యుద్ధమంత్రంలో ఆకువుపట్టువంటిది గనుక, భారతదేశ సైన్యంలో ఎక్కువమంది పంజాబు ప్రజలు కావటంచేతను భారతదేశ శాంతిరక్షణ వ్యాపారపరివాలం చాలా ముఖ్యారపరమైనదగుటవల్లను ప్రజాశాంతికి భంగము కలుగజేసి విద్రోహులను కనిపెట్టి జాగరూకత వహించుట మిక అవసరమైనప్పుడు అట్టివారిని దుడిపించుటకు పంజాబుప్రభుత్వమువారు అవలంబించదగిన చర్యలను యీసభవారు ఆమోదించివున్నారు. (అ. ప్రె.)

* * *

లాహోరు, జూలై 15:—

పంజాబు అసెంబ్లీ సర్ ఫజాలుద్దీను గారి అధ్యక్షతను 10 గం. సరిగ సమావేశమయ్యెను. ఇటీవలనే అరెస్టు చేయబడిన ఐదుగురు కాంగ్రెసు శాసన సభ్యులను రాకుండ అడ్డంకపరుచుటకు ప్రేక్షకులకు టిక్కెట్లు మువ్వందున గాలరీ లన్నీ ఖాళీగా నున్నవి. ఒక రహస్యసమావేశంగా మారునంతవరకు పత్రికా ప్రతినిధుల నుండనిచ్చిరి.

ప్రతిపక్ష పక్షంవారు కోరినను కాంగ్రెసు సభ్యులను (అరెస్టయిన వారిని) రానిచ్చుట కనుమతించలేదు రహస్య సమావేశం జరుగవలెనని ప్రధాని గావించిన తీర్మానానికి సవరణలు సూచింపబడెను. కాని అధ్యక్షుడు వాటిని నిరాకరించెను. తానిదివరకు గావించిన నిర్ణయంపై చర్చ యుండరాదని. పాంమెంటు సభ్యుడు ప్రకాశం ప్రకాశం సభలో ప్రత్యేక రగుపడినచో చెవులు పోవలెనని అధ్యక్షుడు ఉత్తరువు చేసెను. నేనాపద్ధతి అనుసరింపను. ప్రధాని ప్రతిపాదనపై చర్చ యుండరాదని అధ్యక్షుడనెను. (అ. ప్రె)

అ. భా. కాం. సంఘ సమావేశం

పూనాలో యేర్పాటు

పూనా, జూలై 14:—

పూనాలో కొత్తగా కట్టించబడిన కాంగ్రెసు భవనంపైడాబామీద పక్క పందిరివేసి వారిలో భారతి కాంగ్రెసు సభను జరపడానికి మహారాష్ట్రీయ కాంగ్రెసు సంఘంవారు నిశ్చయించారు. ఈపని వారంరోజులలో పూర్తి అవుతుంది సభ్యులకు బసలను యిరివరకే యేర్పాటు చేశారు. (అ. ప్రె)

1500 మంది కూర్చోవచ్చు

కాంగ్రెసు భవనం పైడాబామీద స్థీర్ణం 600 చదరపు అడుగులు. దానిమీద వేయబడే పందిరిలో 1500 మంది కూర్చోవచ్చు. ఈ నెల 27 వ తేదీన భారతి కాంగ్రెసు సంఘసభ ప్రారంభమవుతుంది. కాంగ్రెసు భవనానికి ఎదురుగ్గా ఖాళీస్థలంలో పెండాలువేస్తే జనసమ్మర్దం చాలా అధికమవుతుందని ఆ ఆలోచనను మానుకున్నారు. ఈ సభకు 600 కంటే హెచ్చుమంది రారు. కాంగ్రెసు సంఘ ప్రస్తుత 350 మందిలోను 200 మంది మద్రాసే వస్తారు మహారాష్ట్రం, బొంబాయి, కర్నాటకం, గుజరాతు రాష్ట్రాలనుంచి కాంగ్రెసువారు యింకో 200 మంది వస్తారు. ప్రేక్షకులకి టిక్కెటు ఖరీదు 25 రూపాయలు యేర్పరిచారు గనుక హెచ్చుమంది ప్రేక్షకులు రారు. ఆసోసియేటెడ్ ప్రెసు, యునైటెడు ప్రెసు, ఫ్రీప్రెసు మొదలైన న్యూసు ఏజెన్సీల విలేఖరులను రానిస్తారు. యితర రాష్ట్రాలలోను బొంబాయి రాష్ట్రంలోను ముఖ్యమైన ప్రతి దినపత్రికకు ఒక విలేఖరిని మాత్రమే రానిస్తారు. ఈ పత్రికలవారు ముందుగా సన్మానసంఘం వారికి వ్రాస్తే వారు పాసులను పంపుతారు. ఈ పాసులు చేరితేగాని వారు తమమమ పట్టణాల నుంచి విలేఖరులను పంపరూడదు. కాంగ్రెసు భవనానికి ముందున్న ఖాళీస్థలంలో టెంటులను కట్టిస్తారు ఆ ఆవరణలో గుడారాలను పెట్టుకోవడానికి అను మతిస్తారు ఈతీరున ఒక ప్రదర్శనమునుకూడా యేర్పాటుచేస్తారు ఈ ఆవరణలో పత్రికల విలేఖరుల బసలవుతాయి. దీనిలో తాత్కాలికంగా టెలిగ్రాపు టెలిఫోను కార్యాలయాలను యేర్పరచ వలసినదని ఆశాఖల వారిని కోరారు. దీనిలోవున్న పంకోణ చతురస్రంలో కాంగ్రెసు ధ్వజస్థంభ ప్రతిష్ఠ జరుగుతుంది. ఈ చవుకులో రోజూ సాయంకాలం వుదయం నాయకులు ఉపన్యాసాల నిస్తూవుంటారు. దీనిలోపలికి రానోరేవారు టిక్కెట్లను కొనాలిగాని వీటికరీదు చాలా తక్కువగానే వుంటుంది. (యూ. ప్రె.)

బ్రిటను ఆత్మరక్షణ సన్నాహములు

అపూర్వమైన సైన్యం, నౌకా, విమానబల సంపత్తి

హిట్లరుదండయాత్రా ప్రయత్నముల మార్చుకొనవలసియుండును

ఫ్రాన్సు పునరుజ్జీవన ప్రతిన

చర్చిలుగారి రేడియో ప్రసంగము

(రూటరు)

లండను, జూలై 14:—

బ్రిటిషు ప్రధాని చర్చిలుగారు ఇవాళ సాయంత్రం ఈ రేడియో ప్రసంగమునందు ఇట్లు చెప్పిరి:—

ఫ్రెంచి నౌకాదళమునై ఇక చర్య లేదు

గత రెండు వారాలలో బ్రిటిషు నౌకాదళము మిగిలియున్న జర్మను నౌకాదళమును ముట్టడి కియాలు, ఇటలీ నౌకాదళమును తరుముటకాక, యుద్ధకాలమునకు మాత్రము ఫ్రెంచి నౌకాదళములోని పెద్ద జాబితాను నిష్ప్రయోజన కరముగా చేయవలసిన విచారకర కార్యమును విధిలేక చేయవలసి వచ్చినది. ఈ పెద్దజాబితాలు కాంటినీలోరైలు బండిలో పంతికము చేయబడిన యుద్ధ విరమణ మరతుల ప్రకారం నాజీ జర్మనీ అధికారం క్రింద ఉంచబడి యుండును. ఈ నావలు హిట్లరుకు బదిలీ అయినచో, అది బ్రిటనుకు, యూరోపు నేటన్సుకు కూడా ఉపద్రవకరముగా నుండెడిది. అందువల్ల, మేము వ్యవహరించిన రీతిగ తప్ప, అది తీక్షణమే, చేదే గత్యంతరము లేక పోయింది. మనస్సుకు ఆరామ సంతోషించే ఆపని ఇప్పుడు పూర్తి అయింది. దీనిబాట్టు అసే యుద్ధనావ ఇంకా పూర్తికాకపోయినా మొరాకోలో ఒక లేవులోనున్నది. టూలాన్‌లోను, ప్రపంచమంతటా విచిత్ర ఫ్రెంచిరేవులలోను, కొన్ని ఫ్రెంచి యుద్ధనావలు ఉన్నవి. ఇవి మన నౌకాదళాధిక్యమును తగ్గి చగల శక్తిగలిగి గాని స్థితియందు గాని ఉండజేయు. అందువల్ల, జర్మనీ, ఇటలీ రేవులకు అవి తిరిగి రావడానికి ప్రయత్నించినంతవరకు, వాటిని మేము ఏవిధంగానూ తొందర పెట్టము. ఫ్రాన్సుతో మనకుగల సంబంధములందు ఈ దుఃఖకరమైన ఘట్టము మనకు సంతోషదాయకమైన జ్ఞాపకము ముగిసినది. అందువల్ల, ఇది ఎప్పుడూ మనం మర్చిపోకూడదు.

ఫ్రాన్సు పునరుజ్జీవింపగలదు

ఇవాళ జూలై 14, ఫ్రాన్సు జాతీయోత్సవ దినము. ఒక సంవత్సరం నాడు చాంపెన్సులోని ఫ్రెంచి సైన్యము, ఫ్రెంచిసామ్రాజ్యము దగ్ధమైనదుచుండెను. నేను వారిని చూచాను. ఈ సంవత్సరములోనే ఏమి రాగలదనో ఎవరు చూచియుండెదరు? ఇక రాబోయే సంవత్సరములలో ఏమి జరుగునో ఎవరు చెప్పగలరు? మానవ విధి త్రోవ్రక్కణసమయమున మనము ధీర ప్రతిజ్ఞతలతో నిలబడువేళ, మనకు సహాయముగ, ఓదార్పుగ, విశ్వాసము (నమ్మకము) ప్రసాదింపబడినది. ఇది స్వయముక్తి నొందిన ఫ్రాన్సు తిరిగి తనఘనతతో, కీర్తులతో ఉప్పొంగుతూ, తిరిగి స్వాతంత్ర్య మానవస్వాస్థ్య రక్షకయోధ దేశముగా నిలిచియుండెడి మరొక 14 వ జూలయి మనలో ఇప్పుడుండేవారు కొరయినా కన్నులారా చూడగలరని నా నమ్మకము. నేను గొంతెత్తి చాటుచున్నాను. ఆ దినము తప్పక రాగలదు. ఆనోదయమున, వారు ఎక్కడుండినా రవబ్లి జనియమై ఆశాతాపులుగాని ఫ్రెంచి స్త్రీ పురుషులు ఫ్రాన్సు అర్థము చేసుకొని ధైర్యతో చూడగలరు. ఈలోగా నిండలతో మనము కాలమును, ఊపిరిని వ్యర్థము చేసుకొనము. మీరొక స్నేహితుడు సహాయపడు ఉన్నాడనుకోండి. అతడు మీరు కలిసి బ్రహ్మాండమైన పొగబట్టల నెదుర్కొన్నారనుకోండి. మీస్నేహితుడు తల దిమ్మతిరుగి దెబ్బతగిలి పడిపోయి నాడనుకోండి. అతనిచేతిలో నుండి పడిన ఆయుధము మీపాలిటి శత్రువుయొక్క బలమునకు చేరకుండచేయుట అవసరము కావచ్చును. కాని, మీస్నేహితుని మిత్రధర్మమనకే కలకుగాను, యాతనా సంజ్ఞలకుగాను మీరతని పట్ల ఊర్ధ్వ వ్యవహరించనక్కరలేదు. మీరా అదనిబాధను ఎక్కువ చేయకూడదు. అతని ఆరోగ్యప్రాప్తికి మీరు పనిచేయవలెను. బ్రిటను, ఫ్రాన్సుకు మధ్యనున్న ఆశయబంధము ఇంకా నిలిచేయున్నది. ఉద్దేశ ప్రయోజనము అలాగేయున్నది. విజయ మార్గమునకు అవరోధము లేకున్నంతవరకు తప్పని పరికర్తవ్యము ఉండనేయున్నది. ఫ్రెంచి ప్రభుత్వమునకు సాధ్యమైనంతవరకు సదుద్దేశముతో సహాయపడిచేయుచున్న సౌకర్యములను సమకూర్చ మేము సిద్ధంగానున్నాము. శృంఖలాబద్ధమైన ఫ్రాన్సుతో శత్రువుకొనున్నను తమ స్వాతంత్ర్యమును నిలబెట్టుకొను మహా ఫ్రెంచి సామ్రాజ్యభాగములతో వ్యాపారాభివృద్ధి చేసుకొనుటకును వాటి పరిపాలన ఉంగు సహాయపడుటకు మేము సిద్ధముగా నున్నాము. హిట్లరు, అతని చేలపైనను మేము సాగించుచున్న యుద్ధ తీవ్రతలకు లోబడి, మేము పోరాటమును సాగించే నిశ్చయం చూచి ప్రతిఫ్రెంచి హృదయ ఉప్పొంగి, సంతోషించునట్లుగ మేము ప్రవర్తింపప్రయత్నించెదము. ఒక్క ఫ్రాన్సు కాదు, యూరపులోని అన్ని బాధితదేశములు కూడా, ప్రతి బ్రిటిషు విజయమును యూరపు మున్నెన్నడు అనుభవించని బానిసత్వమునుండి విముక్తిపొందుటలో ఒక మెట్టు అని భావించుచున్నారనెదము.

మే మొక్కరమే నిలచియున్నాము

అన్నీచూస్తే, యుద్ధము దీర్ఘముగను, కఠినముగను ఉండునని స్పష్టమగుచున్నది. అది యెక్కడకు వ్యాపించునో యెవ్వరూ చెప్పలేరు. ఒక్కటిమాత్రము నిశ్చయము - యూరపు ప్రజలు చిరకాలము నాజీరవాన్యా బోలీషుపాలనకు లోబడుదురు. హిట్లరుయొక్క ద్వేషదౌర్జన్యాధికార మంత్రమునకు ప్రపంచములోంగిపోదు. ఇప్పుడు, మేము ఒంటరిగా నిలచి, నిరంకుశుని బలము, విరోధము ఏమంత చేయగలదో దానిని ఎదుర్కొనవలసి వచ్చినది. భగవంతుని సన్నిధానమున వినయముతో ప్రార్థిస్తూ, అపరాజితమైన మహాకార్యమునకు మేము సేవకవస్తున్నామనే ప్రబోధముతో, మేము మా స్వదేశాన్ని జరుగగలదన్న దండయాత్రనుండి రక్షించడానికి సిద్ధంగా నున్నాము. మేము ఒక్కరి మే పోరాడుచున్నాము. కాని మా ఒక్కరికాకే పోరాడుటలేదు. మానవాభివృద్ధిని గురించిన హక్కు పత్రముల పవిత్రస్థానము దుంచబడి, క్రైస్తవ నాగరకతకు అత్యంత ముఖ్యమగు ఈ గొప్ప బలిష్ఠనగరములో సముద్ర మహాసముద్ర వలయితమై, నౌకాదళము అధికారము చలాయించుచూ, మా వైమానికుల భక్తి శ్రద్ధలతో రక్షితమైన యీద్వీపము, మేము రానున్నపోరు చలించక ఎదురుచూచుచున్నాము. అది బహుశా ఎప్పుడును జరుగకపోవచ్చు. అది బహుశా యీ వాళరాత్రి జరుగవచ్చును. బహుశా వచ్చేవారం జరుగవచ్చును. తీవ్రమును ఆకస్మికమునైన దెబ్బను ఎదుర్కొనడానికి మనము శక్తిగలవారమని ఎట్లుచూపించగలెనో అలాగే అంతకన్న కఠినతరమైన పరీక్ష, చిరజాలరూపకమైన మనము శక్తిసామర్థ్యము గల వారమని చూపించవలెను ఈ అగ్నిపరీక్ష తీక్షణముగా నుండవచ్చును. లేదా దీర్ఘముగా నుండవచ్చును. ఉభయవిధాలా ఉండవచ్చును ఏమైనాసరే మేమేమి సమాధానపరచుటకు కోగలలేము శాంతి రాయబారములను మేము పంపించము.

మేము కనికరము చూపించవచ్చును, కాని, కనికరము చూపించవలసినదని కోరము.

హిట్లరు నాశనస్నాహాన్ని సూచ్చుకొనవలసి యుండును

అట్లాంటిక మహాసముద్రమునకు అవతలి వైపునుండి సానుభూతితో చూచువారును, యూరపులో ఇంకా యుద్ధగ్రస్తముకాని దేశములలో ఆందోళనతోనున్న స్నేహితులును, మానసంపత్తిని తలిపికొనలేక, మానిశ్చయమును తలుపు కొనలేక, నాజీయుద్ధ యంత్రపిశాచ పక్షులచే నిన్నాజయుము, కొన్నివారాలలో, కొన్నిదినాలలో చీలిపోలేలై పోవుటను చూచి మేము మిలిచి బయట పడగలమా అని సంశయముతో నుండుట నాకు సులభముగా బోధపడుచున్నది. కాని, తనదేశానికి ఎంత సంకల్పశక్తి కలదో అంత సంకల్పశక్తి ఏదేశమున్నూ ఇంతవరకు హిట్లరును ప్రతిఘటించి యుండలేదు. కూలిన దేశాలలో అనేకములు పసుబలముచే పడగొట్టబడక పూర్వము కుట్రలచే విమపూరితములై యుండినవి. మైండే దెబ్బ తగులుటకు మున్నుగ లోపలనుండి చెడిపోవుచు ట్లొనర్చబడినవి. అటుకొనున్న, ఫ్రాన్సుకు, ఫ్రెంచి సైన్యమునకు, ఫ్రెంచిప్రజలకు, ఫ్రెంచి ప్రజానాయకులకు సంభవించినదానికి మీకేమి వేరే సమాధానం ఏమి చెప్పగలరు? కాని, మా యీ దీవిగడ్డలో, మేము మంచి ఆరోగ్యముతో, మంచి గుండెతో నున్నాము. జర్మనీ ఇరుగుపొరుగు దేశాలను నాశనముచేయడానికి శాస్త్రీయంగా వివరంగా ఏర్పాటులను ఎట్లు హిట్లరు సిద్ధపరచినది మనకు తెలుసు. పోలెండు గురించి అతడు ఏర్పాట్లు చేసుకొన్నాడు. నార్వేనుగురించి చేసుకొన్నాడు. డెన్మార్కుకు కూడ అతడు ఏర్పాట్లుచేసుకొన్నాడు. శాంతియుతులై, నమ్మకంతో నుండిన దగ్గవారిని వాళనము చేయడానికి అతడు అన్ని ఏర్పాట్లుచేసుకొనియుండినాడు. బెల్జియమును సంగతి కూడ అంతే. ఫ్రెంచివారి చేక్రింద గోయిత్రివ్వి, ఎలా వారిని పరాజయ పొందర్చినది మనము చూచియే యున్నాము. అందువల్ల, అతనికి ముఖ్యంగా ప్రధానంగా శత్రువన్న గౌరవం పొందిన బ్రిటను నాశనానికి అనేక సంవత్సరాలుగా సంసిద్ధ మొనర్చబడుచున్న సన్నాహములుండునని మనము నిశ్చయంగా అనుకోవచ్చును. అయినా నేను చెప్పవలసినదే మనగా, బ్రిటను పెదవంపుమాత్ర సాగించడానికి రెండు నెలల క్రింద హిట్లరు ఏమి ప్లానువేసుకొనియుండినారో, అదంతా నూతన స్థితి కనుగుణ్యంగా పూర్తిగా మార్చుకొనవలసియుండును.

బ్రిటను సంసిద్ధత

రెండు నెలలక్రిందట, కాదు ఇంకా అనేకమాసములక్రిందట, మా ఉత్తమసైన్యమును ఫ్రాన్సులో ఉంచడం మా తొలిముఖ్య బలముగానున్నది. మా అసలు సైన్యములన్నీ మా మందుగుండుసామగ్రి అంతా, మా విమానదళములో ఎక్కువభాగము ఫ్రాన్సుకుపంపి, అక్కడి యుద్ధస్థితిరూపములో నుంచవలసివచ్చినది. ఇప్పుడు అదంతా దేశములోనున్నది. గత మహాసంగ్రామంలోగాని, ఈ యుద్ధములోగాని, మున్నెన్నడు సంఖ్యలందు, విస్తారమునందు, ఆయుధసంపత్తియందు, ఇంతిగొప్ప సైన్యము ఈదీవిగడ్డలో ఉండియుండలేదు. ఆ గొప్పసైన్యము ఈదివిని ఇవాళరాత్రి కాచినిలచియున్నది. ఇవాళరాత్రి 15 లక్షల సైన్యము సాయుధులై యున్నారు. జూను, జూలై ప్రతివారమున్ను వారిని రక్షణము, రక్షణలు, ఘాతశక్తి అమితంగా హెచ్చిపోయినవి. ఇంత కొద్ది కాలములో ఈమార్పు జరిపిన సైనికోద్యోగులు, సైనికులు, సివిలియనులకూడ ఎంతప్రశంసనీయులు చాలదు. ఈఅసలు సైన్యం వెనుక, గాలినుమ్మడి సైనికులను, ఆకొళమునుండి దిసదండయాత్రికులను, మన మధ్యనుండు ద్రోహులను నాశనమునర్చు సాధనము లున్నవి. మనదేశంలో ద్రోహులు ఎక్కువగానున్నారని అనుకొనను, వారికి హాని సంప్రాప్తమగు గాక, వారిని సులభంగనే ముగించుట జరుగును. అసలు సైన్యమువెనుక, స్థానిక రక్షణ వలంటీర్లు, వారిని దేశరక్షకులని పిలుచుట మేలు. అది లక్షల మందికి పైగాఉన్నారు. ఈఉద్యోగులు, వారిలో చాలామంది గత మహాసంగ్రామమునందు పనిచేసి బయటబడినవారు. శత్రువు ఎక్కడ కనబడితే అక్కడ కలియబడి దెబ్బ తీయవలెనని గట్టికోరికతో నున్నారు. దండయాత్రికుడు ఎవరన్నా బ్రిటనకు వస్తే, ప్రజలు పూరకుండెదరు, పాపము, ఇతర దేశాలలో చూచినట్లుగ ఇక్కడ అతనికి లొంగుట జరుగదు.

బానిసత్వముకంటె నాశనము మేలు

ప్రతి గ్రామము, ప్రతి పట్టణము, ప్రతినగరము, రక్షిస్తాము ఈ విశాలమైన లండను నగరము వీధివీధికి పోరాడినట్లయితే మహా శత్రుసైన్యము నంతా స్వాహా చేయగలదు. ఈ మా లండను సులభంగా నీచంగా బానిసత్వమునకు లోబడుట కంటె బుగ్గి అయిపోవు, నాశనము కావడం మేలు అని భావిస్తాము ఈ సంగతులు, మా ప్రజలకు నా ఉద్దేశ్యం తెలిసి, వారికి నమ్మకం కలుగజేయడానికిగాను చెప్పవలసియున్నది.

విమాన చర్యలు

ఈ వారం బ్రిటిషు విమానదళమునకు, అందులో పోరాటశాఖకు, గొప్పగా నుండింది. పూసెలులో మన కొన్వాయీలను అల్లరిపెట్టి చూచిన జర్మను విమానములలో అయిదింటికి ఒకటి కెక్కువగా అవి తూల్చివేసినవి. ముందు జరుగబోవు మహాయుద్ధములకు ఇది ప్రాలిపడిక పద్ధతులు మాత్రమే. కాని, పోరాటము ఇంకా విస్తరించి, దేశములోనికి వ్యాపిస్తే ఇంకా ఎక్కువ సాధించగలమని ఆశిస్తున్నాము. ఇప్పటికి కలిగిన ఫలితముల గురించి మనము అత్యధికి చెందవలసిన కారణము నాకేమీ కనబడలేదు. అన్నిటిని ఆవరిస్తూ, వేయుసాయిరనావలు శ్వేతపతాకముక్రింద నడుచు రాజనౌకాదళము యొక్క మహత్తర శక్తియున్నది. యిది సముద్రములపై కాపలా కాయుచున్నవి. ఈ నౌకాదళము సామ్రాజ్యములో ఏ భాగమునకు ఉపద్రవము కలుగనున్నా అక్కడికి సిద్ధంగా వెళ్లగలదు. నూత్న ప్రపంచముతో మన రాకపోకలను తెలిపి యుంచగలదు. పోరాటము గాఢముకొద్దీ, ఆ నూత్న ప్రపంచమునుండి యెక్కువ సహాయము రాగలదు.

యుద్ధస్వరూపము మారగలదు

యూ-బోట్లు, విమానములు పదిమాసములు మన వాణిజ్యముపై దెబ్బతీసినా కూడా, ముందెప్పుడున్న దానికంటే ఎక్కువగా మనకు ఆహారపదార్థ నిలవకుండుటయు, యుద్ధప్రారంభమునకంటె ఇప్పుడు మన పతాకక్రిందనే వందలాది విదేశనావలపంగతి అటుంచి, మన నావలు ఎక్కువగా నుండుట విశేషముకాదా? దీన్నిగురించి నేనెంతకు ప్రస్తావిస్తున్నాను? ప్రయత్నముగాని జాగరూకతగాని సడలింపవలెననికాదు. అందుకు నూరు ఇది ఇంకా ద్విగుణీకరింపవలెను. వేసంగికేగాక, శీతాకాలమునకును, 1941 కేగాక, 1942 కు కూడ మనము సంసిద్ధము కావలెను. అప్పుడు, ఇంతివరకుండవలసివచ్చిన ఆత్మరక్షణ విధమునగాక, యుద్ధము వేరేస్వరూపము పొందగలదని నానమ్మకము.

దేశం, ప్రజ, ప్రభుత్వ ఐకమత్యము

మనబలవివరములు, మనము సమకూర్చి, అధీనమందుంచుకొన్న సంపత్తి వీటిని నేను మాట్లాడుటకు కారణము మంచిపక్షము నిలిచియుండగల బలమును కూడ గలదనిచూపించుటపరి; మనము చీకటిలోయలో కష్టపడుచున్నా దూరాన మెట్టమీద నున్న సూర్యరశ్మిని చూడగలము, అని తెలుపుటకే రాజ్యంలో అన్నిపక్షములు అన్నిమతములు అన్నివర్గములు, గుర్తింపతగిన ప్రతిశాభిప్రాయములకు ప్రతినిధులుగల ప్రభుత్వానికి పెద్దగా నేనున్నాను. మనపురాతన రాజకీయ కిరీటము క్రింద చేరి నిలిచియున్నాము. మన్ము స్వతంత్ర పార్లమెంటు, స్వతంత్ర పత్రికాబృందము బలపరచుచున్నది. కాని మన్ము ఐక్యపరచి మాకు ప్రజాగౌరవమును నిలకడగాయిచ్చే అంశమొకటి యున్నది. అది ఎక్కువగా తెలియవచ్చుచున్నట్లు, వాటిని సహించడానికి, విధించడానికి అఖరువరకు పోరడానికి సంసిద్ధులము రాజుగారి ప్రభుత్వియులో మాకు ఐక్యము నిచ్చు అంశము అది.

ప్రజాయుద్ధము

ఇలాంటి కాలములలో, జాతులు తమ స్వాతంత్ర్యమును రక్షించుకొనవలవు. ఆ విధంగానే, మనకు అప్పగించబడిన పక్షమును సమర్థించగలవు కాని, ఇప్పుడు, ప్రపంచములో ప్రతిచోట ఉండే బ్రిటిషు జాతియొక్క మొత్తం జీవితం, బంధనము, మనతోచేరిన ప్రజలందరిపైనను, ప్రతి దేశంలో మన మంచికోరే వారందరిపైనను ఇప్పుడు అంతా ఆధారపడియున్నది. అందరును పగలు రాత్రి తమ సామర్థ్యమైనంతా చేయాలి, ఇవ్వగల దంతా యివ్వాలి. అంతా ఒడ్డవలె, ఆఖరువరకు అంతా భరించవలె. ఇదేమి సైన్యనాయకుల, రాజకుమారుల, రాజవంశముల, జాతీయాశయ యుద్ధముగాదు, ఇది ప్రజల యుద్ధము, పక్షముల యుద్ధము. ఈ యుద్ధములో విశ్వాసంగా సేవజేసేవారు అసంఖ్యాకులుగా ఈ దేశంలోనే వున్నారు. కాని వారి పేర్లు తెలియరావు, వారి సాహసకార్యములు లిఖింపబడవు. ఇది అజ్ఞాతయోధుని యుద్ధము. కాని, ప్రతివారు చలింపని విశ్వాసముతో కప్పతమ ధర్మము నిర్వర్తించినయెడల, మనయుగము నుండి హిట్లరనే పెనుభూతము తొలగిపోగలదు.

అని చర్చిలుగారు తమ ఉపన్యాసము ముగించిరి.

కెనడాలో ఉత్సాహము

అట్టావా, జూలై 14:—

చర్చిలుగారి ప్రసంగము కెనడా అంతటా విన్నారు. ఎప్పటివలెనే, వారిమాట కెనడీయులకు రసాయనముగ నున్నది. విశ్వాసపూరితమైనవారి హక్కు వారిని ఉత్తేజితులుగ జేస్తే అంత్య విజయమునందు వారి నమ్మకమును దృఢపరచినది.

అమెరికాలో

వాషింగ్టను, జూలై 14:—

చర్చిలుగారి రేడియో ప్రసంగమును దేశమంతటా అమెరికనులు ఆందోళనా పూర్వక శ్రద్ధలో విని, యుద్ధస్థితిమును గురించి అతడు, బ్రిటిషుప్రజలు పూపుచున్న గట్టిపట్టుదలను మెచ్చుకొనిరి. బ్రిటను మంచి ఆరోగ్యముతో మంచిసంకల్పంతో నున్నది. ఫ్రాన్సువలె లోపలినుండి దెబ్బతిబోదు అని అతడు చెప్పిన నమ్మకముమాట ఇక్కడ బాగా నచ్చిపోయినది. సైన్యి, నౌకాదళబలముల గురించి అతడు తెలిపిన అంకెలు, విమానదళ జయముల గురించిన సూచనలును అమెరికనులు జాగ్రత్తగా, కృతజ్ఞతతో గమనించారు. యూ బోట్ల విజయముల గురించి జర్మనీ ఇటీవల నమ్మరానివిధంగా చెప్పుకొన్నదాబులకు చర్చిలుగారు నౌకాదళ, ఆహారంగురించి తెలియ సంగతుల పూర్తి జవాబుగానన్నదని ఇక్కడ అనుకొంటున్నారు. ఓరానుయుద్ధ తరువాతి చెప్పినమాటగాబట్టి, అవసరమునస్తే లండనును ఏవిధివెంబడి పీఠరక్షిస్తామని చర్చిలుగారు తెలిపిన దీక్షను మాటకుమాటగా వీణవగట్టి అంగీకరించుచున్నా ఫ్రెంచి ఉపద్రవము తరువాత ఎప్పటికన్నా, చర్చిలుగారి నుత్తం ఉపన్యాసం ఆలోచనాత్మకులైన అమెరికనులకు ఎక్కువ ధయిర్యము నిచ్చినది.

టర్కీలో

ఇస్టాంబుల్, జూలై 14:—

చర్చిలుగారి రేడియో ప్రసంగమును టర్కీలో చాలా శ్రద్ధ చూపించబడినది. ఆ ప్రసంగము అతిని స్పష్టతకు, నిర్భయగమనమునకు దృష్టాంతముగా నుండినది. సంగతులు యథార్థరీతిగ చెప్పుటలో చర్చిలుగారికి గల నిర్భీకత, సామర్థ్యము అదేసమయమున నిసేనారి ధైర్యమునకు, ఊరూరు సరిపోవుచో, తన విధానము గురించి స్పష్టంగా తెలుపుచూ ఉండడం ఇవన్నీ టర్కీలో కేవల్ అటాటర్కువలె దేశాన్ని విజయానికి నడపగల సరియైన సజ్జనాలని ఇక్కడ అనుకొంటున్నారు. ఇప్పుడు టర్కీలో బ్రిటిషు ప్రతిష్ఠ చాలా ఎక్కువగా నున్నది. యుద్ధములో ప్రతిబ్రిటిషు విజయము, ప్రతిప్రశస్తమైన బ్రిటిషు ఉపన్యాసము పత్రికలలో ప్రాముఖ్యముగా ప్రకటించబడుచూ, వీధులలో ఉత్సాహంగా చర్చించబడుచున్నది.

యుద్ధసామగ్రి బాగా తయారుచేయండి

న్యూజిలాండు ప్రధాని ప్రేజరుగారు బ్రాడ్‌కాస్టువారా ఇట్లు తెలిపిరి.

వెల్లింగ్టన్, జూలై 14:—

న్యూజిలాండు ప్రధాని ప్రేజరుగారు బ్రాడ్‌కాస్టువారా ఇట్లు తెలిపిరి. ఫ్యాక్టరీలంగును వర్క్‌షాపులందును ఇతర స్థలములందును ఉత్పత్తిచేసిన ప్రతి బాంబు సామగ్రియు స్వాతంత్ర్యరక్షణకు మరింతబలము కూర్చివేయగలదు. ఆహారపదార్థములతోపంపిన ప్రతి యోడయు నాజీజయమునకు పెద్ద గుత్తి దెబ్బయే. యుద్ధసాధికి ఇచ్చిన ప్రతి పెన్నీయు స్వాతంత్ర్యవిజయ సాధన మార్గచిహ్నమే. ఇదివరకు మనమెన్నడును చూపించని సమధికబలతో త్యాగములతో ఇకముందు యుద్ధసామగ్రిని కలుపుకొంటము గా! (రూటరు)

ఈజిప్టులో బ్రిటిష్ సేనల విజయము

మాల్టావై ముమ్మారు ఇటలీ విమానదాడి

"ఎస్కార్టు" అను ఫ్రెంచి యుద్ధనావ మునిగెను

కైరో, జూలై 14:—

ఈజిప్టులో మోహేలువద్ద బ్రిటిషు సేనలకు ఇటాలియను సేనలకు పోరాటం తీవ్రంగానే జరుగుచున్నది. బ్రిటిషు సేనలు ఎదరించినిలువగల్గుచున్నవి. సోమాలిలాండులో అబ్బుఘాదిగువద్ద పరిహార్థ ప్రదేశమునకి ఇటాలియనులచే పట్టుకోబడెను.

[illegible] ఇటాలియను సేనలకు నామమాత్రపు తోడ్పాటే మోబారు శ్రేణులకు బ్రిటిషువారిచే చాలాసష్టము కలుగజేయబడెను. కొమ్మాబోకోటకు యీసష్టయిలు పోవుచుండెను.

మెడ్డాపోదను మాట్టూపోదను ఇటలీ విమానాలచే బాంబులు వేయబడెనుగాని ప్రయోజనము లేకపోయెను.

అలెగ్జాండ్రియా, జూలయి 14:—

ఇటలీ విమానాలు నేటి వుదయము అలెగ్జాండ్రియా రేవును సమీపించెను. కాని, బ్రిటిషు విమానాలు వెళ్లి శత్రువిమానాలను తరిమివేసెను.

మాల్టా, జూలయి 14:—

మాల్టాపోదకు నేటియుదయము ఒకమారున నిన్న ముమ్మారును ఇటలీ విమానాలు దండెత్తి వచ్చెను. కాని అశత్రువిమానాలు తరిమివేయబడెను. జననష్టం సాత్తునష్టం ఏమీలేదు.

"ఎస్కార్టు" మునిగిపోయెను

లండను, జూలై 14:—

ఎస్కార్టు అను ఫ్రెంచి కరువు యుద్ధనావ మధ్యధరాసముద్రపశ్చిమప్రాంతమున మునిగిపోయెను. దాని నొక టార్పెడో ధ్వంసించినది. టార్పెడో దెబ్బకు నావ చెడిపోయి మునిగెను. ఇద్దరు నావికులు మరణించిరి.

ఇటలీలో కిరసనాయిలు కరువు

న్యూయార్కు, జూలై 14:—

న్యూయార్కు టైమ్సు అను అమెరికను పత్రిక ఇట్లు ప్రకటించెను:—

ఇటలీయొక్క నావలు కొన్ని లిబియాను సామగ్రిని సప్లయిచేయవలసియున్నవి. లిబియాకు ఇటలీనావలు రాకుండా బ్రిటిషుయుద్ధనావలు అడ్డుకట్టపరచుచున్నవి. మధ్యసామ్రాజ్యములో బ్రిటిషువారికి కిరసనాయిలుగనులు కలవు. ఇటలీ బ్రిటిషు కిరసనాయిలుకు భంగములేదు. ధ్రువంగానేయున్నవి. కాని, ఇటలీకి తూర్పు భాగాలలోని కిరసనాయిలుగనుల సప్లయి ఇటలీకి చేరుటకు ఇటలీ నావలు మధ్యధరాసముద్రములో తిరగజాలవు. అవి బ్రిటిషువారిచే నిరోధింపబడును. జిబ్రాల్టరుకు సెంపల (పడమరగా) నున్న ఇటాలియను నావలు జిబ్రాల్టరు దాటి మధ్యధరాసముద్రంలో ప్రవేశించుటకు వీలులేకుండా జిబ్రాల్టరువద్దనున్న బ్రిటిషు నావలు అడ్డగించును. అందువల్ల ఇటలీలో యీవరకే కిరసనాయిలు కరవు ఏర్పడుట ప్రారంభించినది. (రూటరు)

ఆటలు వృత్తిగా నుండరాదు

ఫ్రెంచిమంత్రి నిశ్చయము

విచీ, జూలై 14:—

యువక, కుటుంబశాఖల మంత్రియగు యుభార్నెగరేగారు ఆటలు వృత్తిగానుండకుండచేయ నిశ్చయించుకొనిరి. ప్రఖ్యాతి కెక్కిన యూదులను తీసివేసి వారిని స్వేచ్ఛ డైరెక్టరుగ నియమించిరి. (రూటరు)

స్వాతంత్ర్యప్రియులకు విజయమగుగాక!

జెక్కు, పోలిషు వీరులకు ఈడెన్‌మంత్రి ప్రియవాక్కులు

లండను, జూలై 14:—

బ్రిటిషు అధినివేశమంత్రి అంథొనీ ఈడెన్‌గారు ఇంగ్లండుచేరిన జెక్కు, పోలిషుసైన్యములకు ఈక్రింది సందేశమంపిరి. మీ సహాయముతో భూమిమీదనూ, సముద్రముపైననూ, ఆకాశమునందునూ, శత్రువులతో పోరాడి విజయము చేపట్ట నిశ్చయించుకొంటిమి. దేశస్వాతంత్ర్యముకై ధన ప్రాణత్యాగ మొనరించిన, జెక్కు, పోలిషు దేశములు తిరిగి మీకు సప్పగించువరకు మా దీక్షను వీడెము. (రూటరు)

న్యూజిలాండుకు అమెరికా విమానం

లండను, జూలై 15:—

హోనోలూలు 27 గురు ప్రయాణీకులను మెయిల్‌టపాను న్యూజిలాండు, (ఆక్లండు) సామియా, న్యూకెలిడోనియాలకు తీసుకొని పోవుటకు నిర్మింపబడిన విమానము నేటివుదయం ప్రయాణమై వెళ్లెను. నౌకా, సైనిక ప్రవీణులు ఈసందర్భమున అచ్చటయుండిరి. (రూటరు)

ఇంగ్లీషు చానెలుపై విమానయుద్ధం

10 జర్మను విమానాలు పడగొట్టబడెను

1 బ్రిటిషు విమానము నష్టమయ్యెను

లండను, జూలై 15:—

గతరాత్రి ఇంగ్లాండు ఆగ్నేయ తీరమీద 5 బాంబులు వేయబడెను. ఒక్క శేజర్మను విమానం వచ్చి చాలా ఎత్తున ఎగిరెను. ఆబాంబులు బ్రహ్మాండంగా ప్రేలెను. ఆ ప్రేలుడు శబ్దమునకు భవనములు గజగజలాడెను. ఒక భవనము యొక్క కిటికీలు బద్దలయ్యెను.

ఇంగ్లీషు చానెలుపై విమానయుద్ధం

లండను, జూలయి 14:

ఇంగ్లాండు ఆగ్నేయదిశను ఇంగ్లీషు ఛానెలుపై గొప్పవిమానయుద్ధము నేటిసాయంకాలము జరిగెను. క్రిందినుండి ఫిరంగులు జర్మను విమానాలపై కాల్చబడెను. ఆకాశ మంతయు ఫిరంగిగుండ్లవర్షముతో నిండెను. గుండ్లుబద్దలై ఆకాశములో తుత్తునియలుగా వెదజల్లబడెను.

జర్మనువిమానాలు మొట్టమొదట ఇంగ్లీషు ఛానెలుమీదకు వచ్చి కొన్ని నావలపైన తైనాతీగానున్న యుద్ధనావలను కొట్ట నారంభించెను. ఒక జర్మను విమానం క్రిందికి పడగొట్టబడగా దానిలోని వైమానికుడు ఆకాశగోడుతో 1000 అడుగుల ఎత్తునుండి సముద్రములోనికి దుమికెను.

ఈ విమానయుద్ధములో వెరశి 10 జర్మను విమానములు పడగొట్టబడెను ఒక బ్రిటిషు విమానము నష్టమయ్యెను- అని బ్రిటిషువిమాన శాఖామంత్రి ప్రకటించెను కాని జర్మనుప్రభుత్వపు ప్రకటనలో పై జెప్పినలెక్క తిరస్కరించబడెను. ఒక్క జర్మను విమానమునూ మాత్రమే నష్టమయ్యెనని యు 10 బ్రిటిషువిమానాలు పడగొట్టబడెనని యు ప్రకటింపబడెను.

ఆదివారం సాయంకాలం జరిగిన విమానయుద్ధము ఒకగంటకాలము పూర్తిగా జరిగెను. 40 జర్మనువిమానాలు ఆయుద్ధములో పాల్గొనెను. క్రిందినుండి ఫిరంగులు ఒక అరగంటకాలము కాల్చబడెను. (రూటరు)

అమెరికాకు బ్రిటిషుపిల్లల వలస

కాలహరణము జరుగకుండుట కుత్తర్వు

వాషింగ్టన్, జూలై 14:—

అమెరికా సంయుక్తరాష్ట్రముల ప్రభుత్వ న్యాయశాఖవారు తలవని తలపుగ అమెరికాకు బ్రిటనునుండివచ్చు పిల్లలవలససందర్భమున రెడ్‌టేపు (కాలహరణము) పద్ధతిని తొలగించుచు వలస సంబంధనల పాటింపకుండ వారిని తీసుకురావచ్చునని యు వుత్తర్వులనిచ్చిరి. 16 ఏండ్లలోపు పిల్లలు ప్రస్తుతమువచ్చి పోరాటము ముగిసినంతనే తమదేశమునకు తిరిగిపోదురనియు తలంపుతో ఇట్లనుమతించుచున్నారు. (రూటరు)

ఆగస్టు ఆఖరుకు 13 వేలపిల్లలవలస కనుమతి

లండను, జూలై 14:—

న్యూయార్కు టైమ్సు పత్రిక వార్త ననుసరించి ఆగస్టుచివరకు 13 వేల పిల్లల జేవచ్చునను నీక్షమును, వీరివలససందర్భమున వలస నిబంధనల పాటింప నక్కరలేదట్లును ప్రభుత్వము వుత్తర్వు ప్రకటించినటుల తెలియవస్తున్నది. (రూటరు)

తల్లులు, పిల్లలు ఒకరినొకరు వీడలేక పోవుట

లండను, జూలై 15:—

లండను, క్రాయిడన్ ప్రాంతములనుండి బ్రైటన్, సౌథ్ పట్టణములకు వచ్చిన 9 వేలమంది పిల్లలను అచ్చటనుండి ఖాళీచేయించిరి. 10 మాసములలో నసెక్సులోవుండే పిల్లలు ఆ ప్రాంతముల కప్పుడే అలవాటు పడుటవల్ల అచ్చటి పెంపుడు తల్లులను పిల్లలును, పిల్లలతల్లులు వీడలేక కన్నీరు కార్చిరి. బ్రైటనులో చాలమంది పిల్లలకు అత్యధికమైన స్వాగత మొసంగబడెను. (రూటరు)

బర్మా-చైనా మార్గము మూయబడునా?

టోకియోలో బ్రిటి

కుష్టు, బొల్లి వగైరా

ప్రమేహపుష్పులు, ఉబ్బసం, ఇవాయి వ్యాధులకు శాశ్వతంగా నిర్మూలన ఇవ్వబడును.
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరిజిల్లా.

:—జాతక ఫలములు:—

జననతేది జననకాల మగుటచే గాని 2 అరక్షరములయొక్క ముద్రలుగాని పంపినచో జాతకపనియొక్క ఆయుర్దాయము, వృత్తి, సంతానము, ఉద్యోగము మొదలగు 24 ఫలములు వారి రు 2-4-0 లకు వి. పి. ద్వారా పంపెదను. ప్రశ్నలకుగాని 1 సంవత్సరంవరకు మాసవారీ ఫలములకుగాని రు 1-4-0 లు అగును.
అకెళ్ల వేంకటశాస్త్రి, గోపాలపురము, (నరసా) తణుకు, తూర్పుగోదావరి జిల్లా

అర్షరసాయనశాల
ముక్త్యాల (కృష్ణా)
మా ప్రసిద్ధౌషధములను ఒకసారి వాడిచూడుడు:
1. అభ్రకభస్మము (అమృతముంటిది)
2. వసంతకుసుమాకరము (ప్రమేహములకు పెన్నిధి)
3. మహాసూతికాభరణము (బాలింతలకు పరమౌషధము)
4. సువర్ణ సుందరరసము (సన్నిపాతములకు సంజీవి)
5. క్షీరబలాతైలము (నాడీరోగములకు విశ్రాంతి)
6. మహా సూర్యావర్తి (పైత్యరోగాలను పారద్రోలును)
ఇంకా పసుస్తాయుర్వేదౌషధములు కొనుడు. స్వయముగా వచ్చిగాని, ఉత్తరప్రత్యుత్తరముల ద్వారాగాని సలహా పొందవచ్చును.
Consulting Physician—
ఆయుర్వేదభూషణ వి. వి.
వేటూరి శంకరశాస్త్రి ఎ.ఎం.ఎస్.

భోజనానంతర సౌకర్యము

అజీర్తి, పైత్యము, పులిత్రేపులు, వాతము, ఇవన్నీ కడుపులో ద్రావకము ఎక్కువగా నుండి అన్నమును అగుగకుండ చేయుటవల్ల సంభవించును.
ఇకమీద ద్రావకాధిక్యతవల్ల కల్గు బాధలను పొందవలసిన అవసరము లేదు. అట్టి బాధ అంటకుండ చిహ్నములు కనుపించగనే రెండుచెంచాల ఫిలిప్స్ మిల్క్ ఆఫ్ మెగ్నీషియా (Phillips' Milk of Magnesia) రెండు ఫిలిప్స్ మిల్క్ తీసుకొనినట్లయిన అధికముగనున్న ద్రావకము ప్రతిఘాతించును. ఫిలిప్స్ మిల్క్ మీ కడుపు తీరు మామూలు స్థితికివచ్చి, ఏ విధమైన బాధ, నొప్పి లేకుండా అన్నము జీర్ణమగును.
ఫిలిప్స్ మిల్క్ అధికపద్ధతిలో కూడ పరిచయమగును. నింపాదిగా మరికొంతదాన్ని వంటిపై రోజులో నుండి తొలగించును. కనుక కడుపును ద్రావకాధిక్యము నేలకుండచేయుటకు మిలకోశయము పెరగకుండ పరిరక్షించుటకు చేయును.
ఫిలిప్స్ మిల్క్ ఆఫ్ మెగ్నీషియా (Phillips' Milk of Magnesia) అందరి కెమిస్టులవద్ద, వ్యాపారస్థుల వద్ద దొరకును. ఇంకా మాటలకు ద్రావకము గా నుండేటట్లు వుండుటకు ఫిలిప్స్ మిల్క్ వాడుడు.
Phillips M. 34 V.

మూలవ్యాధి

ఒక యోగిపుంగవునిచేత దయచేయబడిన అద్భుతమగు ఔషధము.
రక్తము కారుచున్నను, కారకపోయినను, మాతనముగా కలిగినదైనను, చిరకాలము నుండి ఉన్నదైనను పైభాగమునగాని, లోపలిభాగమునగాని, ఎట్టిస్థితిలోనున్నను అర్శ-మూర ఒక్కటి పూసినచో అద్భుతముగా పనిచేయును. బాధ, దురద, మంట, నీరు, పెన్నుదుకొనుట కంటే ఇవన్నీ పోవుట. గూడుదినములు వాడి ఎంతటి యోగంతటి ముదిరిన మూలశంకు గాని, భగందరము గాని శస్త్రచికిత్స లేకయే పూర్తిగా కుదురుట. పరిశోధించినచో, పాము వాడకం చేయుటకు ఆలోచించు రు 2/ (1)
AROGYA SADAN, Durgadevi St. BOMBAY 4

ఘనసారచందిని

ఇది కుటుంబమునకు వజ్రాయుధము—ఎరుపు, తెలుపు, పసిమి, మొదలగు అంటు సంబంధమగు వ్యాధులు, మూత్రము విడిచి ఉండుట, స్త్రీల కుసుమవ్యాధులు—మొదలగు వాటికి ఖాయముగా దివ్యమందు.
కీ॥ 1-8 కు 1-4-0
అర్హులైనవారు చందిని అత్తరు కీ॥ కు 0-8-0
పోస్టేజి ప్రత్యేకము.
(రిజిస్టర్డు) వి. సి. ఏ. అండ్ కంపెనీ,
అత్తరుతయారీదారులు - పెద్దాపురం - సెల్లారుజిల్లా

నెల్లూరు ట్రెజరీ దొంగతనపు కేసు

పోలీసు ఇనస్పెక్టరు, హెడ్ అక్కౌంటెంటు సాక్ష్యము

సెషన్సు విచారణ

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, జూలై 13:—

జిల్లాజడ్జి యైన శ్రీ ఈ. ఈ. మ్యాసుగారి యెదుట నిన్నటిదినమున నెల్లూరుతాలూకా ట్రెజరీ దొంగతనపు కేసు సెషన్సు విచారణ మరల ప్రారంభింపబడి తాసీలుదారైన శ్రీ రామచంద్రారెడ్డిగారిని క్రాసుపరీక్ష చేసిరి. తాసీలుదారుగారు 1-4-40 తేదికి ఒకనెలముందు సైదాపురం ఒక్కనెలకుముందు వగైరా తాలూకా ట్రెజరికి సంబంధించిన కొన్ని కాగితములు పోగొట్టబడియున్నవని తెలిసికొని తనిఖీచేసిరి.

ముద్దాయిల ప్లీడరయిన శ్రీ అప్పారావుగారి ప్రశ్నకు తాసీలుదారుగారు జవాబిచ్చుచు 2-వ తేదీ సాయంత్రము మధ్యాహ్నకరణం జరిపెనను తెరుచుచుండగా తానేమియు ప్రశ్నించలేదని తెలిపిరి.

ప్రశ్న:—2-వ తేది సాయంత్రము అతడు ఇనుపపెట్టెలో యిత్తడి పనుల కేమైన చేతిని నుంచెనా?

జవాబు:—87 నూరు రూపాయిల నోట్లు కట్టియున్న కట్టనే కాక ఇతరనోట్లనుకూడ బయటికి తీసెను.

ప్రశ్న:—మీరు దానికేమియు ఆక్షేపించలేదా?

జవాబు:—లేదు.

ప్రశ్న:—1, 2 ముద్దాయిల నిద్దరిని పనిమంటి నిలిపిన తర్వాత మీ రేమియు ఇంపీరియల్ బ్యాంకుకు పంపలేదా?

జవాబు:—పంపితిని.

ప్రశ్న:—అప్పుడేమైన పైకం తక్కువపడెనా?

జవాబు:—అవును. డబ్బుల్ని ఏడువందలు తక్కువపడెను. (రూ. 1500) డబ్బు ఏప్రిల్ నెల 5-వ తేది వారు పంపబడినది.

ప్రశ్న:—ఆ నష్టమునకు పరిహారము చేసితిరా?

జవాబు:—చట్టప్రకారము, పరిహారము చేసితిని. బ్యాంకుకు పంపబడిన కట్టలన్నియు ముందటి ముద్దాయి చేతనే కట్టబడి అన్నియూ సక్రమముగా నున్నవని ముద్దాయి చెప్పెనని తెలిపెను. కొన్నిగా త్రము పరీక్షింపబడి సక్రమముగానున్నదని తాసీలుదారు చెప్పెను. కట్టలుకట్టుటలోపముండు పక్షాన్ చేతినే అది మామూలుగా ఎంచబడెను. ఇంపీరియల్ బ్యాంకుకుపంపుటకుముందు డబ్బు తాసీలుదారుగారిచే ఎంచబడలేదు. దొంగిలింపబడిన కట్ట కట్టబడియున్నదని తాసీలుదారుగారు తెలిసికొనిరి. వారు చార్జీలో యున్నప్పుడే అనిశ్చితను చేయబడినది.

ప్రశ్న:—ముద్దాయి తాను నేరము చేసినట్లు ఒప్పుకొనెనని మీరు వినియుంటిరా?

జవాబు:—ఒప్పుకొనినట్లు నాకు తెలియదు. రెండవ ముద్దాయి గత 15 సంవత్సరములు నుండి సుపాలీకోర్టులోనే యున్నాడు. ఈ తాసీలుదారుగారియొద్ద గత 8 సంవత్సరములుగా యున్నాడు. అతడు వారు నుండిరి సిబ్బంది తాసీలుదారుగారి పరీక్ష పూర్తియయ్యెను. రెండవ ముద్దాయిని యేమైన తాసీలుదారుగారిని ప్రశ్నించుదురా అని అడిగిరి. అతడు తనకు ఉపయోగమేమియూ లేదని తెల్పెను.

రీ యగ్జామినేషన్:—

పబ్లిక్ ప్రాసిక్యూటరుచే తిరుగా ప్రశ్నింపబడగా, తాసీలుదారుగారు పోలీసుకు రిపోర్టు 2 వ తేది రాత్రి 11 ఘంటలకు పంపెనని తెల్పెను. 1 తేది ఏప్రిలు నెలకు తాలూకా ట్రెజరీలో రూ. 7,30,600 లు జమ యుండెననియు తెల్పిరి.

హెడ్డు అక్కౌంటెంటు పరీక్ష:—

హెడ్ అక్కౌంటెంటు స్వయంపాకుల శ్రీరామమూర్తిగారు. పబ్లికు ప్రాసిక్యూటరుచే ప్రశ్నింపబడగా 1-4-40 కి ట్రెజరీలో జమ, తాసీలుదారుగారు చెప్పినట్లు యుండినదని చెప్పెను. అదియుకాక అచ్చుల 8385 నూరురూపాయలు కట్టనోట్లు యున్నవనియు, అవి 3 వెయ్యి నూరు రూపాయిల కట్టలుగాను; 3 నూరు రూపాయిల చిన్నకట్టలుగాను; 85 విడినోట్లుగాను యుండినవనియు తెల్పిరి. 1-4-40 హెడ్డు అక్కౌంటెంటు, తాసీలుదారుగారు సాయంత్రము 6 30 ఘంటలకు ట్రాన్సిలుగూములోనికి; జమాబందీ అయిన వెంటనే పోయినదనియు తెల్పిరి. హెడ్ అక్కౌంటెంటుగారు కరెంసీ పెట్టె తెరచి 3 పెద్దకట్టలు భద్రపరుపబడి యున్నవని తెల్పిరి. కొంతసేపు అయిన వెంటనే తిరిగి కరెంసీ పెట్టెను తెరిచిరనియు, అది అయినవెంటనే తాసీలుదారుగారు సైఫర్ కోడు యిమ్మని అడిగిరనియు తెల్పిరి. అది ఇనుపపెట్టెలో భద్రపరుపబడియుండెను. హెడ్ అక్కౌంటెంటు దానిని తీసికొని తాసీలుదారుగారికి యిచ్చిరని తెల్పిరి. వారును తాసీలుదారుగారును 5, 6, నిమిషములసేపు సైఫర్ కోడు పనిలోనుండిరని చెప్పిరి. ప్రాసిక్యూషన్ ప్రకారం ఇట్టి సమయములోనే దొంగతనం జరిగి యుండవలయునని తెలియజెప్పిరి.

2 వ తేది సాయంత్రము మరాఠీ హెడ్ అకౌంటంట్‌గారి యొద్దకు కొంతకొఱకును 83 నూరురూపాయలు కోల్లుగట్ట బడియున్నకట్టను తీసికొనివచ్చిరి. దీనికి ముందటి దినమున మరాఠీ రెండునోట్లను పైవానిచేతిలో కిలికిపెట్టెను.

హెడ్ అకౌంటెంటు ప్రశ్నపరీక్ష

ముద్దాయిల తరఫున ప్రశ్నపై సైఫర్ కోడులో ఇనుపపెట్టెలో భద్రపరుపబడి యున్నదనియు, దానివిషయమై ఒకతాలూకా ట్రెజరీ జనరల్ క్లర్కు ఏర్పడినందువలన తాసీలుదారుగారి యిష్టమైనప్పుడు పెట్టెలో నుంచబడెనని తెల్పిరి. వారు పోలీసు ఇన్‌స్పెక్టరుచే 2-4-40 రాత్రి విచారింపబడిరి. క్రాసుపరీక్ష పూర్తికాగానే రెండవ ముద్దాయికి, ప్రత్యేకమైన హెడ్ అకౌంటెంటును ప్రశ్నించుట అని అడిగిరి. అతడు తనకేమియు తెలియదని తెల్పెను.

పోలీసు ఇన్‌స్పెక్టరు పరీక్ష:—

తాలూకా ట్రెజరీ ఆఫీసుదగ్గరగా యున్న రూరలు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరుగారి యొద్ద నుండి 2-4-40 రాత్రి తేదీన (శ్రీ సుప్త, క్లర్కులు ఇన్‌స్పెక్టరుగారికి, దొంగతనము విషయమై రిపోర్టు వచ్చినదని చెప్పి తక్షణమే వారున్నచోటికి వెళ్లిరి. వారు రిసర్వు డివిజనలు ఆఫీసరుగారిని, రూరలు పోలీసు ఇన్‌స్పెక్టరుగారిని, తాసీలుదారుగారిని, హెడ్ అకౌంటెంటుగారిని యిద్దరు ముద్దాయిలను, ట్రెజరీ జరిగిన మార్గాలను చూపెనని తెల్పిరి. ఇన్‌స్పెక్టరుగారు మొదటి ముద్దాయిని 4 4 40 రాత్రి 8 గంటలకు అరెస్టు చేసిరి. రెండవముద్దాయి పారిపోయినందుచే అతనిని అరెస్టుచేయలేదు. 5-4-40 తేదీన సబ్ డివిజనల్ మేజస్ట్రేటుగారిని మొదటిముద్దాయిని బైదులో నుంచుటకు అనుమతి యివ్వవలెనని కోరిరి. అనుమతి ఇవ్వబడెను. రెండవముద్దాయి 7-4-40 ఉదయం 7 ఘంటలకు నవాయిపేట పోలీసుస్టేషన్‌యొద్ద పట్టుకొనిరి. టవుని పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరుగారు అతనిని తీసికొనివచ్చిరి. వానిని డెప్యూటీ సూపరింటెండెంటు, స్టేషనరీ సబ్ మేజస్ట్రేటు మరికొందరుసాక్షులయెదుట ప్రశ్నించిరి.

రెండవముద్దాయి ఒప్పుదల:—

రెండవముద్దాయి, తానును; మొదటిముద్దాయియు కలిసి 1-4-40 తేదిరాత్రి దొంగతనము చేసిరనియు ఒప్పుకొనెను. మొదటిముద్దాయి 1100 నూరురూపాయిల నోట్లుగల కట్టనుతీసి, ప్లాట్‌ఫారమ్‌లోనే, మరుసటి పరిచెవనియు తెల్పెను. వారిపని ఆఫీసులో పూర్తియైనవెంటనే మొదటిముద్దాయి తుండు గుడ్డతో నోట్లకట్టనుచుట్టి కొట్టులోనుండి బయటికి తెచ్చిరనియు తెల్పెను తదుపరి తాను 1 ముద్దాయి యిద్దరు ఆఫీసులోనుండి బయటికివెళ్లిరి. వారు ఇంటికిపోవుచూ, రెండవముద్దాయి మొదటిముద్దాయితో తనకురావలసిన భాగంను తనకిమ్మని అడిగెను. డబ్బుయొక్క వగా నున్నందున, మొదటిముద్దాయియైన యిచ్చెదనులే. అని చెప్పెను అందుచే రెండవముద్దాయి తనభాగం తనకిమ్మని కస్తీచేయుటచే, కట్టలలో నుండి ఒక చిన్నకట్టను తీసియిచ్చివేసెను. దానిలో 100, నూరు రూపాయిలనోట్లుగలవు.

పోలీసువారిచే ప్రశ్నింపబడుటచే 2 వ ముద్దాయి తనవద్ద యున్నట్ట దాచిపెట్టినది భూపుటకు ఒప్పుకొనెను. ఆ ప్రకారమే వాళ్లను పెన్నాటు నదికి అతిసమీపములోనున్న తనకుడిసె వెనుకకు తీసికొనిపోయి కుంకుడు చెట్టుకు క్రిందుగాత్రవ్వి, గుడ్డలోచూపుకట్టియున్న 98 నోట్లను చూపెను. తదుపరి మిగిలిన రెండునోట్లపై ప్రశ్నింపగా అతడు వాటిని అంతోనియను కసాయి వానికి, గొర్రెలవ్యాపారముకొరకు యిచ్చెనని చెప్పెను.

పోలీసు ఇన్‌స్పెక్టరు, రెండవ ముద్దాయిని వెంట పెట్టుకొని మిగిలిన రెండునోట్లు అంతోనియొద్దనుండి తీసికొనుటకుపోవుచుండగా అతిజేరూపల్ పోలీసు స్టేషనుకుపచ్చి పైరెండు నోట్లను ఇచ్చివేసెను.

మొదటి ముద్దాయి ఒప్పుదల:— 8-4-40 ఉదయం పోలీసు ఇన్‌స్పెక్టరు, లాకప్‌లోనున్న మొదటి ముద్దాయి యొద్దకు వెళ్లి, రెండవ ముద్దాయి తెలిపిన విషయమును అతనియొద్ద కొరికిన ధనమును గూర్చియు లక్షరూపాయల దొంగతనము గూర్చియు సలక్షణముగా తెల్పెను. అందుచే మొదటి ముద్దాయి 1-4-40 తేది సాయంత్రము తాను 1000 నూరు రూపాయల నోట్లను కనుపెట్టుకుండి తీసెనని ఒప్పుకొనెను. తదుపరి తాను 50 వేలు రూపాయిలను, రెండవముద్దాయి 10 వేలు రూ తీసికొనెనని ఒప్పుకొనెను. అతడు అడబ్బును పెన్నానదిలో మూడు ప్రదేశములలో దాచియుంచెనని కూడ ఒప్పుకొనెను. రైలు వంతెనకు దక్షిణపు దిక్కుగా సమీపములోనే 351 నూరు రూపాయలనోట్లను ఒకచిన్న జాడీలో పెట్టి పూడ్చితినియు, మరియొక తెరుపబ్బాలో 37 నూరు రూ. నోట్లున్ను, 23 పది రూ నోట్లున్ను, 6 అయిదు రూ నోట్లను పెట్టి రంగని సన్నిధి లేపు సమీపములో పూడ్చితినని ఒప్పుకొనెను.

ట్రెజరీనుండి దొంగిలించినవన్నియు నూరు రూ. నోట్లే. అతడు యెచ్చట చిల్లర తీసికొనినది ప్రాసిక్యూషను వారికి తెలియకున్నది.

రెండవచోట దాచియుంచిన స్థలమునకు కొద్దిదూరములోనే మరియొక డబ్బాలో 139-0-0 రూపాయల నాణెములను పూడ్చియుంచెను. కొంత పావశేషముగా ఆ నాణెములలో కొన్ని దొంగనాణెములని తెలిసినది.

పోలీసు ఇన్‌స్పెక్టరు నాలైవ నుష్టగారు, లక్ష రూపాయలకు గాను రూ 89199-0-0 లు మాత్రము దొరికినవని తెల్పిరి. తర్వాత మొత్తము కు మొదటి ముద్దాయిని 9-4-40 తేదిన ప్రశ్నింపగా అతడు 4 నూరు రూపాయలనోట్లను, ఒక కంసాలివానికిన్ని, మరి రెండు నోట్లను మరియొక కంసాలివానికి సగలుచేయుమనియు చెప్పనని తెల్పెను. పోలీసు ఇన్‌స్పెక్టరుగారు యీ 6 నోట్లను ఆ దినమే పట్టుకొనిరి. ఇప్పటికి యింకను మొదటిముద్దాయియొద్దనుండి 201-0-0 రూపాయలసియున్నది

విచారణ ఈ దినమునకు ముగిసెను. (స్వ.వి.)

కీ॥ శే॥ వేదాంతం కమలాదేవిగారు

సుప్రసిద్ధ దేశసేవక దివికేగెను

(స్వకీయవిలేఖరి)

కాకినాడ, జూలై 15:—

శ్రీమతి వేదాంతం కమలాదేవిగారు నిన్న సాయంకాలం 5 గంటలకు కాలధర్మమొందిరి. ఈమె కొంతకాలమునుండి పక్షవాతము వెంబడితో బాధపడుచుండెను. తొమ్మిదేండ్లనుండి మునిసిపలు సభ్యురాలుగ నున్నది. కాంగ్రెసు భక్తురాలు. అకుంఠిత ధైర్యముతో అన్ని దేశోద్యమములందు పాల్గొని 1930, 1932 సం॥ములందు శాసనోల్లంఘనమున ఖైదువడియుండెను. 1933 కాంగ్రెసులో దేశ సేవికల కెప్టనుగ నుండెను. 1937 శాసనసభ ఎన్నికలలో బొబ్బిలి ఓటరుకి యీమె ప్రచారమే ఎక్కువ తోడ్పడెను. ఆంధ్రదేశము యీమె మరణమువలన గొప్ప ప్రచారుని కోల్పోయెను.

పొద్దుపుకకి 43 వత్సరములు. భర్తయగు డాక్టరు వి. కృష్ణమ్మగారును, పిల్లలు కుమారులు ముగురును కుమార్తెలు, పెద్దలుగ్రు బంధుమిత్రులు దుఃఖమున మునిగియున్నారు.

విద్యార్థులు మాయమగుట

లక్నో, జూలై 15:—

హరీశ్చంద్రటినాగారు, లక్నో విశ్వవిద్యాలయ సంఘకార్యదర్శి యిట్లు తెలుపుచున్నారు:—అ. భా. విద్యార్థి సంఘసభకు బెంగాలునుండివచ్చిన ప్రతినిధులు టిగోమకోరు (రాంపూరు) బినోయిబాస్వ (కలకత్తా) గార్లు నిన్న సాయంకాలభోజనానికి పోయినప్పటి నుండి అనపడలేదు. (అ. ప్రె)

గాలిబుంగతోదిగే యత్నానుకరణం

ఒకబాలునికి తీవ్రగాయములు కలుగుట

నూరట్, జూలై 14:—

ఒక పురాణాబాలుడు తానొక గాడుసును తీసుకొని 40 అడుగుల ఎత్తుగల చెట్టొక దానిని ఎక్కి దాని సహాయముతో గాలిబుంగతోదిగే విధమున క్రిందికి దిగవలెనని ఉద్దేశించి చెట్టు పైభాగమునుండి దుమికెను. ఈయత్నములో బాలుడు తీవ్రగాయములు పొందెను. (అ. ప్రె.)

ఆంధ్రవిశ్వవిద్యాలయము

పై విశ్వవిద్యాలయము సెనేటునుండి సిండికేటుకు ఒక సభ్యుని ఎన్నుకోవలసియుండే సందర్భమున యీ క్రింది వారు అభ్యర్థులుగా క్రమముగా నామినేటు చేయబడిరి (1) శ్రీ యం. బాపినీడుగారు, (2) మిర్జాహసన్ అలీ ఇస్పాహాను సాహెబుగారు రిటైర్డు సబ్ జడ్జి కాకినాడ. ఓటర్లకు ఓటింగు పత్రములు జూలై 16-వ తేదీన జారీచేయబడును. వాటిని జూలై 27 - వ తేదీ సాయం 4 గంటలలోగా రిజిస్ట్రారుకు తిరిగి పంపివేయవలెను.

మునిసిపల్ కమిషనరు పొడుపబడుట

మహమ్మదీయ యువకుని అకార్యము

సుజన్‌వాలా, జూలయి 13:—

అధ్యక్షఎన్నికజరుపుటకు సుజన్‌వాలామునిసిపల్ కమిటీసభ జరిగెను. కాని ఎన్నిక వాయిదా వేయబడెను. సభ యైనతరువాత మునిసిపల్ కమిషనరు సర్దార్ అతార్‌సింగుగారు జనరల్ పోస్టాఫీసువద్ద గ్రాండు ట్రంకు రోడ్డుమీద ఒక మహమ్మదీయ యువకునిచే కత్తితో పొడువబడెను. ముఖముపై ఒక గాయముతో సర్దారు ఆసుపత్రిలో చేర్చబడెను. మహమ్మదీయ యువకుడు కత్తి పట్టుకొని ఒకగుర్రపుబండిలోనికి వచ్చి అన్నపుటు అన్నము తినుచుండిన యిరువురు వ్యక్తులను పొడిచెనని చెప్పబడుచున్నది. హంతకుని పట్టుకొని బాదుతో పొడిచిని చంపిరని చెప్పబడుచున్నది. పట్టణమధ్యమున దుకాణములన్నియు మూయబడియున్నవి. జిల్లా మేజస్ట్రేటు మలిక్ సాహెబుఖాన్ మానుగారు అత్యాచారము జరిగిన ప్రదేశమును ఆసుపత్రిని దర్శించి, 144 సెక్షను పట్టణమున జారీచేయబడినది. పోలీసు బందోబస్తు బాగుగా చేయబడినది. ప్రస్తుతము పట్టణములో శాంతి నెలకొనియున్నది. ప్రజలలో విశ్వాసము కలుగజేయుటకు ప్రముఖులు ప్రయత్నించుచున్నారు. (అ. ప్రె.)

నేటి ప్రత్తిధర

బొంబాయి, జూలై 15

బొంబాయి ప్రత్తి మార్కెటులలో నేటి మధ్యాహ్నము 2-53 గంటకు ప్రత్తిధర క్రింద విధముగా నున్నవి:—

బ్రోచ్ జూలై-ఆగస్టు	1940	179-8 0
,, న్యూ ఏప్రిల్-మే	(1941)	2 1-8 0
ఉమ్రా జూలై		168 0 0
,, డిసెం-జనవరి		176-0-0
బెంగాలు జూలై		188 0-0
,, డిసెం-జనవరి		144 0 0

(అ. ప్రె.)

ఉక్కు గొట్టములు

ఇండియన్ ట్యూబ్ కంపెనీవారు త్వరలో తమ పాతిమార్ వర్క్సును తిరిగి ప్రారంభించెదరని ప్రకటిస్తున్నారు.
జంషెడ్పూరులో టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్, మరియు స్టీవార్ట్సు అండ్ లాయిడ్సు లిమిటెడ్ అను కంపెనీల సహకారముతో గొట్టపుకర్మాగారాన్ని నిర్మించేందుకు ఏర్పాట్లన్నియు పూర్తి అయినవి. సాధ్యమైనంత త్వరలో యంత్రాలను నెలకొల్పుట కూడా ప్రారంభింపబడును. ఇంత వరకు మన దేశములోకి దిగుమతి అవుతున్న ఉక్కు గొట్టములలో చాలా భాగము యీ కర్మాగారము సప్లయి చేయగలదు.

Tata Co.

ఉద్యోగుల మార్పు

మదరాసు, జూలై 15:—

లేఖ కర్మ. విజర్డుగారు సెలవుపుండి రాగానే మదురాసు గవర్నమెంటు కండ్లఆస్పత్రి సూపరింటెండెంటుగా నియమింపబడిరి.

శ్రీ. డి. వెంకటచలంపిళ్లైగారు, జిల్లాబోర్డు ఇంజనీరు విశాఖపట్నంజిల్లాలో మద్దవలసరంతేన పనికి నియమింపబడిరి.

బహిరంగసభ

ప్రభుత్వముయొక్క నిర్బంధవిధానమును ఖండించుటకుగాను రేపు 16 - వ తేది సాయం 5-30 గం॥ హైకోర్టు సముద్రతీరమున బహిరంగసభ శ్రీ పి. యస్. వి. వరదరాజారావుగారి అధ్యక్షతను జరుగును. శ్రీ టి. యస్. సదరాజన్ శ్రీ యల్. రామచంద్రన్, శ్రీమతి యస్. యస్. రుక్మిణి అమ్మగార్లు ఉపన్యసింతురు.

భూకంపము

బొంబాయి, జూలై 15:—

ఆలెన్నియలు దీవులసమీపంలో కొలదిగా భూమికంపం వచ్చెనని బొంబాయిలోని భూకంపమాపకయంత్రము ఆదివారం 14 వ తేదీ మధ్యాహ్నం 11.35 గంటలకు సూచించెను. (అ. ప్రె.)

విమానదానము

బి. బి. సి. ఐ. రైల్వే అధికారవర్గము

బొంబాయి, జూలయి 13:—

బ్రిటిషు విమానదళమునకు ఒకబాంబరు విమానమును కొనియిచ్చుటకయి బి. బి. సి. ఐ. రైల్వే అధికార వర్గమువారు చందాలు వసూలుచేయుచున్నారు. (అ. ప్రె.)

అనాయాసమైన సవారికి "రడ్జ్"
బ్రిటిష్ బైసికిల్
మీరు "రడ్జి" బైసికిలును సవారికి ఉపయోగించిన గమ్యస్థానమును అనాయాసముగ చేరుకొనగలుగుదురు.
సుఖమైన సైకిల్ ప్రయాణమునకు "రడ్జి" అత్యావశ్యకమైనది.
"రడ్జ్" శ్రేష్ఠత్వమునకు గురుతు
● గట్టిగా అతికించిన చట్టము ● "V" ఆకారం గల మడ్గార్డు
● తుక్కుపట్టని మెరుగు ● నాణ్యమైన పనితనము
మదరాసు రాజధానికి, సంస్థానాలకు డిస్ట్రిబ్యూటర్లు:
ది-రాయల్ సైకిల్ అండ్ మోటారు కంపెనీ,
13, బ్రాడ్వే, :: మద్రాసు
RUDGE
ది గ్రామఫోన్ కంపెనీ, లిమిటెడ్., మద్రాస్.
హెడ్ ఆఫీసు: డమడం :: బ్రాంచీలు: బొంబాయి అండ్ ఢిల్లీ.

సుప్రసిద్ధులగు మా 250 రకముల మందులును, మా పేటెంటు ఔషధములును, మా గ్రంథములును, "సుధ" యనెడి మా మాసపత్రికయు, ప్రతిగ్రామమునందలి గౌరవనీయులగు డాక్టరులకు మరియు వైద్యులకు ఉచితముగా పంపబడును.
డాక్టర్ శ్రీరామ్ మెడిసిన్స్
బెజవాడ

చెవుడు

"చెవుడు పోగొట్టునది" చెవుడుగాని, చెవికి సంబంధించిన మరి యేజబ్బయినగాని పోగొట్టుటకు ఒక గొప్ప అద్భుతమైన క్రొత్తయింగు ఎంతకాలమునుండి ఉన్న చెవుడైనను, నిస్సంశయముగా పోవును. చెవిటివారు స్వచ్ఛముగా వినుదురు. చెవుడు కొంచెమైనను, ఎక్కువగా నున్నను, పూర్తిచెవుడైనను, తీరనిచెవుడైనను, జ్వరమువలనగాని, నరముల బలహీనతవలనగాని, గొంతునసవలనగాని, ముక్కు మరియే ఇతర అవయవములవల్లగాని కలిగిన చెవుడైనను అనునూ నములేకుండ మాసును. చీముకారుటలేకుండ అనును మరియు వినికిడిశక్తి శాశ్వతముగ నుండును. ఈ ఔషధముచే నేనుసేలు చెవిటివారు బాగుగా వినగల్గుచున్నారు. ధర రు. 5, పోస్టేజి అ. 9
మహంబ్రు రెమిడీస్ లిమిటెడ్, పోస్టు బాక్సు 954, బొంబాయి.

చెన్నపురి ధరలు

మదరాసు, జూలై 15:—

మార్కెటు

బి. సి. కేటు తంతి	పె 17-29/32
బి. సి. కేటు దర్శనము	17-29/32
బ్యాంకు అమ్మకము తంతి	17-15/16 టు 17-31/32
బ్యాంకు అమ్మకము దర్శనము	17-15/16 టు 17-31/32
లండనుమీద	18-3/32
కొనుగోలు కేటు 3 మాసముల దర్శన వాయిదా లండనుమీద	18-1/4
కొనుగోలు కేటు 6 మాసముల దర్శన వాయిదా లండనుమీద	
మార్కెటు నిలకడ	
అమెరికా డాలర్సు బ్యాంకులు-అమ్మకము దర్శనం	రు 88 13/16 లు 100 డాలరులకు
సింగపూరు డాలర్సు బ్యాంకులు (అమ్మకము) దర్శనము	రు. 158- లు 100 డాలరులకు
హాంకాంగ్ (అమ్మకము)	85
జపాను బ్యాంకులు (అమ్మకము) దర్శనము	రు 89 యన్ 100
జావా బ్యాంకు (అమ్మకము) దర్శనము లేక తంతి	రు 100 లకు
	పౌను స్టర్లింగులకు
లండన్-న్యూయార్కుకు లండన్	4.02 1/2
	4.02 1/2 పౌను స్టర్లింగులకు 403 1/2

వడ్డీ రేటు

రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా వడ్డీరేటు	8%
బ్యాంకు ఆఫ్ ఇంగ్లాండు వడ్డీరేటు	2%
	6% (15-7-1940) నుండి

ఇండియా ప్రభుత్వ ఋణపత్రములు

		రు. అ. పై.
3 1/2%	ఋణము 1948-52	94-0-0
3%	,, 1968-65	86-14-0
3%	,, 1941	100-8-0
3%	,, 1951-54	94-8-0
3 1/2%	జి. పి.	88-0-0
3 1/2%	ఋణము 1947-50	99-8-0
4%	,, 1948	103-8-0
4%	,, 1960-70	101-10-0
4 1/2%	,, 1955-60	1[illegible]5-8-0
5%	,, 1940-43	101-8-0
5%	,, 1945-55	108-8-0

మదరాసు ప్రభుత్వ ఋణములు

3%	ఋణము 1952	91-12 0
3%	,, 1958	91-12-0
3%	,, 1959	89-4-0

కొచ్చిను ప్రభుత్వము

3 1/2%	ఋణము 1956-61	101-4 0
5%	,, 1943-54	104-4-0

తిరువాన్కూరు ప్రభుత్వము

3 1/2%	ఋణము 1956	101-4-0

మైసూరు ప్రభుత్వము

3%	ఋణము 1956-61	రూ. 97-6-0
5 1/2%	,, 1951-58	100-8-0
3%	,, 1968-63	105-12-0
3%	,, 1955	119-4 0
6 1/2%	,, 1940	100-8-0
6 1/4%	,, 1941-51	104-12-0

మద్రాసు మార్కెటు రిపోర్టు

స్వదేశీమిల్లునూలు ధరలు (15-7-1940)

	రు. అ. పై.
60 కౌంటు నూలు (5 పౌనులకట్ట)	
,, మధుర మిల్సు	6-14-0
60 కౌంటు నూలు (5 పౌనులకట్ట)	
మధుర మిల్సు	5-4-0
40 (10 పౌనులకట్ట) కోయంబత్తూరు మిల్సు	6-3-0
20 కౌంటు నూలు (10 పౌనులకట్ట)	
,, మధుర మిల్సు	5-4-0

ఇత్తడి రాగిరేకుల ధరలు

ఎల్లో మెటల్ షీట్స్ "డిటోచాస్"	255-0-0
ఎ. సి. సి.	255 0-0
కాగిరేకులు (కాపర్) 35	325-0-0

సిమెంటు ధరలు

గిజ్జోం ("చెయ్యి" బ్రాండు) పీపా 1-8	15-0-0
,, 94 పౌను బస్తా 1-8	3-8-0
"కిలగిరి" ఎ. సి. సి. బ్రాండ్ సిమెంటు మూట 112 పౌనులు	1-12-0

పదునుచేసిన తోళ్ల ధరలు

ఆవుతోలు (3-3 1/2) ఆన్ కంట్రీ	రు 0-10-0 టు 0-10-6
పదునుచేసిన ఆవుతోలు ఆన్ కంట్రీ (7-7 1/2) ,,	రు 0-10-6 టు 0-10-9
,, (5-5 1/2)	రు 0-11-3 టు 0-12-0
,, (3-3 1/2)	రు 0-10-9 టు 0-11-3
పదునుచేసిన (5-5 1/2)	రు 0-12-6 టు 0-13-0
గేదతోలు (10 పౌ 12)	రు 0-8-3 టు 0-8-9
(రకం) టు	0-8-9 టు 0-9-3
గేదదూడతోలు	రు 1-0-0 టు 1-2-0
ఆవుదూడతోలు	రు 0-9 9 టు 0-10-9

మద్రాసు రేడియో

(17-7-1940)

మదరాసు 1. (వి. యు. యం. 211 మీ. మరియు 31.35 మీటర్లు) ఉదయం: 7-30 గం. శ్రీ ఏలూరు రాయప్ప (క్లారియొనెట్). 8-0 గం. తెలుగులో వార్తలు. 8-10 గం. తమిళమున వార్తలు. 8-20 గం. గ్రామఫోను రికార్డులు. 8-50 గం. ఆంగ్లవార్తలు. 9-0 గం. ముగింపు.

2 వ ప్రసారము. మధ్యాహ్నం: 1-0 గం. శ్రీ యల్. సుబ్రహ్మణ్యశాస్త్రి (వీణ) 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీ సి. ఎస్. రత్నస్వామిపిళ్లై (గాత్రం), 2-0 గం. హైస్కూల్ విద్యార్థులకు ప్రసారము. 2-30 గం. ముగింపు.

3 వ ప్రసారము. సాయంకాలం: 4-0 గం. బడిపిల్లల విద్యావిషయిక ప్రసారము. (తమిళం), 4-30 గం. యూరోపియను సంగీతపురికార్డులు. 5-0 గం. వాద్యసంగీతం. 5-10 గం. తెలుగులో వార్తలు. 5-15 గం. తమిళమున వార్తలు. 5-20 గం. శ్రీ యల్. సుబ్రహ్మణ్యశాస్త్రి (వీణ) 6-0 గం. ఆంగ్లమునవార్తలు. 6-5 గం. ఏ. ఐ. ఆర్. పాలకుడు (ఫిడేలు). 6-15 పేరులో ఏముందికి (తెలుగులో ప్రసంగం). 6-30 గం. శ్రీ సి. యస్. రత్నస్వామిపిళ్లై (గాత్రం) 7-0 గం. యుద్ధకాల ఆర్థికావసరములగూర్చి ప్రసంగము. (తిరుచినాపల్లి కార్యక్రమం). 7-15 గం. గ్రామఫోను రికార్డులు. 7-20 గం. తెలుగులో వార్తలు. 7-35 గం. తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీ ఏలూరు రాయప్ప (క్లారియొనెట్). 8-30 గం. బి. బి. సి. ప్రచారము. 8 45 గం. శ్రీమతి బాలసరస్వతి, మాస్టరు రాజేశ్వరరావు (గాత్రము). 9-15 గం. స్థానిక వార్తలు, ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. యూరోపియనుసంగీతం. 10-30 గం. ముగింపు.

మదరాసు 2: 1 వ ప్రసారము. 41.27 మీ. ఉదయం. 7-30 గం. నుండి 9-0 గం. వరకు మదరాసు 1 లోవలె.

2 వ ప్రసారము. 31.35 మీటర్లు. మధ్యాహ్నం. 1 నుండి 2-30 గం. వరకు మదరాసు 1 లో వలె.

3 వ ప్రసారము. 60 98 మీటర్లు. సాయం. 4 గం. నుండి 9-30 గం. వరకు మదరాసు 1 లో 1 లో వలె. 9-30 గం. సుభద్రాకళ్యాణం శ్రీ టి. వి. సుబ్రహ్మణ్య భాగవతరువారిచే తమిళమున హరికథ. 10-30 గం. ముగింపు.

* * *

బొంబాయి రేడియో

బుధవారము 17 వ తేదీ ఉద 8-10 గంటలకు సాయం 6-35 గంటలకు రాత్రి 9 గంటలకు శ్రీమన్నార్ జి. బాల్వేగారు హిందూస్థానీ పాటలు బొంబాయి రేడియోలో పాడెదరు.

ఆరోగ్యప్రచారము:—ఈ క్రింది కార్యక్రమము ననుసరించి మాటికొలాంతరు సాహాయ్యములో ఆరోగ్యవిషయిక ఉపన్యాసము లాసగబడును.

ఉత్తరకేంద్ర:—కేపు 16 వ తేదీ సాయం. 6-30 గం "దేహపరిష్కృతి" మన్నారు పీఠి "కొంకీపురుషు" అరణిరంగన్ పీఠి.

దక్షిణకేంద్ర:—"కుష్టురోగము" సూరమ్మాళ్ పీఠి.

వేరుసెనగలు

చెన్నపురి, జూలై 15:—

కోరమాండల్ మెషిన్ పప్పు ఆఫీసులిమిటెడు మెషిన్	28-0-0
గ్రామకొనుగోలు	
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి) పాండుచ్చేరి అందు కడలూరు కడప, పాడ్దుటూరు రెడి	62-8 0 63-0-0
ఎర్రపూరు రెడి రు.	62 8-0 63-0-0
టెంకాయనూనె కాండి కొచ్చిరకము 500 పౌనులు గలది వెల కొలాంబో	64 0-0 65-0-0
నువ్వులనూనె (89 1/2 పౌనులు తూకం గల డబ్బా వరంగల్ రకము)	7-0
ఆముదము (మిల్ డిలివరి) ఎర్రపెల్లగు ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది	88-0-0

చక్కెర ధరలు

చెన్నపురి, జూలై 15:—

చక్కెర (2 హండ్రెడ్ వైట్ బస్తా 1-కి)	
ప్యారిస్ "యస్" షుగర్ బస్తా	33-10 9
జావా రెడి	
స్వదేశీ కృష్ణపట్నం పంచదార	38-10-9 36-12-9
మాండేయా ఇండియన్ షుగర్	
పైండు బ్రిటిష్ చక్కెర	33-12-9

మదరాసు వెండి బంగారు ధరలు

చెన్నపురి, జూలై 15:—

పవరను 1-కి (టోకుధర)	28-7-0
పవరను 1-కి (చిల్లరధర)	28-8-0
పింటుబార్ గోల్డుతులను 1-కి (రెడి)	41-10-0
,, ,, (వా)	41-12-0
గోల్డుమూసా తులను 1-కి	41-2 0
సీసపువెండి తులను 100-కి (రెడి)	63-4 0
వెండి ,, (వాయి)	61 14-0
వెండికుదురను 1-కి	0-1[illegible]-6

"హిందూదేశానికి సంవత్సరంలో శాంతి"

శ్రీ సాంబమూర్తిగారికి యోగిగారి సమాధానం

అమలాపురం, జూలై 12:—గౌ॥ శ్రీ యుత సుబుసు సాంబమూర్తిగారు, శ్రీ మల్లెంపూడి పళ్లంరాజు, మొసలిగంటి తిరుమలరావు, యు. రంగయ్యనాయుడు సహాయిచ్ఛటనండి మొన్నటి ఉదయం రాజమోలు వెళ్లిరి. రాజమోలుపంచాయతీబోర్డువారు సాయంత్రం 4గంటలకు సన్మాన మొసగిరి. 5 గంటలకు జరిపిన బహిరంగసభలో శ్రీ సాంబమూర్తిగారు వగయిరాలు ప్రస్తుత ప్రపంచపరిస్థితులు, మనదేశముయొక్క విషమ స్థితినిగురించి మాట్లాడిరి. పభాసంతరము శ్రీ సాంబమూర్తిగారు వగయిరాలు చేసేతకు ప్రఖ్యాతిగాంచిన మోక్రిగ్రామమునిచ్చేసి రాత్రి అక్కడనే మకాముచేసిరి.

మరునాడు తిరిగి రాజమోలుంగా, రాజమోలు స్లీపెరు సంఘమువారు సాయంత్రం 3 గంటలకు అల్పాహారవిందును చేసిరి. తరువాత వీరందరూ బుగ్గన్న పేటలో ఏర్పాటుచేసి సభకువిచ్చేసి రాత్రి మకాముకు గన్నవరముచేరి.

ఈ ఉదయం అమలాపురంమీదుగా చల్లపల్లి వెళ్లి అచ్చటనుండి కొత్తలంకలో యోగి సందర్శనముకు విచ్చేసిరి. యోగిగారిని మనదేశమునకు శాంతి ఎప్పుడుకలుగునని శ్రీ సాంబమూర్తిగారు ప్రశ్నించగా వారు ఒకసంవత్సరములోకలుగునని చెప్పిరి. మధ్యాహ్నముకు తిరిగిఅమలాపురంవచ్చి శ్రీయుత డా॥ జొన్నలగడ్డ మల్లపరాజుగారి యింట భోజనములుచేసి సాయంత్రం సన్నేపల్లి పల్లంపర్రు గ్రామములు పర్యటనముగావించి రాత్రికి కాకినాడవచ్చిరి. (స్వ. వి.)

యం. యస్. యం. రైల్వే సలహాసంఘం

మదరాసు, జూలై 14:—

యం. యస్. యం. రైల్వే క్రొత్త స్థానిక సలహాసంఘసభ ఏజెంటు జనరలు మేజరు సి. జి. డబ్ల్యూ. గార్డన్ గారి అధ్యక్షతను జూలై 10 వ తేదీని రైల్వే కార్యాలయములలో జరిగెను. సభాకార్యక్రమము ప్రారంభము కాకపూర్వము అధ్యక్షుడు క్రొత్తసభ్యులకును, తిరిగి ఎన్నుకోబడిన సభ్యులకును స్వాగతమొసగెను. బొంబాయి-మదరాసుమెయిలు ప్రయాణికులకు గుత్తిస్టేషనులో బండియందు టిఫిన్ క్యారియర్లలో భోజనము సప్లయిచేయు ఏర్పాట్లు గావింపబడినట్లు అధ్యక్షుడు సభ్యులకు దెలిపెను. బెజవాడలో నెం. 4, 5 ప్లాట్ ఫారములకు పైకప్పు వేసే విషయమై వేయబడ్డ ప్రశ్నకు ప్రత్యుత్తరముగా ప్రస్తుత పరిస్థితిలో యీకార్యము పూనుకొనుటకు వీలులేనట్లు దెలుపబడెను. యుద్ధపరిస్థితివల్ల పెద్దకూరసాడు స్టేషనులో గూడ్సుషెడ్ నిర్మాణమును వాయిదా వేయుటకు కమిటీ అంగీకరించెను. సామర్లకోట తెనాలి స్టేషనులందు ప్లాట్ ఫారములలో యిప్పుడు యుండే పైకప్పులే చాలుననియు, ప్రయాణికుల వసతికై క్రొత్తగా అట్టి కప్పులు వేయుట అనవసరమనియు నిశ్చయించబడెను. మదరాసునుండి బెజవాడకును యికర ముఖ్యమైన స్టేషనులకును వారాంతపు తిరుగుప్రయాణపు టికెట్లు ప్రవేశపెట్టవలెనను సూచన ఆలోచింపబడెను. పైటికెట్లు జారిచేయుటవల్ల రైల్వేకు తన ఆదాయము రాజాలదని సూచన నిరాకరింపబడెను.

చెన్నరాజధానిలో ఆరోగ్యము

మదరాసు, జూలై 14:—

జూలై 6 వ తేదీతో అంతమైన వారమున చెన్నరాజధానియందు అంటువ్యాధుల ప్రాబల్యము యీ విధముగా నుండెను. కలరాకేసులు 23. చావులు 9; స్ఫోటకము కేసులు 278 చావులు 61; ప్లేగు కేసులు 20 చావులు 5 విశాఖపట్నం, తూర్పుగోదావరి, కడప, చిత్తూరు, కోయంబత్తూరు జిల్లాలలో కలరావ్యాధి అక్కడక్కడ సంభవించెను.

ఈ క్రింది జిల్లాలందు స్ఫోటకము ప్రాబల్యము యీవిధముగా నుండెను. విశాఖపట్నం 51 కేసులు, 8 చావులు. కృష్ణా 21 కేసులు 3 చావులు. ఉత్తర ఆర్కాడు 29, కేసులు, 4 చావులు. కోయంబత్తూరు 20 కేసులు, 6 చావులు. మలబారు 63 కేసులు, 20 చావులు. పశ్చిమగోదావరి గుంటూరు, నెల్లూరు, దక్షిణార్కాడు, తిరుచినాపల్లి, తంజావూరు, మధుర, రామ్నాడు, కర్నూలు, కడప, అనంతపూరు, చిత్తూరు, సేలం, నీలగిరి, మదరాసులందు అక్కడక్కడ కొద్ది కేసులు సంభవించెను.

ప్లేగు కేసులు సేలం కోయంబత్తూరు నీలగిరి జిల్లాలందక్కడక్కడ సంభవించెను.

చెన్నరాజధాని ముస్లిములీగు

మదరాసు, జూలై 13:—

అఖిలభారత ముస్లింలీగు తీర్మానమునకు విరుద్ధముగా ముస్లిములీగుసభ్యులు కొందరు యుద్ధకమిటీలందు సభ్యులుగా నుండుట ఆక్షేపణీయమనియు, అట్టివారు జూలై 31 వ తేదీలోగా యుద్ధకమిటీల సభ్యత్వమునకు రాజీనామా కొనగనియెడల చెన్నరాజధాని ముస్లిములీగువారిపై చర్యగైకొనవలసివచ్చునని [illegible] ఎ. ఎస్. ఎ. ఖాదిర్ ముర్తుజాసాహెబు, యం॥ యల్. ఏ. గారి అధ్యక్షతను జూలై 13 వ తేదీని జరిగిన ముస్లిములీగు సభలో తీర్మానము గావింపబడెను.

యుద్ధసహాయనిధి

చీరాల

జూలై 13:—చీరాల పొగాకు కంపెనీ ట్రస్టీయన్ పని వారల అసోసియేషనువారు 1-7-40 తారీఖున తమ తాలూకు నిల్వయున్న రొక్కం అంతా యుద్ధ నిధునకు యిస్తామని తీర్మానించి ప్రభుత్వమువారికి సదరు తీర్మానముల ప్రతులు పంపిరి. సదరు తీర్మానము లందుకొనుచూ వారికి ధన్యవాదము లర్పించుచూ వైస్రాయిగారి తరపునను, గవర్నరుగారి తరపునను మద్రాసు ప్రభుత్వ చీఫ్ సెక్రటరీగారు లేఖను పంపిరి 1-7-40 తారీఖున అసోసియేషను లెఖలలో రూ 40 నిల్వయున్నవనియు అవి ఎవరికి పంపుమంటే వారికి పంపుతాము. ఉత్తరువులు పంపమని అసోసియేషను సెక్రటరీగారు గుంటూరు జిల్లా కలెక్టరుగారికి వ్రాసినారు.

చీరాల పోలీసు సబు ఇన్ స్పెక్టరుగారు యుద్ధము జరుగునంతవరకు తమ వేతనములో నెలకు రూ 4 తగ్గించుకొని యుద్ధనిధికి విరాళముగ నిచ్చుటకు అంగీకరించిరి. (స. వి.)

* * *

కడప

జూలై 13:—నిన్నటిదినము కడప డిప్యుటీ కలెక్టరుగారి కార్యాలయములో ఒక బహిరంగ సభ జరిగెను. ఆ సభలో కడప డివిజనల్ యుద్ధ సంఘము ఏర్పాటు చేయబడెను. కడప డిప్యుటీ కలెక్టరుగారైన శ్రీ యం. యం. చిన్నవారైగారు అధ్యక్షులుగాను, పోలీసు డిప్యుటీ సూపర్ ఇన్ టెండెంటు గారైన శ్రీ లక్ష్మీనారాయణరావు నాయుడుగారు, జిల్లా మున్సబ్ గారైన శ్రీ సత్యనారాయణ పంతులుగారు ఉపాధ్యక్షులుగాను, శ్రీ ముత్తురామకృష్ణన్ గారు కార్యదర్శిగాను, మునిసిపల్ కమిషనరు గారైన శ్రీ రాజేంద్రరావునాయుడుగారు సంయుక్త కార్యదర్శిగాను, ఎన్నుకొనబడిరి. వీరుగాక అనేకమంది సభ్యులుకూడ నియమింపబడిరి.

బ్రిటిషువారి జయమునకై ప్రార్థనలు సలుపవలెననియు, ఒక నెలలోపల రు 10000 వసూలు చేయవలెననియు ముఖ్యమైన తీర్మానములు గావింపబడెను. ద్రవ్యము వసూలుచేయుటకై అనేక మార్గములు యోచింపబడెను. పి. డబ్ల్యు. అండ్ కంట్రాక్టర్లు జిల్లాబోర్డు కంట్రాక్టర్లు, మైనర్ ఇరిగేషన్ కంట్రాక్టర్లు, గ్రామాధికారులు, గ్రామ నౌకర్లుకూడ ప్రతినెల విరాళముల నొసగవలెనని విజ్ఞాపనంగావింప తీర్మానింపబడెను. వార్తాపత్రికలను తెప్పించుకొనువారు, ప్రాంత పత్రికలను విరాళముగా నొసగ విజ్ఞాపనపూర్వకముగా తీర్మానింపబడెను. క్రైస్తవచర్చీలలో కూడ నందాలు వసూలుచేయుటకు తీర్మానింపబడెను. (స్వ. వి.)

3 గడియారములు 250 ఫాన్సీ వస్తువులు రు 2/- మాత్రమే



నికెల్ కేసు గలది, 16 గంటల లివర్ 10 పం॥ గ్యారంటీ అను పాకెట్ వాచ్‌ని కొనేవారికి నికెల్ కేసు మన్నా డెమ్మీ రిస్టువాచ్, 600 అద్దముల పోకస్ గల టార్చిలైట్, 14 కారెట్టు గోల్డుగిల్టు పాలీగల ఫౌంటెన్ పెన్, చిన్న డెమ్మీ బి, టైపిస్టువాచ్, నేస్టీ కజరు, షేవింగు బ్రష్, సోపు, గోల్డుగోల్డుగిల్టు సుండీలు వాలును, 240 చిన్న బొమ్మలు యొసంగబడును. పోస్టేజి, ప్యాకింగు ఖర్చు రు 0-14-0.

LONDON COMMERCIAL COMPANY,
Post Box No. 27 (A. P. D.) Amritsar (India).

అంత పడుచు దనపు ఆకర్షణీయమైన స్వరూపమును ఆమె ఎట్లు కలిగియున్నది

బహుశః పదిమందిలోను ఒకరైనా ఆమె నిజ వయస్సును తెలిసికొనజాలకున్నారు. బైల్ బీన్స్ సేవించుటవలననే అంత ఆకర్షణీయమైన సన్నటి స్వరూపమును ఆమె కలిగియున్నది. పదుచుపిల్లగా ఉన్నప్పుడు యెంత ఉత్సాహముగా నున్నదో ఇప్పుడు కూడ ఆమె అంత ఖుషీగా నున్నది. ప్రతిరోజు పరుండునప్పుడు రెండు బైల్ బీన్స్ సేవించినచో మీరుకూడ అంత పడుచుదనపు స్వరూపమును, ఉత్సాహమును బడయగలరు.

ఆకర్షణీయమును పడుచుదనపు శరీర సౌందర్యముకొరకు నేటి నుండి బైల్ బీన్సును సేవించుట ప్రారంభించుడు.

ప్రతిరోజు పదిలక్షలకు పైగా బైల్ బీన్సు అమ్మబడుచున్నవి.

బైల్ బీన్స్ యెట్లు పనిచేయును:—ఇది శాకాదులతో చేయబడుటచే నిత్యము సేవించిన అపాయములేదు. రక్తశుద్ధిగావించి, ఆరోగ్యమును చేకూర్చును.

అన్ని మందులషాపులలోను బైల్ బీన్సు దొరకును. ధర బుడ్డి 1-కి ఒకరూపాయి. శాంపిలు కొరకు వ్రాయుడు. పోస్టేజికొరకు అణాచీటి పంపుడు.

ఏజెంట్లు:— మెస్సర్సు దాదా అండ్ కో., పార్కుటౌన్, మద్రాసు.

BILE BEANS

పడుచుదనము, ఆరోగ్యము నొసగును.



విశ్వసింపదగిన ట్రక్కులనుచేయు కొప్ప ఎంజీన్లు 22 సం॥ పాటు పరిశ్రమలో గడించిన అభివృద్ధిఫలితములే 1940 డాడ్జి ట్రక్కులు. ఎటువంటి పెద్దసామానులనైనను మోసికొనిపోగల స్థోమంతట్లును, దక్షిణభారతదేశంలో సాధారణంగా ఉండే ప్రయాణపు ఇబ్బందులను ఎదుర్కొనగల్గునట్లును అవి నిర్మింపబడినవి. పెట్రోలు, నూనె, టైర్లు-అన్నిటిలోను ఖర్చు తక్కువ. ఎక్కువ సామానుపట్టైరా లేకుండానే జేర్లతరబడి మైళ్లు సంతృప్తికరంగా ప్రయాణిస్తాయి.

1940 అడిసన్ అండ్ కో., లిమిటెడ్., మద్రాసు & బ్రాంచీలు.

DODGE

చీనా - జపాను
సంధి ప్రయత్నములు

ఆంధ్రపత్రిక

1940 సం॥ జూలై 15 తేది సోమవారము

మీదగ్గిర మంచివస్తువు లున్నాయని తెలియాలంటే
మా పత్రికలో
ప్రచురించాలి.

నాగపూరు ఎంప్రెస్ మిల్లుసమ్మె ఉంతమొయుట

పనివారు పోలీసు సరంతులకాని పనిలో చేరిరి

నాగపూరు, జూలై 15 —

నాగపూరులో కార్మికులలోని ఎక్కువ మందిని నియమించుకొనియున్న ఎంప్రెస్ మిల్లు యొక్క పనివారు 12 రోజులనుండి పమ్మెకీసి యాజానియను తీర్మానము అనుసరించి శనివారమున సమ్మెమాని పనిలో చేరిరి. పనివారు మాడల్ మిల్లు పనివారికి సానుభూతిగా తాని పోక మానవారి వేతనముల ప్రకారము కూలీలోలు పెంచ యించవలెనే విషయములూ గూర్చి తీసిన ఎప్పుడూ పనివారు సమ్మె చేయువారని మిల్లు అధికారుల మధ్యను పనివారు పిష్టు కొనిరి. సమ్మెలో పాలుగొనుచు పనివారికి వేతనము పెంచవలెని యాజానియను గూర్చిన సూచన అంగీకరింప సాధ్యము కాదని మిల్లుపాలక వర్గము తెలిపినట్లు తెలియుచున్నది.

మామూలు మిల్లు స్థితిమాత్రము యథాప్రకారముగా నున్నది. లాకౌటు పాటించుచే యున్నది. (అ. ప్రె.)

వేతనక్షణచట్టం క్రింద అరెస్టులు

16 మంది కార్మికనాయకులను అరెస్టుచేయుట

కలకత్తా, జూలై 14:—

24 పరగణాలలో చెల్లారిగూడు, అలంబజారు, పనిబాటు, నయిగాటు, బ్రాంగరు, కంచనపరా అనేచోటులలో మిల్లు ప్రాంతాలలో యీవారం 16 మంది కార్మికనాయకుల యిళ్లను పోలీసు వారు సోదాచేశారు. వీరిని 16 మందిని అరెస్టు చేశారు.

ఇద్దరుడిటెనుసులను అరెస్టుచేయుట

15 రోజులక్రితం పంపబడిన వుత్తరువులను ఫల్లంఘించినందుకు యీవారం కమిల్లాలో జెనుక డెటెనుసులు అరెస్టుచేయబడిన సుబోధకుమార ముఖర్జీ, ఎత్తివ్రతి సేనుగాన్లను అరెస్టుచేశారు.

బొంకుపూరు కార్మిక సంఘ కార్యదర్శిని అరెస్టుచేయుట

24 పరగణాలలో బారకుపూరు కార్మిక సంఘ కార్యదర్శియైన శ్రీహరిదాసు గుప్తగారిని యీవారం ప్రొద్దున్న అరెస్టు చేశారు. ఇతడు వెనుక డిటెనుసుగా వున్నాడు. (అ. ప్రె.)

వైస్రాయి కార్యసంఘసభ: జాతీయ ప్రభుత్వం

శ్రీ విజయనగరం మహారాజకుమారు సర్ విజయగారి ప్రకటన

మదరాసు, జూలై 15:—

సంయుక్తరాష్ట్రాల అసెంబ్లీ సభ్యుడుగా వున్న శ్రీ విజయనగరం మహారాజకుమారు సర్ విజయగారు యీనెల 11 వ తేదీని కొలంబోనుంచి వ్రాసిన లేఖ యీవారం మాకు చేరింది.

"రాజప్రతినిధి కార్యసంఘసభ్యుల సంఖ్యను హెచ్చించవలెనను గురించే యిప్పుడు వాయకులందరూ కూడా ఆలోచిస్తూ వున్నారు గనుక దానిలోవున్న సారాంశమును వీరిలో చాలా మంది గుర్తించివుండరు. ప్రజల విశ్వాసము నధికముగా బడయగలిగినట్టివన్నీ, ప్రజలకు బాధ్యులుగా వుండవలెనికి అంగీకరించినట్టివన్నీ, వాయకులనే రాజప్రతినిధి కార్యసంఘంలో సభ్యులుగా నియమించవలెను. లేకపోతే ఆ సంఘం వల్ల లోకానికేమీ లాభం కలగదు. ప్రభుత్వోద్యోగులు కానివారిని సభ్యులనుగా ఎన్నుకొంటారని కొందరనవచ్చును. కాని అది ప్రయోజనకరం కాదు. ప్రభుత్వోద్యోగులు కాని యీ సభ్యులు చాలా సమర్థులే కావచ్చును. చాలా మర్యాదస్తులు కూడా కావచ్చును. కాని వారు ప్రజలకు బాధ్యులు కారు. ప్రజలకు మేలుచేయడానికి తగినఅధికారం వారికిలేదు. వీరు ఆరితేరిన రాజనీతిజ్ఞులు కావచ్చును. పరిపాలనలో కూడా కావచ్చును. కాని అనుభవజ్ఞులు వీరు ప్రజల ప్రతినిధులు కారు. రాజప్రతినిధి అనుగ్రహంవల్లనే రాజప్రతినిధి కార్యసంఘములో వీరుసభ్యులుకాగలిగారు గనక వీరు రాజప్రతినిధి ఆజ్ఞలను తప్పకుండా నెరవేర్చుచుంటారు. అంతేకంటే వీరు చేయగలిగినది మరేమీ లేదు. ప్రజలచే ఎన్నుకొనబడకుండా రాజప్రతినిధి కార్యసంఘం సభ్యులుగావున్నవారి చర్యను నిరసిస్తూ భారత అసెంబ్లీవారు కాని, స్టేటుకౌన్సిలువారుగాని వక తీర్మానంచేస్తే అది వీరికెంతమాత్రం బాధించదు. వీరెవరికీ బాధ్యులు కారు. కాబట్టి భారత శాసనసభలకున్ను రాష్ట్రాలలోని శాసనసభలకున్ను ప్రజలచేత ఎన్నుకొనబడిన వారిలో నుంచే కొందరిని రాజప్రతినిధి కార్యసంఘంలో సభ్యులనుగా నియమించవలెను. లేకపోతే దేశానికేమీ లాభం కలగదు. యుద్ధం ముగిసేదాకా రాజప్రతినిధికి నిరంకుశాధికారాలన్నీ విధిగా వుంటాయి.

నేపనలు గవర్నమెంటు

"సెంటరులో నిజమైన నేపనలు గవర్నమెంటు యేర్పడవలెనంటే యిప్పుడున్న శాసనసభల సభ్యులలో కొందరిని మంత్రులనుగా నియమించకూడదు. ఇప్పుడు దేశంలో యేర్పడు సమస్యలపైని మళ్లీ అన్ని శాసనసభలను యిప్పుడు యెన్నికలను జరపవలెను" అని రాజకీయ నాయకులలో వకపార్టీవారంటున్నారు.

"నేపనలు గవర్నమెంటు అంటే కాంగ్రెసు ప్రభుత్వమన్నమాటే" అని మరివక పార్టీవారంటున్నారు.

మళ్లీ యెన్నికలను జరిపినట్లయితే ఈ రెండు వాదాలలో యేది నిజమో తెలిసిపోతుంది. ఇప్పుడు యుద్ధం జరుగుతోంది గనక మళ్లీ యెన్నికలను జరపడానికి వీల్లేదని కొందరంటున్నారు. ఇది మళ్లీ యెన్నికలను జరపడానికి యిష్టంలేనివారు చెప్పే సాకుమాత్రమే. దేశంలో కోటింకు వాకుగలవారు చాలా మంది వుండనేవున్నారు. చెకటిపారి ఎన్నికలను జరిపిన సిబ్బందీలుకూడా వున్నారు. గనక రాజప్రతినిధియిష్టపడితే వెలదోజులలోనే ఎన్నికలను జరపడానికి యేర్పాటు చేయవచ్చును. దీనివల్ల మళ్లీ ఎన్నికలను జరపగోరేవారికిన్నీ కాంగ్రెసు ప్రభుత్వంయేర్పడుకుందని భయపడుతున్నవారికిన్నీ కూడా నిజస్థితి స్పష్టమవుతుంది. బ్రిటను దొరతనంవారి పూహలన్నీ నీటియిడగలని పార్టీ మెంటువారుకూడా స్పష్టంగా తెలుసుకోగలుగుతారు. వారిగాలి మేనెలన్నీ ఘుషుటు అని కూలిపోతాయి" అని సర్ విజయగారు వ్రాశారు.

బెంగాలు అసెంబ్లీ

బోసుగారి అరెస్టుగురించి తీర్మానం

కలకత్తా, జూలై 14:—

బెంగాలు అసెంబ్లీ కాంగ్రెసు పార్టీ కార్యసంఘ సభ్యులవారి పాలుకాలం వుదుబర్గు పార్కులో జరిగింది. సుభాషచంద్రబోసుగారి అరెస్టును గురించి కేవు బెంగాలు అసెంబ్లీలో అత్యవసర మొటు తీర్మానమును వుపపాదించడానికి వీరు నిశ్చయించారు. (అ. ప్రె)

బ్రిబ్బర్గరు మొరాకోనుండి తిరిగి జనమును తెప్పించుట

బ్రిబ్బర్గ, జూలై 13:—

ఇక్కడికంటి ప్రదేశి మొరాకోలో పనిచేయబడిన ప్రజలలో ఎక్కువమంది ఇప్పుడు తిరిగి వచ్చివారు. వారిని తత్ఫలమే మొరాకోనుండి తీసికొనివలసిన పరిస్థితులు ఏర్పడినవని గవర్నరు తెలిపినారు.

చక్కెర, చెఱుకుపంట

అపూర్వమైన విషమస్థితి యేర్పడినది

ప్రభుత్వధర్మమును గురించి నెహ్రూ గారు

అలహాబాదు, జూలై 13:—

"చక్కెర పరిశ్రమకు సంబంధించినన్ను విషయములను పిర్షికర్రింద పండిత జవహర్లాలు నెహ్రూగారు వ్రాసిన వ్యాసములో యిట్లున్నది:—

1936 37 దుస్థితి

1936-37 లో వీరోరు సంయుక్తరాష్ట్రాలులో చక్కెర పరిశ్రమకు చెఱుకుకు విషమస్థితి విర్పడెను. చెఱుకు విశేషముగా పండింపబడుట వలన కొంత భాగము మాత్రమే చక్కెర ఫ్యాక్టరీలు కొనగల్గెను. మిగతా చెఱుకులో చాలా భాగమును రైతులు తమలో బెట్టుకొనిరి. దేశీయ చక్కెర ఫ్యాక్టరీలమధ్య పోటీ యెక్కువగుట వలన చక్కెరధరగూడ పడిపోయెను. 1930 లో గోదుమధర తగ్గినప్పటినుండి, అప్పుడు ధరలు హెచ్చుగానున్న చెఱుకును పండించుటకు ప్రారంభించిరి. చెఱుకుపంట విపరీతముగా ఎక్కువగుటవలన, చక్కెర ఫ్యాక్టరీదారులు కట్టుగట్టి, ఫలితాధరకన్న యెక్కువగానున్నదో తాము చెఱుకు కొనుమనని చెప్పిరి. ఆ విధముగా చెఱుకుధర తగ్గిపోయెను.

కాంగ్రెసు ప్రభుత్వములు తీసికొన్న చర్యలు

వీరోరు సంయుక్తరాష్ట్రాలులో కాంగ్రెసు మంత్రివర్గము లేర్పడగానే, ఈ దుస్థితిని తొలగించుటకు తగినచర్యలు తీసికొనెను. చెఱుకు ధరను ప్రభుత్వమే నిర్ణయించునట్లును, చక్కెర ఫ్యాక్టరీల యజమానులందరు తప్పనిసరిగా సభ్యులు కావలసిన 'చక్కెర సిండికేటు' అను సంస్థ చక్కెరధర నిర్ణయించునట్లును శాసనము చేయబడెను. ఇందువల్ల చెఱుకు పండించుటకు మంచి ధర లభించెను. చక్కెర ఫ్యాక్టరీలమధ్య పోటీ తగ్గెను. అదివరకు సంవత్సరమే అమ్మకమున కవకాశమున్నంత పరిమితికన్న ఎక్కువ పండించుట వల్ల కలిగిన ఫలితము లనుభవమునకు వచ్చుట వల్ల చెఱుకు పంటను తగ్గించుకొనుటయు, వఱదల వల్ల కొంత చెఱుకు పంట నష్టమగుటయు గూడ, చెఱుకుధర హెచ్చుటకు కారణమయ్యెను చక్కెర అమ్మకము గూడ సిండికేటుద్వారా జరుగవలె నని ప్రభుత్వంవారు భావించిరిగాని ఆ భావము చర్యరూపము దాల్చలేదు.

చెఱుకుపంట పైవిధముగా తగ్గుట అదనుగా భావించి చక్కెర సిండికేటు చక్కెరధరలను విపరీతముగా హెచ్చించెను. అట్టి చర్యను నిరోధించుటకై చక్కెర ధరతోపాటు చెఱుకు ధర గూడ హెచ్చు ఒక పద్ధతిని కాంగ్రెసు మంత్రివర్గములు ప్రవేశపెట్టవలసివచ్చెను.

కలుగనున్న దుస్థితి

1939-40 లో చెఱుకు మరల విశేషముగా పండింపబడెను కాని యుద్ధపరిస్థితులు చూచి చక్కెర ఫ్యాక్టరీ యజమానులు, చక్కెర ధరలకుగా హెచ్చించుచువచ్చిరి. కాంగ్రెసు మంత్రివర్గంవారు ప్రవేశపెట్టిన పద్ధతివల్ల చెఱుకు ధర గూడ తదనుగుణముగా హెచ్చెను. చెఱుకుధర హెచ్చుటవల్ల చెఱుకు పంటవారులాభపడి, క్రొత్తగా చాలా ఎకరములలో చెఱుకుపండించిరి. ఈచక్కెర అంతకు ఎట్లు అమ్మకము లభించునో బోధపడుటలేదు. చక్కెర ఫ్యాక్టరీలు తయారుచేసే అమ్మకముగాక కతవర్షములలో మిగిలిపోయిన చక్కెర ఎంత కొనగలుగును? యుద్ధపరిస్థితులేమైన ప్రోత్సాహకముగానున్న వా?! అనిన అదియు కనబడుటలేదు. చక్కెరసమస్యలకు ముచి అవకాశము తటస్థించబడుట అసంభవము. చెఱుకు పంటకు చక్కెరకు 1936-37లో పట్టి దుర్గతి వచ్చి దుర్గతి మరలపట్టును. యుద్ధమయ్యమున ఇట్లు జరుగుట ఎంతయోచితకరము.

ఇప్పటి ప్రభుత్వంవారి విపరీత చర్య

కాంగ్రెసు మంత్రివర్గములు తొలగి ఇప్పుడీ రాష్ట్రములలో పరిపాలన సాగించుచున్న గవర్నర్లు జోక్యము కలిగించుకొనుటకు బదులు చక్కెర సిండికేటును నడ్డగించు మానుకొనినట్లు ప్రకటించిరి. అనగా ఆసంస్థ కాంగ్రెసు త్రివర్గముల పూహలలో అనుసరించుచున్న నిబంధనలను ఇక అనుసరించవలసిన పనిలేదు. కలిసి కట్టుగా చక్కెర ధర నిర్ణయించుకొనుట కావశ్యకతలేదు. చక్కెర ఫ్యాక్టరీల మధ్య పరస్పరము పోటీ హెచ్చును. పోటీ మూలంగా క్రొత్తధర ఏర్పడి, అమ్మకము హెచ్చునని గవర్నర్లు భావించుచున్నారుగాని అంతవల్ల కలుగు ఇతర దుష్పరిణామము లెంత తీవ్రమైనవో పరిశీలించుటలేదు. పోటీ విచ్చలవిడిగా చెలరేగుచో పెద్దఫ్యాక్టరీలు చిన్నఫ్యాక్టరీలను నాశనముచేసి పరిశ్రమను తమహస్తగతం చేసికొనును. వారు కట్టుగట్టి ఇటు చెఱుకుపంట రాగానే అటు చక్కెరకొనువారిని అణచివేయగలరు. వారు చక్కెరధర ఎంత హెచ్చినను ఎవరు నిరోధింతురు? కాబట్టి ప్రభుత్వంవారు పరిశ్రమను తమ అదుపులోనికి తెచ్చుకొని పరిస్థితులు చక్కబెట్టుట న్యాయము.

అన్ని రాష్ట్రములలో ఒకేవిధమైన పరిస్థితి

ఇంకొకవిధ గతి చక్కెరపరిశ్రమ యజమానులకు అన్ని రాష్ట్రములలో ఒకేవిధములగు నియమములు ఏర్పడవలెను. వీరోరు సంయుక్తరాష్ట్రములలో మాత్రమే చెఱుకు ధర హెచ్చుగా నున్నదో ఈ రాష్ట్రములు చక్కెరపరిశ్రమవారలు, ఇతర రాష్ట్రములు చక్కెరపరిశ్రమవారలను పోటీలో తీసికోరా? ఇది అన్యాయము.

ప్రభుత్వంవారింతవరకు చక్కెరపరిశ్రమవిషయమున కలుగచేసికొన్న జోక్యమును లెక్కించి విచ్చలవిడిగా పోటీ పెరుగనిచ్చుట న్యాయము కాదు. పెద్ద ఫ్యాక్టరీల యజమానులకు కొందరికి ఈ పరిశ్రమ నడ్డగించుట ఏమాత్రము సమానమగు పరిస్థితి కాదు.

ఈసమయములో నిర్లక్ష్యము వహించినచో, లక్షలమంది జీవనములు పడిపోవును. ఇట్టి నైరాశ్య మేర్పడకుండ నివారించుట ఎవరికి? (అ ప్రె)

బ్రిటిష్‌విమాన చర్యలు

నౌకాశ్రయములపై బాంబులు వేయబడెను

జర్మను విమాన ఫ్యాక్టరీలమీద తీవ్రంగా బాంబులు వేయబడెను

లండను, జూలై 14:—

జర్మనీలో ఘోరకువుల్ల విమాన ఫ్యాక్టరీ బ్రెమెనునగరంలో కలదు. ఈ ఫ్యాక్టరీమీద గత శనివారంరాత్రి ఒకగంటసేపు బ్రిటిషువిమానాలు తీవ్రంగా చిచ్చుబాంబులు ప్రేలుడుబాంబులు వేయబడెను. అచట చేవులోనున్న భవనములు, పరికరములపద్దకు పోవు రైలుమార్గములు బాంబులచే నాశనమయ్యెను. అనంతరం విమాన ఫ్యాక్టరీలోని ఒక భవనము తునలబడెను. అచటి విమానాశ్రయంమీద చాలా బాంబులు ప్రేలెను.

బ్రిటిషు విమానాలు జర్మనీమీదకు పోలండు బెల్జియములమీదకువెళ్లి అచలమున్న జర్మనులతాలూకు కిరసనాయిలు నిల్వజేసిపోలమీదను, రసాయనద్రవ్యముల ఫ్యాక్టరీలమీదను మరుసుండు ఫ్యాక్టరీలమీదను రయిల్వేజంక్షనుల మీదను సుమారొక డజను విమానాశ్రయములమీదను, జలవిమానాశ్రయముల మీదను బాంబులను వేసెను.

డిస్‌హోసిను వద్దనున్న విమాన ఫ్యాక్టరీమీద కూడ బ్రిటిషువిమానాలు బాంబులను వేసెను. హాన్‌హీంవద్దనున్న కిరసనాయిలు ఫ్యాక్టరీమీదను లివరుకూసెనువద్ద (కలోనుకు ఉత్తరంగా) ఉన్న రసాయన ద్రవ్యముల ఫ్యాక్టరీమీదను బాంబులు వేయబడెను. అచట బాంబులు బాగా ప్రేలెను. గ్రెవెసు బ్రాయిమ్ వద్దనున్నలో హపు ఫ్యాక్టరీమీదను హాంబర్గులోని మందుసామాను ఫ్యాక్టరీమీదను బాంబులు వేయబడెను

పోయెస్టు రైల్వేజంక్షను మీద గంటన్నర సేపు బాంబులు వేయబడెను. 9 చోట్ల మంటలు పైకిలేచెను. ఇంకను తునలబెట్టబడిన దక్కిడెవీమ్నిలేవని బ్రిటిషు విమానాలు అచటినుండి మరలివచ్చెను

రూడెను దీవిలోని నౌకాదళ మకాంమీద బాంబులు వేయబడెను. అచటి జలవిమానాశ్రయులమీద బాంబులు వేయబడెను బోర్కుం వద్దనున్న జలవిమానాశ్రయంమీదను బాంబులు వేయబడెను. నార్డ్లాండ్ విమానాశ్రయమీదను హాలండుకు ఉత్తర భాగంలో డిహుయిడ్దరు విమానాశ్రయం మీదకూడా బాంబులు వేయబడెను.

బ్రూజెసువద్దను స్పీరీద్దను గల చిన్నవావల సమూహంమీద బాంబులు వేయబడెను చాలా పెద్దమంటలు పైకిలేచెను.

హోలండులోని నార్లింగెనులేవుమీద బ్రిటిష్ విమానాలు బాంబులను వేసి చాలా నష్టపరచెను. అచటి ఉగ్రాణములు తునలబడెను.

జర్మనీలోని హాంబర్గు బ్రెమెను విల్హెల్మ్ హావెను ఎండెను అను రేవుపట్టణములు బెల్జియం రాత్రి బ్రిటిష్‌విమానాలు బాంబులను వేసెను. గత శనివారంనాడు జర్మని యీశాన్య భాగంమీదను దాడిచేసిన బ్రిటిష్‌విమానాలలో రెండు మరలి రాలేదు.

గ్రెవెసుబాయిడ్, గెల్సెంకిర్చు, హాంబర్గు అను నగరములలోనున్న కిరసనాయిలు డిపోలమీదను రోం, ఆగ్స్బర్గ్, బాయెర్సు అను రైల్వేజంక్షనుల మీదను పశ్చిమంలోని జర్మనీలోను గల 14 విమానాశ్రయముల మీదను బ్రెమెనువద్దను డీసెహోసెను వద్దనున్న విమానాల ఫ్యాక్టరీలమీదను హాంబర్గు, బ్రెమెను, విల్హెల్మ్స్ హావెను, ఎండెను అను చోట్లనున్న నౌకాశ్రయములమీదను, మాన్హీం, హాంబర్గువద్దనున్న కిరసనాయిలు ఫ్యాక్టరీమీదను బాంబులు వేయబడెను. ఒక్క బ్రిటిషు విమానంగూడ తిరిగిరాలేదు.

గత రాత్రి వోర్లింగెను (హాలండులో) అను మందుగుండు ఉగ్రాణముమీదను, బూజెస్ రేవులోని చిన్న నావలమీదను బాంబులు వేయబడెను (యూ. పి.)

అమెరికాదేశపు డిలక్స్ చెవింగ్ స్టిక్ మీదగాను

ప్రఖ్యాతిగాంచిన అమెరికాదేశపు విలియమ్స్ చెవింగ్ స్టిక్‌ను ఉపయోగించిన పౌరపుష్టములను పారదోలినవారగుదురు. ఇక్కాలపు స్థితినిబట్టి మీ ఆనందమునకుగాను యిది ఈ దేశమునకు తెప్పించబడినది. కొన్ని సెకండ్లలో ఎక్కువ సురుసువచ్చును.

తరువాత జిప్...జిప్... శబ్దము. అటుతరువాత మీ ముఖము పసిబిడ్డల ముఖమువలె మృదువగును. చెల స్వల్పము. నిత్యము డిలక్స్ క్షౌరము చేసుకొనవచ్చును.



చలువరాతి డబ్బితోగాని, లేకుండాగాని దొరకును.

స్త్రీల కెక్కువసొగసు నిచ్చునదేది?

తెల్లమూలె, స్పిక్టోమున్నను అపాయకద్రవ్యములు చేరిన తుమూలెలను వాడుటవలన వెంద్రుకలు రాలుట మున్నగునవి సంభవించును ఇట్టి లక్షణములను మాన్పి, వెంద్రుకల కనుగుణమగు ఆరోగ్యమును కల్గి, వెంద్రుకల కనుగుణమగు బలవంతంగా చేయు గల్గినదిపరిశుద్ధమైనదిగా ఉండుటయని శాస్త్రజ్ఞులు ఒప్పుకొన్నారు. ఈ లక్షణములను కల్గియుండుటే కాక మెరుపునకు చలవచేయుశక్తికూడ ఆముదమునకు కలదు.

స్వస్తిక్ వారి సువాసన ఆముదము మీసాట్టునకు గొప్ప ఆకర్షణశక్తి అందము కలిగించును.

Swastik
PERFUMED Castor Oil
SWASTIK OIL MILLS, LTD. BOMBAY 15

LACTOPEPTINE
లాక్టోపెప్టిన్
అజీర్తిని నివారించును

మనుష్యులకు జబ్బు కలుగుటకు సామాన్యముగా అజీర్తియే కారణము. మీరు భుజించు ఆహారము శక్తి దార్ఢ్యముల నొసగునటకిగా యుండవలెను. అట్టి ఆహారము మీకు కడుపుకొప్పి, బాధను కలిగించు చున్నయెడల ఏమి ప్రయోజనము? అట్టి బాధను నివారించుటకు మీరు లాక్టోపెప్టిన్ సేవింపవలెను.

ఈ ప్యాకేజీ కొరకు చూడుడు.



లాక్టోపెప్టిన్ సులభముగా జీర్ణమగును. జీర్ణశక్తికి తోడ్పడు వస్తువులు దీనిలో చేరియున్నవి. ఈ తూకి భోజనానంతరము దానిని వాడి చూడుడు. మీకు యెంత బుజాగా ఉండునో తెలియగలదు. లాక్టోపెప్టిన్‌కు బదులుగా మరొక దానిని ఇతరులు సిఫారసు చేయనీయవద్దు. పొడిలో ఉన్నమాదిరిగా ప్యాకేజి ఉండవలెను. లాక్టోపెప్టిన్ విళ్లలుగాను, పౌడరుగాను, ద్రవరూపముగాను అన్నిమందుల పాపులలోను బజారులలోను దొరకును.

ఏసమయములోనైను
నరమాన్ కాఫీ & టీ
NARSU'S FINEST QUALITY ORANGE PEKOE TEA
NARSU'S Finest Quality B.O.P. TEA
నరసూస్
NARSU'S BEST NILGIRI EXTRA BOLD COFFEE 7 LBS. NETT
నరసూస్ NARSU'S BEST NILGIRI PEABERY COFFEE 3 LBS. NETT
నరసూస్ మ్యాన్షన్ హౌస్ కంపెనీ లిమిటెడ్ సేలం
ఉల్లాసము కలిగించును

Printed & Published by S. Sambha Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty St., Madras.